జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 25 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 171 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తదియ - 17:30:46 వరకు నక్షత్రంఉత్తరఫల్గుణి - 27:26:18 వరకు కరణంతైతిల - 06:04:51 వరకు, గర - 17:30:46 వరకు పక్షంశుక్ల యోగంశివ - 07:08:55 వరకు, సిద్ధ - 29:21:11 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## అమెరికా యుద్ధాన్ని కొనసాగిస్తే అంతే సంగతులు

**ఒక్కచుక్క చమురును కూడా సరఫారా కానివ్వం**

**ఇరాన్ మరోమారు ఘాటు హెచ్చరికలు**

న్యూఢిల్లీ,ఆగస్ట్24(ప్రజాజ్యోతి): అమెరికా తమపై ఆర్థిక యుద్ధాన్ని కొనసాగిస్తే ఒక్క చుక్క చమురును కూడా సరఫరా కానివ్వమని ఇరాన్ హెచ్చరించింది.

మిగతా 2లో..

## కెనడాకు ట్రంప్ భారీ షాక్

**50 శాతం దిగుమతి సుంకాలు విధింపు!!**

న్యూఢిల్లీ,ఆగస్ట్24(ప్రజాజ్యోతి): అమెరికా– కెనడా మధ్య వాణిజ్య యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చింది. వాషింగ్టన్, ఒట్టావా మధ్య జరిగిన ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు విఫలమైన కొన్ని రోజులకే తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ షాకింగ్ ప్రకటన చేశారు. కెనడా నుంచి దిగుమతయ్యే కార్లు, ట్రక్కులు, ఆటోమోటివ్ విడిభాగాలు, స్టీల్‌పై 50 శాతం టారిఫ్స్ (దిగుమతి సుంకాలు) విధించనున్నట్లు అధికారికంగా

మిగతా 2లో..




# అభివృద్ధిని అడ్డుకుంటారా?

**తెలంగాణ పెట్టుబడులను అడ్డుకునే కుట్ర**

గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మోడీ

సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రధాని వ్యవహారం

అమెరికా టూర్ రద్దును ఊరికే వదలబోం

పార్లమెంటులో కాంగ్రెస్ ఖచ్చితంగా నిలదీస్తుంది

నన్ను అడ్డుకున్నా..నా లక్ష్యాన్ని అడ్డుకోలేరు

మీడియా సమావేశంలో సిఎం రేవంత్ మండిపాటు

హైదరాబాద్,ఆగస్ట్24(ప్రజాజ్యోతి): పెట్టుబడుల సాధన కోసమే విదేశీ పర్యటనకు సంకల్పించామని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు. అయితే, దురుద్దేశపూర్వకంగా తన అమెరికా పర్యటనను కేంద్రం తిరస్కరించిం దని ఆరోపించారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరించాలనేదే సమాఖ్య స్ఫూర్తి అని తెలిపారు. అయితే అందుకు విరుద్ధంగా కేంద్ర విధానాలు ఉన్నాయని అన్నారు. వికసిత్ భారత్ 2047లో భాగంగా తెలంగాణ రైజింగ్ 2047ను ప్రకటించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. లండన్ నుంచి తిరిగి వచ్చిన తరవాత సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ట్రిలియన్ డాలర్ల ఎకానమీ తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విదేశీ పెట్టుబడుల ఆకర్షణ ద్వారా తెలంగాణ ఆర్థిక పురోభివృద్ధి దిశగా వెళ్లాలనేదే తమ యోచన అని పేర్కొన్నారు. మోదీ ఇంకా గుజరాత్ ముఖ్యమంత్రిలానే వ్యవహరిస్తున్నారని.. దేశానికి ప్రధాన మంత్రిగా వ్యవహరించడం లేదని సీఎం విమర్శించారు. గుజరాత్ నేతలు

మిగతా 2లో..




## అధిష్టానం చూసుకుంటుంది

**క్రమశిక్షణ కమిటీకి కొండాసురేఖ వ్యవహారం**

**ఇందులో ఎవ్వరు కూడా ఇక మాట్లాడొద్దు**

**సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు**

**రాజకీయ వ్యవహారాలపై ప్రజాపతినిధులతో రేవంత్ చర్చ**

హైదరాబాద్,ఆగస్ట్24(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ నియమాలకు నేతలంతా కట్టుబడి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి కొండా సురేఖకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసుల అంశంపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా సీఎం స్పందించారు. పార్టీలోని నేతల క్రమశిక్షణ వ్యవహారాల గురించి నేను చర్చించను. ఆ విషయాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుంది. అన్నీ పరిశీలించి కమిటీ చర్యలు తీసుకుంటుందని రేవంత్‌రెడ్డి అన్నారు.

మిగతా 2లో..

# సింగరేణి ప్రతిష్టాత్మకమైన సంస్థ

సింగరేణిని కాపాడుకుంటూ.. లాభాల బాటలో నడిపిస్తాం

సింగరేణికి ఉజ్వల భవిష్యత్తు కై క్రిటికల్ మినరల్స్ వైపు అడుగులు!

బొగ్గుకే పరిమితం కాకుండా బంగారం, లిథియం మైనింగ్‌లోకి సింగరేణి

ఎన్‌టీపీసీ స్థాయిలో సింగరేణిని నిలబెట్టడమే ప్రభుత్వ ధ్యేయం

ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క వెల్లడి



హైదరాబాద్,ఆగస్టు 24(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రానికి ఆత్మ లాంటి అత్యుత్తమ ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కాపాడుకుంటూ, భవిష్యత్ తరాలకు కూడా లాభదాయక సంస్థగా అందించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం దిశా నిర్దేశర చేస్తూ కంపెనీ మనుగడకు కీలకమైన బొగ్గు బ్లాక్‌లు సాధించడంలో సంపూర్ణ సహకారం అందిస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లుకు సింగరేణిలోని గుర్తింపు, ప్రాతినిధ్య, అధికార సంఘాల నాయకులు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో కొత్త బొగ్గు బ్లాక్‌లను తీసుకోకపోవడం, ఉన్న గనులను మూసివేయడం వల్ల సింగరేణికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఐదారు సంవత్సరాల్లో సంస్థ మూతపడే పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులు గట్టి పట్టుదలతో నైని కోల్ బ్లాక్‌ను

మిగతా 2లో..

## ఇంజనీరింగ్ విద్యార్థికి ఉగ్రలింకులు

**అరెస్ట్ చేసి ప్రశ్నిస్తున్న ఎన్ఐఎ**

పెద్దపల్లి,ఆగస్ట్24(ప్రజాజ్యోతి): పెద్దపల్లి జిల్లాలోని రామగుండంలో ఉగ్ర లింకులు కలకలం రేపాయి. అయోధ్య నగర్‌లో నేషనల్ ఇన్‌వెస్టిగేషన్ ఏజెన్సీ(ఎన్ఐఏ) తనిఖీల్లో

మిగతా 2లో..





# శాసనసభ కమిటీలకు ఎంతో ప్రాధాన్యం

**ఆయా వర్గాల అభివృద్ధికి కమిటీలు కృషిచేయాలి**

**బడ్జెట్ కేటాయింపులు సమీక్షించుకోవాలి**

**శాసనమండలి కమిటీల సమావేశంలో గుత్తా, గడ్డం ప్రసాద్**

హైదరాబాద్,ఆగస్ట్24(ప్రజాజ్యోతి): ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని,ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షిస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరేలా చూడడంలో కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

మిగతా 12లో..

## దివ్యాంగులకు కొనసాగించొచ్చు

**కళ్యాణలక్ష్మి కేసులో ప్రభుత్వానికి స్వల్ప ఊరట**

**దివ్యాంగ వధువులకు సాయం కొనసాగించాలని హైకోర్టు ఆదేశం**

హైదరాబాద్,ఆగస్ట్24(ప్రజాజ్యోతి): తెలంగాణ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి స్వల్ప ఊరట లభించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి,

మిగతా 12లో..




## వాయిదా పడ్డ కేఆర్ఎంబీ సమావేశం

- నీటి పంపిణీపై నిర్ణయం తీసుకోకుండానే వాయిదా
- జలసౌధలో కృష్ణానదీ యాజమాన్య బోర్డు కమిటి భేటీ
- నీటి నిల్వలు, రెండు రాష్ట్రాల అవసరాలపై చర్చ
- ఎల్‌నినో ప్రభావంతో సాగుకు నీరిచ్చే పరిస్థితి లేదు
- తాగునీటి కోసం ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాలి
- కృష్ణా రివర్ బోర్డు త్రిసభ్య కమిటీ భేటీలో నిర్ణయం
- ఏపీ వాదనపై తెలంగాణ ఈఎన్సీ అభ్యంతరం

హైదరాబాద్,ఆగస్టు 24(ప్రజాజ్యోతి): ఉమ్మడి జలశయాల్లోని నీటి విడుదలపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ ఎలాంటి నిర్ణయానికి రాలేదు. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో తాగునీటికి మాత్రమే పరిమితం కావాలని నిర్ణయించారు. ఏడాది వరకు రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలపై వచ్చే నెల నాలుగో తేదీన మరోమారు భేటీ అయి

మిగతా 12లో..

## హెచ్‌ఎండిఎ కమిషనర్‌తో రఘునందన్ రావు భేటీ

పెండింగ్ రోడ్డు, రైల్వే పనుల పూర్తిక అభ్యర్థన

హైదరాబాద్,ఆగస్ట్24(ప్రజాజ్యోతి): మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలు కీలక సమస్యలపై హెచ్‌ఎండీఏ కమిషనర్, మెట్రో రైల్వే మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను కలిసి చర్చించినట్లు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తెలిపారు. పటాన్‌చెరు నుంచి సంగారెడ్డి వరకు మెట్రో రైలు పొడిగింపు అంశంపై చర్చించడం జరిగింది. పటాన్‌చెరు ఎగ్జిట్–3 నుంచి ఎగ్జిట్–4, సుల్తాన్‌పూర్ మధ్య పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరడం జరిగింది. కొల్లూరు ఎగ్జిట్–2 వద్ద పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరడం జరిగిందని అన్నారు.



## నిర్మల్‌లో ఇద్దరు, యాదాద్రిలో ఎసిబికి చిక్కిన నలుగురు

**లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఎసిబి అధికారులు**

నిర్మాల్/యాదాద్రిభువనగిరి,ఆగస్ట్24(ప్రజాజ్యోతి): వేర్వురు చోట్లు నలుగురు అధికారులు ఎసిబికి చిక్కారు. వ్యాపారి నుంచి లంచం తీసుకుంటూ ఇద్దరు పన్నుల శాఖాధికారులు ఏసీబీ కి పట్టుబడ్డారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో సోమవారం పన్నుల శాఖ నిర్మల్ సర్కిల్ కార్యాలయంలో ఫిర్యాదుదారుడు నుంచి రూ. 50 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల ఎస్‌టీవో కొప్పెల గోదావరి, సీనియర్ అసిస్టెంట్ మంత్రి సాయికృష్ణను

మిగతా 2లో..

## కాంగ్రెస్ అధిష్టానం పరిశీలనలో కొండా సుష్మిత వ్యవహారం

**కాంగ్రెస్ పెద్దలు తీసుకునే నిర్ణయం కోసం వేచిచూస్తున్నాం**

**సోషల్ మిడియాతో బతికేస్తున్న బిఆర్‌ఎస్, కెటిఆర్**

**మెదక్‌లో కాంగ్రెస్ సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్**

మెదక్,ఆగస్ట్24(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ స్పందించిన తీరు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలు పట్టుబడుతున్న పరిస్థితి రోజురోజుకు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సురేఖ అంశంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. సోమవారం మెదక్ హౌసింగ్ బోర్డులోని వినాయక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశంలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కొండా సురేఖ అంశాన్ని క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తోందని చెప్పారు. ఇప్పటికే

మిగతా 12లో..



# సంపాదకీయం

## ధరాఘాతంపై సమీక్షించని పాలకులు

పాలక పార్టీలకు రాజకీయాలు తప్ప ప్రజల సమస్యలు పట్టడం లేదు. ఓట్లకోసం పథకాలను తీసుకుని వెళ్లడం, మధ్యతరగతి ప్రజలపై భారం మోపం తప్ప కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరు మారడం లేదు. రాజకీయ పార్టీలు కూడా ఉచిత హామీలపై పాలక పార్టీలను నిలదీయడం తప్ప, ధరలఅపై ధర్నాలు చేసిన సందర్భాలు కనిపించడం లేదు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెవలడమెలా అన్న ప్రణాళికలు సిద్దం చేసుకుంటు న్నారు. ఇందుకు అధికారంలో ఉన్న ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. కేంద్రంలోని బిజెపి నేతృత్వం లోని ఎన్‌డిఎ తీరు కూడా అదే విధంగా ఉంది. తాము చేసిందే పాలన అన్న విధంగా ప్రచారం చేసుకుంటు న్నాయి. నిత్యావసర ధరలు మొదలు, సిమెంట్, విమానయాన ధరుల అందనంత ఎత్తుకు పోతున్నాయి. దీంతో పేద మధ్యతరగతి ప్రజలు నకరయాతన పడుతున్నారు. ఒకటని లేకుండా క్రమంగా ధరలు పెంచే స్తున్నారు. చక్కెర, బెల్లం, పూలు, పండ్లు.. ఇలా ప్రతి వస్తువు ధర అమాంతం పెరిగిపోతోంది. ఎల్‌నినో బూచి చూపి ఫైన్ రైస్ రకం బియ్యం అమాంతంగా పెంచేశారు. కిలో 80 రూపాయాలకు బియ్యం ధరలు ఎగబాకాయి. బహిరంగ మార్కెట్లో సన్నరకాల ధాన్యం లభ్యత తగ్గడం..కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరగడం, సరఫరా వ్యవస్థలో ఒత్తిడి.. ధరల పెరుగుదలకు కారణాలని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మరోవైపు పౌరసరఫరాల సంస్థ అవసరాలకు మించి సేకరించిన ధాన్యం సుమారు 20 లక్షల టన్నుల వరకు ఉండగా..అందులో అధిక మొత్తంలో సన్నాలే ఉన్నాయి. ఈ వడ్లను వేలంలో అమ్మే ప్రక్రియకు స్పందన రాకపోవడంతో సరకంతా మిల్లర్లు, గోదాముల దగ్గరే ఉండటం కూడా మరో కారణమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. చింతపండు రెండువందలకు పైనే పెరిగింది, చక్కర ధరలు కూడా మెల్లగా పెంచుతూ.. అనూహ్యంగా పెరిగాయి. అందరూ ఫ్రీ డయాబిటిక్ కనుక వీటి ధరలు పెరిగినా ఫర్వాలేదని బీహార్‌కు చెందిన ఓ మంత్రి ఎకసక్కెంగా మాట్లాడారు. నిజానికి పాలకులు చేస్తున్న దుబారా ఖర్చులకు మాత్రం కళ్లెం పడడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేంటి వంటకు,పూజలకు ,పెళ్ళిళ్ళ వరకు అవసరమయ్యే అన్ని వస్తువుల ధరలు భగ్గుమంటున్నాయి. ఉల్లిగడ్డ నెలరోజుల్లోనే దాదాపు రెట్టింపైంది. జులై నాలుగో వారంలో కిలో రూ.22-26 ఉంటే.. ఇప్పుడు రూ.45-52కి చేరింది. జూన్ మొదటి వారంతో పోలిస్తే వెల్లుల్లి కిలో ధర రూ.120-130 నుంచి రూ.250 అంటే దాదాపు వంద శాతం వరకు పెరిగింది. ఎండుమిర్చి రూ.240 నుంచి రూ.300కి చేరింది. వంటనూనెల ధరలు కూడా భగ్గుమంటున్నాయి. లీటర్ నూనె ప్యాకెట్ 175కు చేరింది. బెల్లం కేజీకి రూ.55 నుంచి రూ.70-75కి పెరిగింది. పండగలు, శుభకార్యాల్లో పిండివంటలు తప్పనిసరైన నేపథ్యంలో ఇది మరో భారమైంది. ఇక పెళ్లిళ్లు.. బోనాలు, శ్రావణమాస పూజల నేపథ్యంలో పూలకు గిరాకీ ఏర్పడగా..వ్యాపారులు దాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. బోనాలు ఒక్కో ప్రాంతంలో ఒక్కోసారి జరుగుతుండటంతో ఆ సమయాల్లో ప్రాంతాల వారీగా పెంచేస్తు న్నారు. బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కనీసం పుస్తెలు చేయించే పరిస్తితి కూడా లేకుండా పోతోంది. బంగారనం ధరల మాఫియా ప్రపంచాన్ని శాసిస్తోంది. బంగారం షాపుల వారు కల్తీల, తరుగు, జిఎస్టీ పేరుతో దోచేస్తున్నారు. పెళ్లి బడ్జెట్‌లో బంగారం పెద్ద భాగం. పెరిగిన ధరలతో మంగళసూత్రం సహా ఆభరణాల కొనుగోలు ఖర్చు తలచుకుంటేనే భయమేస్తోందని పెళ్లిళ్లు చేసే కుటుంబాలు ఆవేదన వ్యక్తంచేస్తున్నాయి. ఇక నిత్యం వాడుకునే ఉల్లిగడ్డ ధరలు కూడా అనూహ్యంగా పెరిగాయి. కిలో 45కు తక్కువగా అమ్మడం లేదు. ఇదే కోవలో ఎండుమిర్చి, వెల్లుల్లి ధరలు కూడా భయపెడుతున్నాయి. ఇలా చెప్పకుంటూ పోతే ధరల జాబితా చాంతాండంత తయార వుతోంది. ఇక ఇల్లు కట్టుకునాలనుకునే వారికి సిమెంటు,స్టీలు, ఇటుక, ఇసుక ధరలు చిర్రెత్తిస్తున్నాయి. ఇకపోతే మందుల ధరలు, ఆస్పత్రుల ఖర్చులు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే నిత్యావసర ధరల పెరుగుదల కారణంగా సామాన్యుడి నెలవారీ ఇంటి ఖర్చు అమాంతంగా పెరగడంతో తలపట్టుకునే పరిస్థితి వచ్చింది. అయితే ఉత్పత్తి తగ్గడం, సరఫరా ప్రభావం వంటికారణాలతో వ్యాపారులు రోజుకో లెక్క చెబుతున్నారు. ఇలా ధరలు పెరుగుతున్నా కేంద్ర రాష్ట్రాలు సమీక్షించడం లేదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవడం లేదు. వ్యాపారులను నిలదీయడం లేదు. జనాభాకు తగ్గట్లుగా పంటుల పండుతున్నాయా లేదా అన్నది చూడడం లేదు. దేశంలో ఏయే పంటలు ఎంత పండుతున్నాయి..ఎంతెంత నిల్వలు ఉంటున్నాయో లెక్కలు వేయడం లేదు. ఏ సరుకు ఎక్కడి నుంచి ఎక్కడికి పోతేందో గమనించడం లేదు. బ్లాక్ మార్కెటీర్లను అదుపు చేయడం లేదు. ఇక విమాన ప్రయాణాన్ని సామాన్యులకు చేరువ చేస్తామిన గొప్పులు చెబుతున్న మోడీ సర్కార్ విమాన ధరలను గమనించడం లేదు. విమాన సంస్థలు మూతపడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇలాంటి వారంతా పాలకులుగా ప్రజలకు ఏం సందేశం ఇస్తారో చెప్పాలి. నిరసనలు చేసేవారు ధరల పెరుగుదలపై నిలదీయాలే తప్ప రాజకీయ ప్రయోజానాల కోసం కాదు. విపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తన బాధ్యతను పూర్తిగా విస్మరించింది. పార్లమెంట్ సమావేశాలను కేవలం ఆందోళనతో భ్రష్టు పట్టించింది. ఇది కూడా ప్రజలపై భారం మోపే చర్య తప్ప మరోటి కాదు. ఇవన్నీ కూడా ప్రజలు గమనించాలి. ప్రజాప్రతినిదులు వచ్చినప్పుడు ప్రలే నిలదీయాలి. అప్పుడైనా చలనం వస్తుందేమో చూడాలి.

# అభివృద్ధిని అడ్డుకుంటారా?

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విరుచుకుపడ్డారు. గుజరాత్ ఆధిపత్యానికి ఇదే నిదర్శనమని చెప్పుకొచ్చారు.

గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. తెలంగాణ సీఎం పర్యటనకు నిరాకరించడం 4కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం అన్నారు. ఇది స్పష్టమైన రాజకీయ వివక్ష, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమేనన్నారు. వైబ్రెంట్ గుజరాత్ పేరుతో ఆ రాష్ట్ర సీఎం అమెరికాలో ర్యాలీలు చేశారని, పెట్టుబడుల కోసం ఎనిమిది రోజులు అక్కడ పర్యటించిన విషయాన్ని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. తమ పర్యటనను ఎందుకు అడ్డుకున్నారో కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రం పదే పదే తెలంగాణ వ్యతిరేక భావజాలాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను గుజరాత్‌కు మళ్లించుకొనేందుకు కుట్రలు చేశారంటూ మండిపడ్డారు.

టీబీజేపీ నేతలు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. విచక్షణ కోల్పోయి ప్రభుత్వం, తన అధికారిక పర్యటనలపై బీజేపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. బీజేపీ నేతలపై ఆరోపణలు చేయదలచుకోలేదని.. ఎందుకంటే వారికి ఆ స్థాయి లేదంటూ వ్యాఖ్యానించారు. పెట్టుబడుల సాధన కోసం గతంలోనూ విదేశీ పర్యటనకు వెళ్లామని వివరించారు. ఢిల్లీలో ఉన్న కొందరు బీజేపీ నేతలు కేంద్రాన్ని తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తన అధికారిక పర్యటనపై కేంద్రానికి అవాస్తవాలు చెప్పారని మండిపడ్డారు. 'మేము ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నాం. నా పర్యటన పూర్తి వివరాలు కేంద్రానికి ఇచ్చాం. విద్య, క్రీడల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలని సంకల్పించాం. అమెరికా పర్యటనలో ప్రఖ్యాత యూనివర్సిటీలు, పెట్టుబడిదారులను కలుస్తామని కేంద్రానికి చెప్పాం. రాజకీయ కారణాల వల్ల అనుమతి నిరాకరిస్తున్నట్లు కేంద్ర విదేశాంగశాఖ మాకు బదులిచ్చిందని అన్నారు. అందుకే ఇంగ్లండ్ పర్యటనకు అనుమతి ఇచ్చారు.. అమెరికా పర్యటనను ఎందుకు తిరస్కరించారని ప్రశ్నించారు. గుజరాత్ సీఎంకి అమెరికా, కెనడా పర్యటనలకు అనుమతిచ్చారు. నా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే. తిరస్కరణకు రాజకీయ కారణాలు చెబుతున్నారంటూ ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.టీబీజేపీ ఎంపీలు గుజరాత్‌ను సపోర్ట్ చేస్తున్నారా? టీబీజేపీ ఎంపీలకు తెలంగాణ అభివృద్ధి అవసరం లేదా? అని ప్రశ్నించారు. 'నా పర్యటనను అడ్డుకోవడమంటే.. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే. నా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణపై వివక్ష చూపించడమే. నా పర్యటనను అడ్డుకున్నారు.. మా లక్ష్యాలను అడ్డుకోలేరు. నాది చాటుమాటు పర్యటన కాదు.. అధికారిక పర్యటన. విదేశాల్లో ఉండగా స్పందిస్తే.. దేశద్రోహి అనేవారు. అందుకే ఇక్కడికి వచ్చి కేంద్రం వైఖరిపై మాట్లాడుతున్నా. ఏ విదేశీ పర్యటన అయినా భారత ఎంబసీ పర్యవేక్షిస్తుంది. మా పర్యటన వివరాలను వారే కేంద్రానికి తెలియజేస్తారు. ఇందులో రహస్యం ఏముంది' అని ప్రశ్నించారు. కేంద్రానికి తెలంగాణ అంటే చులకన, చిన్నచూపు అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. తన పర్యటనను అడ్డుకోవడం పూర్తిగా వివక్షే అని అన్నారు. ఈ అంశాన్ని రాహుల్, ఖర్గే పార్లమెంట్‌లో ప్రస్తావిస్తారని తెలిపారు. విదేశాంగశాఖ అధికారి బీజేపీలో చేరడం మంచిదని హితవుపలికారు. కాంగ్రెస్ సీఎంననే తన పర్యటనను అడ్డుకున్నారని ఆరోపించారు. మెట్రో సహా చాలా అంశాల్లో కేంద్రం సహకరించట్లేదన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. మోదీకి బీజేపీ పాలిత రాష్ట్రాలు తప్ప.. ఇతర ప్రాంతాల అభివృద్ధి అవసరం లేదన్నారు. కేంద్రం వివక్షను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రం నన్ను అడ్డుకున్నా. నా లక్ష్యాన్ని అడ్డుకోలేదన్నారు. డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తాం. హైదరాబాద్‌లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తాం. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవాలని గుజరాత్ నాయకత్వం కుట్ర చేస్తోంది. మన రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే వారి లక్ష్యం. తెలంగాణపై గుజరాత్ ఆధిపత్యాన్ని అందరూ ఖండించాలి. ప్రధాని మోదీ గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్ మాదిరిగా వ్యవహరిస్తున్నారు. భారత్‌కు వచ్చే పెట్టుబడులన్నీ గుజరాత్‌కు రావాలని మోదీ చూస్తున్నారు. తెలంగాణ సీఎం పర్యటనను అడ్డుకోవడం గురించి పార్లమెంటులో లేవనెత్తుతాం. దీన్ని వదిలిపెట్టేది లేదు. మమ్దానీ న్యూయార్క్ ప్రజలు ఎన్నుకున్న మేయర్. ఆయనేమీ అసాంఘిక శక్తికాదు కదా అని అన్నారు. నరేంద్ర మోదీ ప్రధానిగా పాక్ వెళ్లి ఆయన మిత్రుడితో కలిసి బిర్యానీ తిని రాలేదా? మేం మాత్రం పెట్టుబడుల కోసం అమెరికా వెళ్లకూడదా? మోదీ ప్రధాని అయ్యాక ప్రజాస్వామ్యం సన్నగిల్లింది. నిరంకుశత్వం పెరిగింది. మోదీ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం.. ఆయన వైఖరితో కేంద్ర, రాష్ట్ర సంబంధాలు దెబ్బతింటున్నాయి. బీఆర్‌ఎస్ నేతలు హరీశ్, కేటీఆర్, కవిత పిల్లలు విదేశాల్లో చదువుకుంటున్నారు. వారికి అమెరికా పర్యటనలకు అనుమతులు వస్తున్నాయి. సీఎంగా నా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వడంలేదు. నేనూ హార్వర్డ్ యూనివర్సిటీలో చదివాను. ఒప్పందాల విషయంలో అమెరికా నుంచి నాకు ఆహ్వానం ఉందన్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అధిష్ఠానం చూసుకుంటుంది

మొదటిపేజీ తరువాయి..

మీడియా సమావేశం అనంతరం అందుబాటులో ఉన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రంలో జరిగిన తాజా రాజకీయ పరిణామాలు, ఇతర అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మంత్రి కొండా సురేఖ అంశంపై ఎవరూ మాట్లాడొద్దని.. ఇకపై ఆ విషయాన్ని పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందని చెప్పారు. సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించిన భూసేకరణను నిర్లక్ష్యం చేయొద్దని నేతలకు దిశానిర్దేశం చేశారు. పెండింగ్ భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ నిధులను వెంటనే విడుదల చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టిసారించాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. భూసేకరణపై నిర్లక్ష్యం వహిస్తే ఎప్పటికీ ప్రాజెక్టులు పూర్తి కావన్నారు. భూసేకరణ, ఫారెస్టు క్లియరెన్సులకి సంబంధించి నిధులను వెంటనే మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ నియోజకవర్గ అభివృద్ధిపై ఫోకస్ పెట్టండని ప్రతినిధులకు సూచించారు. ఈ భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, విప్ లు ఆది శ్రీనివాస్, రామచంద్ర నాయక్, బీర్ల ఐలయ్య,వేముల వీరేశం , ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం,వీర్లపల్లి శంకర్ ,ప్రేమ్ సాగర్ రావు, నవీన్ యాదవ్, మట్టా రాగమాయి, మందల సామేల్,వేద్మ బొజ్జు,కోరం కనకయ్య, లక్ష్మి కాంత రావు,రామ్ దాస్ నాయక్,కడియం శ్రీహరి,డాక్టర్ సంజయ్,బత్తుల లక్ష్మారెడ్డి,మనోహర్ రెడ్డి,తెల్లం వెంకట్ రావు , నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, మురళి నాయక్, యశస్విని రెడ్డి, ఎంపీ లు కడియం కావ్య, రఘు వీర్ రెడ్డి,అనిల్ కుమార్ యాదవ్, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యలు పాల్గొన్నారు.



## సింగరేణి ప్రతిష్ఠాత్మకమైన సంస్థ

మొదటిపేజీ తరువాయి..

సాధించామని చెప్పారు. 2013లో యూపీఏ ప్రభుత్వం సింగరేణికి రీ-అసైన్ చేసిన తాడిచర్ల-2 కోల్ బ్లాక్ విషయాన్ని కేంద్రంతో మాట్లాడి మైనింగ్ లీజు దక్కించుకోవడంలో ప్రభుత్వం సఫలమైందని తెలిపారు.

అంతేకాకుండా జెన్కోను ఒప్పించి, సింగరేణికి వేలంలో మణుగూరు డిప్ సైడ్ బ్లాక్ -2 దక్కేలా కృషి చేశామన్నారు. ఒడిశాలోని 'నైనీ' బ్లాక్ సమస్యల పరిష్కారానికి స్వయంగా వెళ్లి స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడి మార్గం సుగమం చేశామని వెల్లడించారు.

ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తిలో సోలార్, విండ్ వంటి ప్రత్యామ్నాయ మార్గాలు అందుబాటులోకి వస్తుండటంతో భవిష్యత్తులో థర్మల్ పవర్ డిమాండ్, బొగ్గు వినియోగం తగ్గే అవకాశం ఉందన్నారు. కేవలం బొగ్గుపైనే ఆధారపడితే సింగరేణి కూడా ఒకప్పటి ః÷ూఔఐ లా వెనుకబడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే ప్రపంచ మార్పులకు అనుగుణంగా కాపర్, గ్రా÷ట్, లిథియం, కోబాల్ట్ వంటి 'క్రిటికల్ మినరల్స్' (కీలక ఖనిజాలు) మైనింగ్ వైపు సింగరేణిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ అవకాశాలను అధ్యయనం చేసేందుకు సౌత్ ఆఫ్రికా, బ్రెజిల్, ఆస్ట్రేలియా, చిలీ వంటి దేశాల కోసం అంతర్జాతీయ కన్సల్టెంట్లను నియమించామని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇప్పటికే కర్ణాటకలోని ఒక గోల్డ్ మైన్ వేలంలో పాల్గొని సాధించామని, ఆ గని ద్వారా భవిష్యత్ లో అక్కడ మైనింగ్ చేస్తే సింగరేణికి నిరంతరం రాయల్టీ లేదా ఆదాయం వస్తుందన్నారు. ప్రస్తుతం సింగరేణిలో 43,000 నుండి 45,000 మంది శాశ్వత ఉద్యోగులు, మరో 30,000 మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో ఎక్కడైనా సరే మైనింగ్ బ్లాక్‌లను దక్కించుకునేలా ముందుకు వెళ్లాలన్నారు. 100 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న సింగరేణి సంస్థను అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ సంస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ సమష్టిగా పనిచేసి కంపెనీని ఉన్నతస్థాయిలో నిలపడానికి సహకరించాలన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమర్థవంతమైన, డైనమిక్ నాయకత్వంలో సింగరేణి సంస్థ కొత్త గనుల ప్రారంభం, వ్యాపార విస్తరణ మరియు నూతన ప్రాజెక్టులతో శరవేగంగా ముందుకు సాగుతోందని సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కొనియాడారు.

భవిష్యత్తులో సింగరేణిని దేశంలోనే అత్యుత్తమ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒకటిగా నిలిపేందుకు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి తెలిపారు. సింగరేణి గొప్పతనాన్ని ఎన్నో వేదికలపై ప్రశంసించానని ఆయన గుర్తుచేసుకున్నారు. సింగరేణి మనమందరం గర్వపడాల్సిన ప్రతిష్ఠాత్మకమైన సంస్థ అని అభివర్ణించారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి, ప్రాతినిధ్య కార్మిక సంఘం సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కోసం అతికీలకమైన నైనీ బొగ్గు బ్లాక్ సాధన కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిభట్టి విక్రమార్క స్వయంగా ఒడిశా వెళ్లి అక్కడ ముఖ్యమంత్రిని, స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రజలను కలిసి వారందరినీ ఒప్పించి అన్ని అనుమతులు సాధించారని కొనియాడారు. ఆయన కృషి ఫలితంగా గత ఏడాది నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైందని, రాష్ట్ర ఇంధన అవసరాల కోసం ఈ నెలలో తొలి బొగ్గు రేకును సింగరేణికి కూడా రవాణా చేయడం సాధ్యమైందన్నారు. అదే సమయంలో 2013లో యూపీఏ ప్రభుత్వ కేటాయించిన తాడిచెర్ల -2 బొగ్గు బ్లాక్‌కు మైనింగ్ లీజు సాధించడంలోనూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక కృషి చేశారని ప్రశంసించారు. అదే సమయంలో బొగ్గు గనుల వేలంలో పాల్గొనకుండా గత బీఆర్‌ఎస్ పాలకులు సింగరేణిని అడ్డుకోవడం వల్ల కంపెనీ మనుగడకు కీలకమైన రెండు కీలక గనులను సంస్థ చేజార్చుకుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో సింగరేణిలో బొగ్గు బ్లాక్‌ల వేలంలో పాల్గొనడానికి సింగరేణికి అనుమతి ఇవ్వడం వల్ల ఇటీవలే మణుగూరు డిప్‌సైడ్ -2 బ్లాక్‌ను సింగరేణి చేజిక్కించుకుందని వారు వివరించారు. బొగ్గు ఉత్పత్తికి పరిమితమైన సింగరేణి సంస్థను కీలక ఖనిజ రంగం వైపు తీసుకెళ్తు అంతర్జాతీయ సంస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు వెళు న్నారని పేర్కొన్నారు. కర్ణాటకలో బంగారం, రాగి ఖనిజ అన్వేషణ లైసెన్స్ కూడా సింగరేణి దక్కించుకోవడంలో ప్రజా ప్రభుత్వంలో సింగరేణి సాధించిన మరో విజయమన్నారు. అదే సమయంలో కార్మికుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ పంపిణీ చరిత్రాత్మకమన్నారు. డిపెండెంట్ ఉద్యోగాల్లో గరిష్ట వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచడం వల్ల వందల మంది లబ్ధిపొందారన్నారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం అన్ని ఏరియాలకు సంబంధించిన గుర్తింపు, ప్రాతినిధ్య, అధికార సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## నిర్మల్‌లో ఇద్దరు, యాదాద్రిలో ఎసిబికి చిక్కిన నలుగురు

మొదటిపేజీ తరువాయి..


ఆదిలాబాద్ రేంజ్ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధిన ఆడిట్ లెక్కల వ్యవహారంలో అనుకూలంగా నివేదికను తయారు చేయాలని మంచిర్యాల పట్టణానికి చెందిన జువెల్లరి దుకాణపు యజమాని లక్కింశెట్టి వీర భాస్కర రావు ఎస్టీవో అధికారులను సంప్రదించాడు. దీంతో ఇద్దరు అధికారులు మొదల లక్ష రూపాయలు డిమాండ్ చేసి చివరకు రూ. 50వేలకు ఒప్పందం చేసుకున్నారు.

అనంతరం ఫిర్యాదుదారుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో ముందస్తు వ్యూహం ప్రకారం సోమవారం ఇద్దరు అధికారులను పట్టుకున్నారు. అవినీతికి పాల్పడ్డ ఇద్దరిని కోర్టులో హాజరుపరిచామని వెల్లడించారు. ఇకపోతే అవినీతి అధికారులపై ఏసీబీ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. సోమవారం ఉదయం నిర్మల్ జిల్లాలో ఇద్దరు ఏసీబీకి పట్టుబడగా యాదాద్రి జిల్లాలో మరో ఇద్దరు లంచం తీసుకుంటూ పట్టు బడ్డారు. జిల్లాలోని ఆలేరు మండలం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వేముగంటి పూర్ణచందర్ రావు, గ్రామ పాలనాధికారి షేక్ అహ్మద్ ఫిర్యాదుదారుడు నుంచి రూ.14 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన వ్యవహారంలో లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులకు ఫిర్యాదుచేశాడు. దీంతో ఏసీబీ అధికారుల సూచన మేరకు ఫిర్యాదుదారుడు లంచం ఇస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి ఉగ్రలింకులు

మొదటిపేజీ తరువాయి..

ఈ విషయాలు బయటపడ్డాయి. ఈ క్రమంలో రామగుండానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి ముజామిల్ ఖాన్‌ను ఎన్ఐఎ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ముజామిల్ ఖాన్‌కు ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం. ప్రస్తుతం ముజామిల్‌ను ఎన్ఐఎ అధికారులు.. ఎన్‌టీపీసీ పోలీస్‌స్టేషన్‌కు తరలించి ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది.



అతడి కార్యకలాపాలు, పరిచయాలు, ఉగ్రవాద సంస్థలతో ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం.

## కెనడాకు ట్రంప్ భారీ షాక్

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించారు. ఈ కొత్త సుంకాలు 2027 జనవరి నుంచే అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్ ద్వారా వెల్లడించారు. కెనడా ప్రభుత్వం అమెరికా రైతులు, వ్యవసాయ ఉత్పత్తులపై విపరీతంగా పన్నులు వేస్తూ అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తోందని, దీని వల్ల అమెరికాకు భారీ వాణిజ్య లోటు ఏర్పడుతోందని ఆరోపించారు. 'కెనడా సంవత్సరాలుగా అమెరికాను దోపిడీ చేస్తోంది. మన రైతుల ఉత్పత్తులపై అత్యధిక పన్నులు విధిస్తూ ఏటా 60 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటుకు కారణమైంది. ఇకపై ఇది నడవదు. 2027 జనవరి 1 నుంచి కెనడా కార్లు, చిన్న- పెద్ద ట్రక్కులు, ఆటో పార్ట్స్, స్టీల్‌పై పన్నులను 50 శాతానికి పెంచుతున్నాం. అమెరికాలోనే ప్లాంట్లు నిర్మిస్తే సున్నా పన్ను వర్తిస్తుంది. ఇకపై కెనడాను ప్రత్యేకంగా చూడటం కుదరదు. కెనడా అమెరికా మార్కెట్‌పైనే ఎక్కువగా ఆధారపడుతోంది. అయితే అమెరికాకు కెనడా అవసరం అంతగా లేదు. కెనడా తన వ్యాపారంలో దాదాపు 95 శాతం అమెరికాతోనే చేస్తోంది' అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే ఆఖరి నిమిషాల్లో అమెరికా ప్రతిపాదించిన షరతులు అన్యాయంగా, ఆర్థికంగా తీవ్ర నష్టం కలిగించేలా ఉన్నాయని కెనడా ప్రధాని మార్క్ కార్నీ విమర్శించారు. అందుకే ఏడాదికిపైగా సాగుతున్న చర్చల్ని నిలిపివేసి, నిపుణుల బృందాన్ని వెనక్కి రప్పించినట్లు తెలిపారు. తమ దేశ కార్మికులు, రైతులు, వ్యాపారాల ప్రయోజనాల్ని కాపాడుకునేందుకు అమెరికా మోపిన పన్నులపై 'డాలర్‌కు డాలర్' చొప్పున ప్రతీకార సుంకాలను విధిస్తామని కార్నీ స్పష్టం చేశారు. ఈ ప్రతీకార సుంకాలు సెప్టెంబర్ 8 నుంచి అమల్లోకి రానున్నాయి. అమెరికా నుంచి దిగుమతి అయ్యే స్టీల్, డెయిరీ ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు, వ్యవసాయ పనిముట్లు, పేపర్ తదితర ఉత్పత్తులపై కెనడా పన్నులు విధించనుంది.అమెరికా భారీ సుంకాల నేపథ్యంలో కెనడాలోని ఒంటారియో ప్రీమియర్ డగ్ ఫోర్డ్ కూడా ట్రంప్ సర్కార్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. వాణిజ్య యుద్ధం మరింత తీవ్రతరం అయితే అమెరికాకు విద్యుత్ సహా కీలక ఖనిజాల సరఫరాను నిలిపివేయడాన్ని కూడా పరిశీలిస్తామని అన్నారు. ట్రంప్, కెనడా ప్రజల్ని చాలా తక్కువగా అంచనా వేస్తున్నారని, అమెరికా ఒత్తిడికి తలొగ్గడం కంటే ఆర్థికంగా నష్టపోయినా ఎదుర్కొనేందుకు కెనడియన్లు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ట్రంప్ తమ దేశంపై ఆర్థిక యుద్ధాన్ని ప్రకటించారని, కానీ తాము ఒత్తిడికి లొంగిపోకుండా మరింత కఠినమైన ప్రతీకార చర్యలు తీసుకుంటామని ఫోర్డ్ హెచ్చరించారు.

## అమెరికా యుద్ధాన్ని కొనసాగిస్తే అంతే సంగతులు

మొదటిపేజీ తరువాయి..

హోర్ముజ్ జలసంధి విషయంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇరాన్ అత్యున్నత జాతీయ భద్రతా మండలి కార్యదర్శి మొహ్సెన్ రెజాయీ ఈ హెచ్చరిక చేశారు. ఇరాన్‌పై అమెరికా కొత్త ఆర్థిక ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో రెజాయీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఆర్థిక యుద్ధం కొనసాగితే హోర్ముజ్ జలసంధి ద్వారా మాత్రమే కాకుండా పర్షియన్ గల్ఫ్ నుంచి కూడా ఒక్క చుక్క చమురునూ ఎగుమతి చేయనీయమని రెజాయీ హెచ్చరించారు. అమెరికా ఆర్థిక చర్యలకు మద్దతు ఇచ్చే లేదా ఎాటిలో భాగస్వాములయ్యే దేశాలను కూడా ఇరాన్ శత్రువులుగా పరిగణిస్తుందని రెజాయీ హెచ్చరించారు.



అలాంటి దేశాలపై ప్రతీకార చర్యలు తీసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మరోవైపు ఇరాన్‌పై అమెరికా భారీ ఆర్థిక ఆంక్షలకు సిద్ధమవుతోంది. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఈ చర్యలను 'ఎకనామిక్ డీ-డే'గా అభివర్ణించారు. ఇరాన్‌తో వాణిజ్యం కొనసాగించే దేశాలు, సంస్థలపై కూడా కొత్త ఆంక్షలు విధించే అవకాశం ఉందన్నారు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థపై గరిష్ఠ ఒత్తిడి తీసుకురావడమే తమ ఉద్దేశమని వాషింగ్టన్ చెబుతోంది. అయితే ఇరాన్ మాత్రం ఈ ఆంక్షలను ఎదుర్కొంటామని స్పష్టం చేస్తోంది. ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ ఇప్పటికే కఠిన వైఖరి అవలంబిస్తోంది. ఈ మార్గంలో నౌకల రాకపోకలు భారీగా తగ్గాయి. ఈ వారాంతంలో 20 కంటే తక్కువ వాణిజ్య నౌకలు మాత్రమే హోర్ముజ్ గుండా వెళ్లినట్లు నౌకాయాన సమాచారం వెల్లడించింది. హోర్ముజ్ ద్వారా చమురు రవాణాకు అంతరాయం ఏర్పడితే ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

MAN MISSING



Name: Rajendra Chaudhary
Age: 85 yrs
Missing Since: 29th July' 2026
(A missing case is registered at Balanagar police station, Cyberabad vide 516/2026)
(Last seen at Old airport road, Gouthamnagar, Ferozguda)
If found please call:
9849536796/9542006514/7970963123

# ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలకు సువర్ణావకాశం

- చదువు మధ్యలో నిలిపివేసిన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా విద్యాశాఖ అధికారి జి.బోజన్న



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 24, (ప్రజాజ్యోతి) :** చదువును మధ్యలో నిలిపివేసిన వారు, వివిధ కారణాలతో విద్యకు దూరమైన వారు తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించేందుకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కల్పిస్తున్న ప్రత్యేక ప్రవేశ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి .బోజన్న కోరారు.

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) కోర్సుల్లో ప్రవేశాల కోసం అడ్మిషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రవేశ ప్రక్రియ ఆగస్టు 15 నుంచి 31వ తేదీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.

చదువును మధ్యలో నిలిపివేసిన వారు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ పరిస్థితులు, ఉద్యోగం తదితర కారణాలతో పాఠశాల విద్యకు దూరమైన వారికి ఓపెన్ స్కూల్ మంచి అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. 14 సంవత్సరాల వయస్సు నిండిన వారికి ఎస్ఎస్‌సీ కోర్సులో, 15 సంవత్సరాల వయస్సు నిండిన వారికి ఇంటర్మీడియట్ కోర్సులో ప్రవేశం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. పదో తరగతి అనుత్తీర్ణులైన వారు కూడా ఓపెన్ స్కూల్ ద్వారా తమ విద్యను కొనసాగించవచ్చని తెలిపారు.

విద్యను కొనసాగించాలనే ఆసక్తి ఉన్న యువత, ఉద్యోగులు, చదువు మధ్యలో నిలిచిపోయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ విద్యార్హతలను పెంపొందించుకోవాలని సూచించారు. ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాలను www.telanganaopenschool.org వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా సమీపంలోని తెలంగాణ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్లను సంప్రదించి ప్రవేశాలు పొందాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు. విద్యకు దూరమైన వారికి తిరిగి చదువుకునే అవకాశం కల్పించడమే ఈ ప్రత్యేక అడ్మిషన్ డ్రైవ్ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

## తహసీల్దార్‌కు ఘన సన్మానం




**దండేపల్లి, ఆగస్టు 24(ప్రజాజ్యోతి) :** కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దార్ అవార్డు అందుకున్న దండేపల్లి మండల తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండేను తాళ్లపేట ముస్లిం మైనారిటీ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో శాలువా కప్పి, పూలమాలలతో ఆయనను గౌరవించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, ఉత్తమ సేవలందించినందుకు రోహిత్‌కు ఈ పురస్కారం దక్కడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ కమిటీ సదర్ ఎండీ ముస్తఫా, జామా మసీదు సదర్ ఎండీ ఉస్మాన్ ఖాన్, నాయబ్ సదర్ ఎండీ నిహాల్ ఖాన్, ఎండీ నజీరుద్దీన్, ఎండీ మన్సూర్ అలీ ఖాన్, రషీద్ ఖాన్, సంధాని, ఫజియోద్దీన్, సలావుద్దీన్, జాహెద్, అజ్మత్ ఖాన్, రఫీక్, ఎస్‌కే ముస్తఫా, ఎస్‌కే రహీమ్, ఎజహర్, అల్మాస్, మున్వర్, తాజీమ్, అర్బాస్, సైఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి

రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 24, (ప్రజాజ్యోతి) :** వన మహోత్సవం కింద నిర్దేశించిన మొక్కల నాటే లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సోమవారం అటవీ శాఖ ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వన మహోత్సవం కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటివరకు నాటిన మొక్కలు, ఇంకా నాటాల్సిన మొక్కలు, నర్సరీల్లో అందుబాటులో ఉన్న మొక్కలు, జియో ట్యాగింగ్ తదితర అంశాలపై సమీక్షించారు.

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ప్రస్తుతం అనుకూలమైన వర్షాలు కురుస్తున్నందున, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని జిల్లాల్లో మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించి, వన మహోత్సవం లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మాస్ ప్లాంటేషన్ కార్యక్రమంలో విద్యార్థులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, అర్బన్ ఫారెస్ట్ పార్కులు, ఇతర అనువైన ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు.

మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. నాటిన ప్రతి మొక్కకు రక్షణ కంచె ఏర్పాటు చేయడంతో పాటు, తప్పనిసరిగా జియో ట్యాగింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, మంగళవారం చేపట్టనున్న వన మహోత్సవం మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాకు నిర్దేశించిన వన మహోత్సవం లక్ష్యంలో మిగిలిన మొక్కల నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేసి పూర్తి చేయాలని తెలిపారు. అటవీ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నాటిన మొక్కల సంరక్షణకు అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని, జియో ట్యాగింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, జిల్లా అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మల్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన

# అదనపు కలెక్టర్ హామీతో విరమణ



**ఖానాపూర్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా మామాడ మండలంలోని పోన్కల్ గ్రామంలో ఉప్పెర కులస్థుల సిరియల్ నంబర్ 31 ఉన్న కొందరికి మున్నూరుకాపు సీరియల్ నంబర్ 20 ఉన్న సర్టిఫికెట్ ఇవ్వడంతో నిర్మల్ జిల్లా కు చెందిన మున్నూరుకాపు కులస్తులు నిరసన చేపట్టారు. ఈ మేరకు నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ ముధోల్ నిర్మల్ నియోజకవర్గం సంఘ నాయకులతో పాటు కులస్తులు సోమవారం కలెక్టరేట్ ముందు నిరసన చేపట్టారు. మున్నూరుకాపు పేరుమీద తప్పుడు సర్టిఫికేట్ ఇచ్చిన ఎమ్మార్వోను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ నాయకులు మాజీ నిర్మల్ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ ఖానాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజుర సత్యం బిసి కుల పెద్దలు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బిసి రాజన్న సింగపూర్ రాజన్న రాజ రెడ్డి కొక్కుల ప్రదీప్ మడిగెల గంగాధర్ బి.సు రమేష్ తో పాటు వందలాది మంది పాల్గొని తమ నిరసన బహిర్గతం చేశారు. ఉప్పెర కులస్థులకు ఇచ్చిన సర్టిఫికేట్ రద్దు చేయాలని నిరసన చేసిన మున్నూరుకాపులు జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడంతో... కమిటీ వేసి పరిశీలిస్తామని హామీ జాయింట్ కలెక్టర్ ఇవ్వడంతో మున్నూరు కాపు కులస్తులు శాంతించారు చర్యలు తీసుకున్నట్లయితే భవిష్యత్తులో కార్యాచరణ ఏర్పాటు చేస్తే జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో గ్రామాల్లో మునులు కాపుల ఐక్యత తో పోరాడుతామని హెచ్చరించారు.

## పార్వతీపరమేశ్వరులను దర్శించుకున్న కుంటాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాలం శ్రీనివాస్





**కుంటాల ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** శ్రావణ సోమవారం పురస్కరించుకొని కుంటాల మండలంలోని (సూర్యాపూర్) శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని, (ఓలా) శ్రీ శివాలయ శివయ్యను మరియు (కుంటాల) ఉమా మహేశ్వర స్వామి ఆలయలలో కుంటాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాలం శ్రీనివాస్ దర్శించుకొని, ప్రత్యేక పూజలు,అభిషేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు, అందచేసి, తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా..ఆయా ఆలయ అధ్యక్ష కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాలం శ్రీనివాస్ మాట్లాడుతూ.. శ్రావణ మాసంలోని ప్రతి సోమవారం శివుని ఆరాధనకు ఎంతో విశిష్టమైనది. ఈ పవిత్ర రోజున శిలాలయాలను దర్శించుకోవడం, పరమశివునికి అభిషేకం చేసి భక్తిశ్రద్ధలతో పూజించడం మనసుకు ప్రశాంతతను, ఆధ్యాత్మిక శక్తిని అందిస్తుందని, శివాలయ దర్శనం కేవలం ఒక ఆచారం మాత్రమే కాదు... మనలోని ఆలోచనలను పవిత్రం చేసుకుని, ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయించే ఒక గొప్ప అవకాశం అని,శ్రావణ సోమవారం రోజున శివనామస్మరణతో మనసును నింపుకుని, ఆలయ దర్శనం చేసుకోవడం ఎంతో శుభప్రదమ్ అని అన్నారు. వీరితో పాటు.. దేవరకోట దేవస్థానము ఆలయ మాజీ చైర్మన్ అమెడ శ్రీధర్, ఆత్మ చైర్మన్ గంగా రెడ్డి, చేన్నారం పూర్ణెదర్, పడిగేల శివ కుమార్, ఎంబడి రాకేష్ డిసిసి సెక్రటరీ, ఆలయ అధ్యక్షులు శేఖర్, ఉప సర్పంచ్ కమలాకర్, మాజీ ఉపసర్పంచ్ రాజన్న, పల్లె మహేష్, కుబీర్ రమేష్, ప్రభాకర్, మరియు సాయి కిరణ్, ముత్యం, మాజీ సర్పంచ్ ఎగ్గమ్ గజ్జరం, శివాలయ చైర్మన్ సాంగి భోజన, పెద్దలు కంబోలి చిన్నన్న వార్డు మెంబర్స్ తుమ్మల రాజ్ కుమార్, పేదోళ్ల మహిపాల్, మరియు వడ్ల చంద్రయ్య, చింత గంగాధర్, కూసరాజేశ్వర్, నిమ్మల మహేష్, రోడ్డ ప్రవీణ్ కంబోలి సాయిబాబా నాలం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి

- కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 24, (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్‌కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా 5వేల విలువగల తెలుగు చూచిరాత

పెన్సిళ్లు మెడికల్ కిట్ల పంపిణీ చేసిన ఉపాధ్యాయుడు అంజయ్య





**ఖానాపూర్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విద్యాపరమైన ఆరోగ్యపరమైన అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాల తెలుగు స్కూల్ అసిస్టెంట్ వెన్నం అంజయ్య తన స్వంత ఖర్చుతో సమకూర్చిన, విద్యార్థులకు అవసరమైన తెలుగు చూచిరాత, పెన్సిల్లు, మెడికల్ కిట్లను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు 5 వేల విలువైన సామాగ్రిని ఉచితంగా సమకూర్చడం అభినందనీయమన్నారు. విద్యార్థులు తమ భాషా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి రోజు చూచిరాత రాయడం చాలా అవసరమని అన్నారు. చూచిరాత సాధన చేస్తే మంచి దస్తూరి పెరుగుతుందని, ఇది వారి విద్యాప్రమాణాలను పెంచుతుందని తెలిపారు. తరగతిలో విద్యార్థులకు మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచడంతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. తెలుగు ఉపాధ్యాయులు అంజయ్య చూపిన ఈ సామాజిక బాధ్యతను, చొరవను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ప్రజాజ్యోతి ఆర్సీ వార్తకు స్పందన.. రహదారి మరమ్మతులు షురూ







- బంబార ప్రధాన రహదారిపై గుంతల పూడ్చివేత.. బురద సమస్యపై అధికారుల దృష్టి
- ప్రజాజ్యోతి ఆర్సీ కథనంతో కదిలిన అధికారులు.. వాహనదారులకు కొంత ఊరట

**ఆసిఫాబాద్ ఆర్సీ, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం బంబార గ్రామపంచాయతీ పరిధిలో ప్రధాన రహదారిపై బురద, గుంతల కారణంగా ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రజాజ్యోతి దినపత్రికలో 'ప్రజాజ్యోతి ఆర్సీ' ట్యాగ్‌తో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. రహదారి దుస్థితిని వివరిస్తూ వచ్చిన కథనం అధికారుల దృష్టికి వెళ్లడంతో గ్రామపంచాయతీ యంత్రాంగం స్పందించి మరమ్మతు చర్యలకు శ్రీకారం చుట్టింది. వార్తను గుర్తించిన సర్పంచ్ బెండరే కృష్ణాజీ, పంచాయతీ కార్యదర్శి దుర్గం ధర్మయ్య తదితరులు రహదారి పరిస్థితిని పరిశీలించి గుంతలను పూడ్చే పనులు చేపట్టారు. రహదారిపై ఏర్పడిన గుంతల్లో అవసరమైన మెటీరియల్ వేసి సరిచేయడంతో ప్రస్తుతం వాహనాల రాకపోకలకు కొంతమేర ఇబ్బందులు తగ్గాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతల కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులు తగ్గడంతో స్థానికులు ఊరట వ్యక్తం చేస్తున్నారు.

**వర్షం వస్తే మళ్లీ అదే పరిస్థితి? :** అయితే బంబార ప్రధాన రహదారిపై నెలకొన్న సమస్య కేవలం గుంతలతోనే పరిమితం కాలేదని స్థానికులు చెబుతున్నారు. వర్షాలు కురిసిన సమయంలో రహదారిపై నీరు నిలవడం, మట్టి పేరుకుపోవడం, బురదగా మారడంతో ప్రయాణం మరింత ఇబ్బందికరంగా మారుతోందని పేర్కొంటున్నారు. గుంతలను పూడ్చినప్పటికీ నీటి నిల్వకు శాశ్వత పరిష్కారం చూపకపోతే మళ్లీ రహదారి దెబ్బతినే అవకాశం ఉందని అంటున్నారు. దీంతో రహదారిపై నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట కాలువలను శుభ్రం చేయాలని, రహదారి పక్కన పేరుకుపోయిన మట్టి, వ్యర్థాలను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. రహదారి నిర్మాణ నాణ్యతపై కూడా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**రాకపోకలకు కీలక మార్గం :** బంబార గ్రామపంచాయతీ పరిధిలోని ఈ ప్రధాన రహదారి స్థానిక ప్రజల రోజువారీ రాకపోకలకు కీలకంగా ఉంది. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కూలీలు, వ్యాపారులు, ద్విచక్ర వాహనదారులు నిత్యం ఈ మార్గాన్ని వినియోగిస్తుంటారు. రహదారి దెబ్బతినడంతో ప్రతి ఒక్కరూ ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో రాకపోకలు ఎక్కువగా ఉండటంతో గుంతల కారణంగా వాహనాలు నెమ్మదిగా వెళ్లాల్సి వస్తోంది. వర్షం సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని గ్రామస్థులు తెలిపారు. బురదలో వాహనాలు అదుపుతప్పే ప్రమాదం ఉండటంతో ద్విచక్ర వాహనదారులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.

**తాత్కాలిక చర్యతో పాటు శాశ్వత పరిష్కారం అవసరం :** ప్రస్తుతం అధికారులు స్పందించి గుంతలను పూడ్చడం అభినందనీయమేనని స్థానికులు అంటున్నారు. అయితే రహదారి సమస్య పూర్తిగా పరిష్కారం కావాలంటే తాత్కాలిక మరమ్మతులతో పాటు శాశ్వత చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. రహదారిని పూర్తిస్థాయిలో పరిశీలించి ఎక్కడెక్కడ గుంతలు ఏర్పడ్డాయి, ఎక్కడ నీరు నిలుస్తోంది, ఎక్కడ బురద పేరుకుపోతోందో గుర్తించి సమగ్రంగా మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రహదారిపై నీరు నిలిచే ప్రాంతాల్లో సరైన నీటి పారుదల మార్గాలను ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో సమస్య పునరావృతం కాకుండా ఉంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ప్రజాజ్యోతి వార్తకు గ్రామస్థుల కృతజ్ఞతలు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజాజ్యోతి దినపత్రిక చేస్తున్న కృషిని గ్రామస్థులు అభినందించారు. రహదారి సమస్యపై వార్త ప్రచురితమైన వెంటనే అధికారులు స్పందించి పనులు ప్రారంభించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారుల దృష్టికి వెళ్లక పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న పరిస్థితులు ఉంటాయని, వాటిని మీడియా వెలుగులోకి తీసుకురావడం ద్వారా అధికార యంత్రాంగం స్పందించే అవకాశం ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. బంబార రహదారి విషయం లోనూ ఇదే విధంగా స్పందన కనిపించిందని తెలిపారు.

**మిగిలిన పనులపైనా దృష్టి పెట్టాలి :** గుంతల పూడ్చివేతతో పాటు రహదారిపై పేరుకుపోయిన బురద, మట్టి తొలగింపు, నీటి పారుదల, రహదారి పక్క ప్రాంతాల శుభ్రత వంటి అంశాలపై కూడా అధికారులు దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో సమస్యను నిర్లక్ష్యం చేస్తే మరలా రహదారి దెబ్బతినే అవకాశం ఉందని అంటున్నారు. ప్రస్తుతం చేపట్టిన పనులు నాణ్యతతో జరిగేలా పర్యవేక్షణ చేయాలని, అవసరమైన చోట మరింత మెటీరియల్ వేసి రహదారిని బలోపేతం చేయాలని కోరుతున్నారు.

ప్రజల రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**వార్తకు స్పందన.. సమస్య పరిష్కారానికి ముందడుగు :** బంబార ప్రధాన రహదారిపై నెలకొన్న సమస్యపై ప్రజాజ్యోతి ఆర్సీ కథనం ప్రచురితమైన అనంతరం అధికారులు స్పందించడం, గుంతలను పూడ్చే పనులు చేపట్టడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకుంటే సమస్యలు పెద్దవిగా మారకముందే పరిష్కరించవచ్చని గ్రామస్థులు పేర్కొంటున్నారు. అధికారులు ప్రస్తుతం చేపట్టిన మరమ్మతులను మధ్యలో నిలిపివేయకుండా రహదారి పూర్తిస్థాయి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు. బంబార ప్రధాన రహదారి భవిష్యత్తులో మళ్లీ గుంతలు, బురదతో దర్శనమివ్వకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజా సమస్యపై



ప్రజాజ్యోతి

బంబార ప్రధాన రహదారికి 'డ్రెయిన్' దెబ్బ



వార్త.. అధికారుల స్పందన.. మరమ్మతులకు శ్రీకారం.. ప్రజాజ్యోతి ఆర్సీ వార్తతో బంబార ప్రధాన రహదారి సమస్య అధికారుల దృష్టికి వెళ్లి మరమ్మతులు ప్రారంభం కావడంతో స్థానికుల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది. ఇదే తరహాలో మండలంలోని ఇతర గ్రామాల్లోనూ ప్రజలు ఎదుర్కొంటున్న రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర సమస్యలపై అధికారులు దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

**రహదారి మరమ్మతులు :** ప్రారంభమైనందుకు సంతోషమే అయినా.. బురద, నీటి నిల్వ సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం చూపితేనే ఈ చర్యకు సార్థకత చేకూరుతుందని బంబార గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

## యువతలో సామాజిక బాధ్యత పెంపొందిస్తాం

- సేవా, సాంస్కృతిక కార్యక్రమాల విస్తరణకు ప్రాధాన్యం
- వనపర్తి పట్టణ హిందూ వాహిని నూతన కమిటీ ఎన్నిక

వనపర్తి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):
హిందూ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా స్పందిస్తూ, హిందువులకు అందుబాటులో ఉండేలా హిందూ వాహిని పనిచేస్తుందని హిందూ వాహిని విభాగ్ కన్వీనర్ అభిలాష్ హౌదేకార్ తెలిపారు. సోమవారం పట్టణ కేంద్రంలోని కేశవ స్మారక భవన్‌లో హిందూ వాహిని కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ కన్వీనర్‌గా జశ్వంత్, కో–కన్వీనర్లుగా నీలేష్, సంతోష్, చరణ్, యాదగిరి, కార్యవర్గ సభ్యులుగా అర్జున్, కార్తీక్,



దేవా, రాజదీప్, నిఖిలేష్, యువరాజ్, మణిదీప్, నవీన్, చరణ్, రాఘవేంద్ర, రాహుల్, వంశీ, ధీరజ్, జశ్వంత్, జయప్రకాష్, హర్దీప్, సాయినాథ్, భరత్ తదితరులను ఎంపిక చేశారు. తదనంతరం అభిలాష్ హౌదేకార్ మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ, సంస్కృతి–సంప్రదాయాల పరిరక్షణ, మహిళల రక్షణ, యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడం, సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడం వంటి అంశాలపై నూతన కమిటీ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. హిందూ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా స్పందిస్తూ, హిందువులకు అందుబాటులో ఉండేలా హిందూ వాహిని పనిచేస్తుందని తెలిపారు. పట్టణంలో సేవా కార్యక్రమాలతో పాటు యువతను చైతన్యపరిచే కార్యక్రమాలు, ధార్మిక, సాంస్కృతిక, అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. నూతన కమిటీ సభ్యులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని హిందూ సమాజం, హిందువుల ఐక్యత కోసం పనిచేస్తూ హిందూ వాహినిని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో పలువురు హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణికి గైర్హాజరైతే క్రమశిక్షణ చర్యలు

7 గురు అధికారులకు షోకాజ్ నోటీసులు.. ప్రజావాణిలో 89 ఫిర్యాదులు

మహబూబ్‌నగర్, ఆగస్టు 24( ప్రజా జ్యోతి బ్యూరో ):
ప్రజావాణి కార్యక్రమానికి ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరైన ఏడుగురు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. షోకాజ్ నోటీసుల అనంతరం కూడా ప్రజావాణికి గైర్హాజరైతే సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్



నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, రెవెన్యూ, పింఛన్లు, సంక్షేమ పథకాలు, ఉపాధి, రహదారులు, తాగునీరు, గృహ నిర్మాణం తదితర అంశాలపై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజావాణిలో మొత్తం 89 ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలను సత్వరం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయరాదని, పరిష్కరించిన వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని సూచించారు.


ప్రజావాణికి హాజరు తప్పనిసరి:
ప్రజావాణి అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి జిల్లా స్థాయిలో అత్యంత ముఖ్యమైన ప్రభుత్వ కార్యక్రమమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులు మినహా అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరు కావాలని స్పష్టం చేశారు. అధికారిక సెలవులో ఉన్నవారు లేదా ముందస్తుగా స్పష్టమైన అనుమతి పొందినవారికి మాత్రమే మినహాయింపు ఉంటుందని తెలిపారు. ఇకపై ముందస్తు అనుమతి లేకుండా ప్రజావాణికి గైర్హాజరయ్యే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఖుష్బూ గుప్తా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రాంరెడ్డి, జెడ్పీ సీఈఓ ఇన్‌చార్జి డీపీఓ వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రఫీ పోటీలో సత్తా చాటిన ఎస్‌వీ రమేష్

- మిస్ట్ (Mist) విభాగంలో ఎస్‌వీ రమేష్‌కు మూడో బహుమతి
- యూపీఏ ఫొటో కాంటెస్ట్‌లో వనపర్తి ఫొటో జర్నలిస్టు ప్రతిభ

వనపర్తి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):
ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన యూపీఏ ఫొటో కాంటెస్ట్–2026లో వనపర్తికి చెందిన ఫొటో జర్నలిస్టు ఎస్‌వీ రమేష్ ప్రతిభ చాటారు. లయన్స్ క్లబ్ విజయవాడ ఆటోనగర్ జెమ్స్ సహకారంతో నిర్వహించిన పోటీల్లో మిస్ట్ విభాగంలో మూడో బహుమతి సాధించారు.





విజయవాడలోని ఐలాపురం హోటల్‌లో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలో విజేతలకు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, శాలివాహన రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పేసపి ఈశ్వర్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, తెలంగాణ రాష్ట్ర ఫొటోగ్రఫీ అకాడమీ కార్యదర్శి వనమాలి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 140 మంది ఫొటోగ్రాఫర్లు పోటీల్లో పాల్గొన్నారు. అవార్డు ప్రదానోత్సవానికి సుమారు 200 మంది ఫొటోగ్రాఫర్లు హాజరయ్యారు. మిస్ట్ విభాగంలో మూడో బహుమతి సాధించిన ఎస్‌వీ రమేష్‌ను టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి జి. మధుగౌడ్, జిల్లా అధ్యక్షుడు డి. మాధవరావు, జిల్లా కార్యదర్శి బి. రాజు, జాతీయ కౌన్సిల్ సభ్యులు మల్యాల బాలస్వామి, ప్రశాంత్, రాష్ట్ర హౌస్ సైట్ కో–కన్వీనర్ శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి మన్యం, నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్, పట్టణ అధ్యక్షుడు తైలం అరుణ్‌రాజ్ తో పాటు పలువురు జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లు అభినందించారు.

# కర్నెతండా లిఫ్ట్.. రైతులకు జలకళ!

- రూ.87.53 కోట్లతో నిర్మాణం.. 4,235 ఎకరాలకు సాగునీరు
- వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో 18 తండాలకు ప్రయోజనం
- సంత్ సేవాలాల్ పేరుతో ప్రాజెక్టుకు నామకరణం: మంత్రి కోమటిరెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):
ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు అదనంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రూ.87.53 కోట్ల వ్యయంతో నిర్మించిన కర్నెతండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును సోమవారం రాష్ట్ర అబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మోటార్లు ఆన్ చేసి ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వనపర్తి జిల్లాలో 3,384 ఎకరాలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 851 ఎకరాలు కలిపి మొత్తం 4,235 ఎకరాలకు సాగునీరు అందనుంది. 18 తండాల పరిధిలోని రైతులకు ఈ పథకం ప్రయోజనం చేకూరనుంది. గిరిజనుల ఆకాంక్ష మేరకు ప్రాజెక్టుకు వారి ఇష్టదైవమైన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా పేరు మార్చేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని, రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, సుమారు రూ.36 వేల కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని చెప్పారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి: మంత్రి జూపల్లి కృష్ణారావు గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. ఏటా రూ.60 వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తున్నా ప్రజలకు అవసరమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజెక్టు కోసం 245 ఎకరాల భూసేకరణ: నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి కర్నెతండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.87.53 కోట్లు ఖర్చు చేశామని, 245 ఎకరాల భూసేకరణ చేపట్టామని తెలిపారు. గత పాలకులు పలు ప్రాజెక్టులు పూర్తి చేశామని చెప్పినా పెండింగ్‌లో ఉన్న పనులను ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేస్తోందన్నారు. మిగిలిన పనులను కూడా త్వరలో పూర్తి చేసి కర్నెతండా పరిధిలోని భూములను సస్యశ్యామలం చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, ఉద్యోగాల భర్తీ, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు వంటి కార్యక్రమాలను వివరించారు. ఈ ప్రాంతంలో మొబైల్ టవర్ ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెండింగ్ పనులు పూర్తి చేశాం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గత ప్రభుత్వ హయాంలో కర్నెతండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.87 కోట్లతో జీఓ తీసుకువచ్చినా సుమారు రూ.47 కోట్లు ఖర్చు చేసి పనులు మధ్యలోనే నిలిపివేశారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం పెండింగ్ పనులను చేపట్టి ఇప్పటివరకు సుమారు రూ.29 కోట్లు ఖర్చు చేసిందన్నారు. మరో రూ.11 కోట్లు భూసేకరణ, ఇతర పెండింగ్ పనులకు ఖర్చు చేసి ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తామని చెప్పారు. వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు సుమారు రూ.2,100 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం: ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మార్కండేయ ప్రాజెక్టుతో పాటు కర్నెతండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభించామని తెలిపారు. కర్నెతండా ప్రాజెక్టుకు సంత్ సేవాలాల్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా పేరు పెట్టేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అనంతరం వనపర్తి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి సర్జ్‌పూల్ వద్ద



నీటి ప్రవాహానికి పూజలు చేసి పూలు సమర్పించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎస్పీ సంగ్రామ్‌సింగ్ పాటిల్, మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ యార్డు చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి:జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్

గద్వాల ఆగస్టు 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఆర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ అధికారులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ,సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
జిల్లా అధికారులు మండల స్థాయిలోని ప్రజావాణి ఆర్జీలను వీలైనంత త్వరగా లక్ష్యాలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో,బాధ్యతాయుతంగా పనిచేసి




ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావుతో కలిసి ఆయన ప్రజల నుంచి మొత్తం 66 ఆర్జీలను స్వీకరించారు.ప్రజలు సమర్పించిన దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ప్రజావాణి ఆర్జీలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,మండల అధికారుల నుంచి ప్రతి వారం ఆర్జీల పరిష్కారంపై నివేదికలు తీసుకుని సమీక్షించాలని ఆదేశించారు.ఆర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, జిల్లాకు సంబంధించిన సెన్సస్ నివేదికలను సంబంధిత శాఖలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్దేశించిన ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఒక లబ్ధిదారునికి అదనపు కలెక్టర్ ట్రైసైకిల్‌ను అందజేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రాజ్‌కుమార్, మనోజ్‌కుమార్ రెడ్డి,ఏఓ మంజుల,వివిధ శాఖల జిల్లా అధికారులు,సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీఎండీడీకేవైతో వ్యవసాయ ఉత్పాదకత పెంపునకు కృషి చేయాలి:అదనపు కలెక్టర్ నర్సింగరావు

పంటల వైవిధ్యీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి

గద్వాల ఆగస్టు 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):
పీఎండీడీకేవై (ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన) అమలుతో వ్యవసాయ,అనుబంధ రంగాల్లో ఉత్పాదకతను పెంచే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు సూచించారు.పంటల వైవిధ్యీకరణపై ప్రత్యేక దృష్టి సారించి,రైతులకు ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.సోమవారం





హైదరాబాద్ నుంచి వ్యవసాయ,సహకార శాఖల కార్యదర్శి సురేంద్ర మోహన్ పీఎండీడీకేవై అమలులో భాగంగా ఎంపికైన జిల్లాల పనితీరు,సూచికల వారీగా పురోగతి,జాతీయ ర్యాంకులు,డేటా నమోదు,లక్ష్యాల ధ్రువీకరణ,చేపట్టాల్సిన కార్యాచరణపై సంబంధిత జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.జోగులాంబ గద్వాల,జనగామ,నాగర్‌కర్నూల్,నారాయణపేట జిల్లాల్లో పథకం అమలు తీరును సమీక్షించారు.త్వరలో నిర్వహించనున్న రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతస్థాయి సమీక్షకు అన్ని జిల్లాల అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని సూచించారు.ప్రస్తుతం పీఎండీడీకేవై జాతీయ ర్యాంకింగ్స్‌లో జోగులాంబ గద్వాల జిల్లా 27వ,స్థానంలో, నాగర్‌కర్నూల్ 58వ,జనగామ 65వ,నారాయణపేట 68వ,స్థానాల్లో ఉన్నట్లు సమావేశంలో వెల్లడించారు.ర్యాంకులు నెలనెలా మారే అవకాశం ఉన్నందున కేవలం ర్యాంకులపైనే ఆధారపడకుండా సూచికల వారీగా పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.ప్రతి జిల్లాలో ప్రధానంగా సాగు చేస్తున్న మూడు పంటలను గుర్తించి,వాటి ప్రస్తుత ఉత్పాదకత,లక్ష్య ఉత్పాదకత,దిగుబడి అంతరం,నాణ్యమైన విత్తనాల లభ్యత,మెరుగైన వంగడాల వినియోగం,నీటి నిర్వహణ, యాంత్రీకరణ, రైతులకు శిక్షణ తదితర అంశాలతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు.వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలతో సమన్వయం చేసుకుని పంటల వారీగా శాస్త్రీయ,సాంకేతిక కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు.సాగునీటి వసతులపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ప్రస్తుతం ఉన్న మౌలికవసతులు, సృష్టించిన సాగునీటి సామర్థ్యం,దాని వినియోగం,పెండింగ్ పనులు,మైక్రో ఇరిగేషన్, డ్రిప్,స్ప్రింక్లర్ అవసరాలు,అదనపు నిధుల అవసరాలను గుర్తించి తగిన ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.నిర్దేశిత 73 సూచికలను అధికారులు వ్యక్తిగతంగా సమీక్షించి,బలహీనంగా ఉన్న సూచికలను గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పీఎండీడీకేవై అమలులో సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని,రాష్ట్రస్థాయిలోని 11 శాఖల అధికారులను భవిష్యత్ సమీక్షల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు.జోగులాంబ గద్వాల జిల్లా నాలుగు జిల్లాల్లో ప్రస్తుతం ముందంజలో ఉన్నందున జిల్లాలో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను ఇతర జిల్లాలతో పంచుకోవాలని తెలిపారు. జనగామ, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాలు సూచికల వారీగా తమ లోపాలను గుర్తించి లక్షిత దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సమావేశంలో సూచించారు.అనంతరం గద్వాల ఐడీఓసీ నుంచి అదనపు కలెక్టర్ నర్సింగరావు సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.అనంతరం జిల్లా అధికారులకు పీఎండీడీకేవై అమలుపై తగిన సూచనలు, దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్‌కుమార్,జిల్లా వ్యవసాయశాఖ అధికారి వీరప్ప,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఆగస్టు 30న రెండు కేంద్రాల్లో 360 మంది అభ్యర్థులు.. ఎలక్ట్రానిక్ పరికరాలకు నో ఎంట్రీ
- పరీక్ష ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, ఆగస్టు 24 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్ పీజీ 2026 పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి లోపాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నీట్ పీజీ పరీక్ష ఏర్పాట్లపై పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ, పరీక్షా కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో భద్రత, విద్యుత్, ఇంటర్నెట్, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని రెండు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 360 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. ధర్మాపూర్‌లోని జయప్రకాశ్ నారాయణ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో 180 మంది, మహబూబ్‌నగర్ క్రిస్టియన్‌పల్లిలోని ఎం.ఎస్.ఏస్ ఇన్ఫోటెక్ సర్వీసెస్, ఫాతిమా విద్యాలయంలో మరో 180 మంది పరీక్ష రాయనున్నారు.

ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు:

కంప్యూటర్ ఆధారిత నీట్ పీజీ పరీక్ష ఒకే షిఫ్ట్‌లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతుందని అధికారులు తెలిపారు. అభ్యర్థుల రిపోర్టింగ్ ఉదయం 7 గంటల నుంచే ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, టాయిలెట్లు, విద్యుత్, ఇంటర్నెట్ తదితర మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు.

ఎలక్ట్రానిక్ పరికరాలకు నో ఎంట్రీ:

పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఇయర్‌ఫోన్‌లు/ఇయర్‌పీస్‌లు, బ్లూటూత్ పరికరాలు, స్పై కెమెరాలు, ఇతర ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ పరికరాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అభ్యర్థులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అవసరమైన చోట హ్యాండ్‌హెల్డ్ మెటల్ డిటెక్టర్లను వినియోగించాలని ఆదేశించారు. మహిళా అభ్యర్థుల తనిఖీలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు, ఆధార్, బయోమెట్రిక్ ధృవీకరణ తదితర నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.

రవాణా, భద్రతపై ప్రత్యేక దృష్టి:

పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకునేలా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్ వద్ద పోలీస్



బందోబస్తు ఏర్పాటు చేసి, అవసరమైన రవాణా సదుపాయాలు కల్పించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్, జనసమూహ నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

నోడల్, మానిటరింగ్ అధికారులు:

పరీక్షల నిర్వహణకు స్థానిక సంస్థల అధికారి నోడల్ అధికారిగా వ్యవహరించనుండగా, ఆర్‌డీఓ మానిటరింగ్ అధికారిగా వ్యవహరించనున్నారు. రెండు పరీక్షా కేంద్రాలకు తహసీల్దార్ స్థాయి అధికారులను మానిటరింగ్ అధికారులుగా నియమించి, పరీక్షా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ఎస్ఈ, ఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డీఎంహెచ్‌ఓకు సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్‌ను ఆదేశించారు.పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, నీట్ పీజీ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా, పకడ్బందీగా విజయవంతం చేయాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ. నిర్మల, డీఎస్పీ (ఎస్‌బీ) రమణారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఏ. రామానుజులరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## దుంపల స్వరూప కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం నూనె క్యాన్ పంపిణీ చేసిన ఎస్సార్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి ఆగస్టు 24 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరాపురం గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు దుంపల స్వరూప ఇటీవల అనారోగ్యంతో మరణించగా, రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ తరపున 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఐత రామ్ చందర్, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి స్థానిక నాయకులు అయిన మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య జగన్, మాజీ సర్పంచ్ చెడుపాక కుమార్ కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి మేకల మహేష్, వార్డ్ నెంబర్ లు నాకీర్త అశోక్, పెండోట శివ, పార్టీ ముఖ్య నాయకులు తాళ్లపెల్లి సాయులు, సింగారపు శ్రీను, వీరాస్వామి, రామనర్సయ్య, యాకయ్య, పంగ రవి, కైతోజు సాంబయ్య, మల్లేష్, ఆనంద్, ప్రసాద్, ప్రశాంత్, అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నేతలు రాజకీయ డ్రామాలు మానుకోవాలి : నడిగోటి నరేష్



**భీమదేవరపల్లి ఆగస్టు 24 ప్రజాజ్యోతి :** మండలంలోని కొత్తకొండను మండలంగా ఏర్పాటు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారని కాంగ్రెస్ నాయకుడు నడిగోటి నరేష్ అన్నారు. ఆ హామీ అమలుపై మంత్రి సానుకూలంగానే ఉన్నారని, పరిపాలనా ప్రక్రియలో జరుగుతున్న ఆలస్యాన్ని పట్టుకుని బీజేపీ నాయకులు రాజకీయ విమర్శలు చేయడం సరికాదని మండిపడ్డారు. బీజేపీ నేతలు చిన్నచిన్న అంశాలపై విమర్శలు చేయడం మానుకుని, కేంద్రంలో అధికారంలో ఉన్న తమ ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన హామీల అమలుపై ముందుగా ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, తెలంగాణ గిరిజన యూనివర్సిటీ, నిజామాబాద్ పసుపు బోర్డు, ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ వంటి హామీల పరిస్థితిపై తెలంగాణ ప్రజలకు బీజేపీ నేతలు స్పష్టమైన లెక్క చెప్పాలని ప్రశ్నించారు. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కేంద్ర హామీలను పట్టించుకోకుండా, కొత్తకొండ మండల ఏర్పాటు ప్రక్రియలో జరిగిన కొంత ఆలస్యాన్ని రాజకీయంగా విమర్శించడం హాస్యాస్పదమన్నారు. కొత్తకొండ మండల ఏర్పాటు ప్రజల చిరకాల ఆకాంక్ష అని, రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేయకుండా అన్ని పార్టీలు కలిసి మండల ఏర్పాటు కోసం కృషి చేయాలని సూచించారు. “విమర్శలు చేయడం చాలా సులభం.. కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం ముఖ్యం. బీజేపీ నాయకులు ముందుగా తమ పార్టీ తెలంగాణకు ఇచ్చిన హామీల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలి” అని నడిగోటి నరేష్ ఘాటుగా అన్నారు.

## కాటారంలో భారీ వర్షం.. జనజీవనం అస్తవ్యస్తం



**కాటారం, ఆగస్టు 24, ప్రజా జ్యోతి:** మండలంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకు భారీ వర్షం కురుస్తుంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. వాగులు, వంకలు పొంగిపొర్లడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షం కారణంగా ప్రజలు అత్యవసర పనులు మినహా బయటకు వెళ్లకుండా ఇళ్లకే పరిమితమయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులపై నీరు ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాగులు, వంకలు దాటే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని అధికారులు తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, కాలువలు, చెరువుల వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

## మండల స్థాయి ప్రజావాణికి 8 దరఖాస్తులు



**కాటారం, ఆగస్టు 24, ప్రజా జ్యోతి:** కాటారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో బాబు, తహసీల్దార్ నాగరాజుతో పాటు మండల స్థాయి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ప్రజావాణిలో మొత్తం 8 మంది తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 7 దరఖాస్తులు, సీడీపీఓ కార్యాలయానికి సంబంధించి 1 దరఖాస్తు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఆయా సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు పంపించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యం..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24 ప్రజాజ్యోతి :** ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్తో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, భువనగిరి సర్-1 కోఆర్డినేటర్ ఇ.వి. శ్రీనివాస్‌రావు వన్ టు వన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్-1 కార్యక్రమం అమలు, క్షేత్రస్థాయి పరిస్థితులు, కార్యకర్తల సమన్వయం, ప్రజల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌తో పాటు పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు. కార్యకర్తల భాగస్వామ్యంతో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్ఠం చేసే ప్రజలకు చేరువయ్యేలా సమిష్టిగా పనిచేయాలని నిర్ణయించారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి - రాయపర్తిలో ఆహార భద్రత - స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**







**రాయపర్తి ఆగస్టు 24 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఆహార భద్రత స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని అర్హులైన ప్రతి కుటుంబానికి ఆహార భద్రత స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తోందని తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు పారదర్శకంగా నిత్యావసర సరుకులు అందడంతో పాటు ప్రభుత్వ సేవలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచ్ చెవ్వు కాశీనాథం, గోవర్ధన్ రెడ్డి,మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో పాక శ్రీనివాస్, ఆర్ ఐ చంద్రమోహన్ వివిధ శాఖల అధికారులు ,సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం అందించాలి







**జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు అందించిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం అందించాలని ములుగు జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవ రావు అన్నారు. సోమవారం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసి)లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు,జిల్లా అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జీ,ఎ.సంపత్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 44 దరఖాస్తులు రాగా వాటిలో భూమికి సంబంధించినవి 15, ఇందిరమ్మ ఇండ్లకు 4, పెన్షన్లకు 7, ఇతర శాఖలకు సంబంధించినవి 18 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించినట్లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని, ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ. రవి కుమార్, ఆర్డీఓ కృష్ణ వేణి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలపై బీజేపీ పోరుబాట

**- హడావుడిగా ఆసుపత్రి ప్రారంభం..**

**- తెరుచుకోని హాస్పిటల్**

**- డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావు**



**పరకాల, ఆగస్టు 24, (ప్రజా జ్యోతి):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) రెండో దశలో భాగంగా పరకాల పట్టణ బీజేపీ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గ స్థాయి కార్యశాల నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావు, ఎస్ఐఆర్ హనుమకొండ జిల్లా ప్రముఖ్ రావు అమరేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు సిరంగి సంతోష్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాళీప్రసాద్‌రావు మాట్లాడుతూ పరకాల ప్రభుత్వ ఆసుపత్రిని హడావుడిగా ప్రారంభించి ప్రజలను మభ్యపెట్టారని ఆరోపించారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన ఆసుపత్రి ప్రస్తుతం మూతపడే పరిస్థితికి చేరిందని విమర్శించారు. ఆసుపత్రి పరిస్థితిపై ప్రభుత్వం వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై బీజేపీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో పాలన సాగిస్తోందని విమర్శించిన ఆయన.. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పరకాల నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఫీజు బకాయిలపై బీజేపీ పోరుబాట : విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షకు పరకాల బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పెండింగ్ నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్.పి.జయంతిలాల్, దేవునూరి మేఘనాథ్, కౌన్సిలర్లు బెజ్జంకి పూర్ణచారి, ఆకుల లావణ్య శ్రీధర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ యూనివర్సిటీలో ఘనంగా

# ‘ఒగ్గు కథ యూనివర్స్ 2025 ఆనర్స్’

**ఒగ్గు కథ కళాకారుడు మద్దూరి చంద్రశేఖర్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు**



**సంగెం,ఆగస్టు24(ప్రజాజ్యోతి) :** తెలంగాణ జానపద కళా వారసత్వంలో విశిష్ట స్థానాన్ని కలిగిన ఒగ్గు కథ కళారూపానికి, కళాకారులకు గౌరవం నిమిత్తం హైదరాబాద్ యూనివర్సిటీలో “ఒగ్గు కథ యూనివర్స్ 2025 ఆనర్స్” కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా ఎంపికైన సంగెం మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ ఒగ్గు కథ కళాకారుడు మద్దూరి చంద్రశేఖర్ విశిష్ట సేవలకు గుర్తుగా రాష్ట్ర స్థాయి పురస్కారం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా డాక్టర్ కుమారస్వామి జి. బృందం ఒగ్గు కథపై రూపొందించిన తొలి డాక్యుమెంటరీ చిత్రం “గాడ్స్ ఇన్ ది వాయిస్”ను ప్రదర్శించారు. సెలెక్షన్ కమిటీ హెడ్ సింగారపు రాజ్ కుమార్ మాట్లాడుతూ, ఈ గుర్తింపు కళాకారుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి కళకు విస్తృత ప్రాచుర్యం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు ‘బలగం’ సుధాకర్ రెడ్డి, డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకట రమణ, జ్యోతి రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి రెడ్డి దుడిపాల, శ్రీకో ప్రాజెక్ట్ చైర్మన్ మెదినేని శ్రీనివాసరావు, జీ ఇన్‌స్టిట్యూట్ హెడ్ డాక్టర్ కుమారస్వామి జి., ప్రొఫెసర్లు జోలీ పుతుశ్శేరి, డాక్టర్ రావుల కృష్ణ, స్టూడెంట్ యూనియన్ ప్రెసిడెంట్ శివ పాలెపు, టీవీ నటుడు విజయ్ యాదవ్, రచయిత ప్రవీణ్ మాచవరం తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని గ్రామాలలో వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 24 ప్రజాశక్తి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో పలు గ్రామాల లోని పలువురు బాధితులను, మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా రాయపర్తి టౌన్ మండల యువజన నాయకుడు చెగొండ సాయి ఇటీవల బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా శివరాపురం గ్రామ ఉప సర్పంచ్ భూక్యా లచ్చు తండ్రి భూక్యా వర్షం ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే కాట్రపల్లి గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు రావాల సోమయ్య మరణించడంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర విక్రమ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, ఎండి నయీం , ముద్రబోయిన వెంకన్న, గోవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్నారు.

## రాయపర్తి పీహెచ్‌సీని ఆకస్మికంగా సందర్శించిన యం ఎల్ ఏ

**- ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు మందులు అందించాలి**

**- యం ఎల్ ఏ. యశస్విని రెడ్డి**



**రాయపర్తి ఆగస్టు 24 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) ని సోమవారం పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించి, రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు, అవసరమైన మందులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగే విధంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, పరిశుభ్రత, సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డిజిటల్ సేవలను వినియోగించుకోవాలి

**కాటారం డివిజన్ డీఈ నాగరాజు**




**కాటారం, ఆగస్టు 24, ప్రజాజ్యోతి:** విద్యుత్ వినియోగదారులు డిజిటల్ సేవలను వినియోగించుకోవాలని విద్యుత్ శాఖ కాటారం డివిజన్ డివిజనల్ ఇంజినీర్(డీఈ)నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులకు మరింత చేరువగా టీజీ ఎన్పీడీసీఎల్ ఏఐ వాట్సాప్ చాట్ బాట్ ద్వారా 24 గంటల పాటు ఫిర్యాదులపై వేగవంతమైన స్పందనను అందిస్తుందని తెలిపారు. 8712481489 గల వాట్సాప్ నంబర్ ను వినియోగదారులు సేవ్ చేసుకొని వాట్సాప్‌లో హాయ్ అని మెసేజ్ పంపడం ద్వారా అందుబాటులో ఉన్న వివిధ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. బిల్లింగ్, కొత్త విద్యుత్ సర్వీస్ కనెక్షన్, సోలార్ కు సంబంధించిన సమాచార సేవలను సులభంగా పొందవచ్చని వివరించారు. అలాగే వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీఈ నాగరాజు సూచించారు. వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు, సర్వీస్ వైర్లు వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ముట్టుకోవద్దని హెచ్చరించారు. విద్యుత్ స్తంభాల సమీపంలో నీరు నిలిచినప్పుడు అక్కడికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## ఎస్పీకి,అదనపు కలెక్టర్‌కు మహా ధర్నా నోటీస్ అందజేసిన ఎంప్లాయిస్ జేఏసీ



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ & టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మహేందర్ జీ, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ను కలిసి ఈనెల 27న జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న మహా ధర్నా నోటీస్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉద్యోగుల దీర్ఘ కాలికంగా పెండింగ్ లో ఉన్న పీఆర్సీ అమలు, పెండింగ్ లో ఉన్న 6 డీఏల విడుదల,సీపీఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల మంజూరు, హెల్త్ కార్డులు అమలు వంటి తదితర వాటిపై ఆగస్టు 27 న ములుగు జిల్లా కలెక్టరేట్ ముందు చేయబోయే మహా ధర్నా నోటీస్ అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్ టియు జిల్లాధ్యక్షుడు వి.యాకుబ్ రెడ్డి,తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి కందుల జీవన్ కుమార్,టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి మేడి చైతన్య,రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.రాముర్తి, శ్యామల్ నాయక్,ప్రభాకర్ రావు,జేఏసీ సభ్యులు ప్రకాష్ రెడ్డి,అప్పల నాయుడు,రిటైర్డ్ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ సారయ్య,ధర్మానాయక్, గెజిటెడ్ అధికారుల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు డాక్టర్ కొమురయ్య,సిద్ధార్థ రెడ్డి,ప్రేమలత,పిట్టల రవి, కుమారస్వామి,ఎండి రఫీక్, చంద్రశేఖర్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## 26 న తిరుమల గిరి లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్



తుంగతుర్తి(తిరుమలగిరి),ఆగస్టు 23,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి నియోజక వర్గ ప్రజలకోసం ఈ నెల 26న న తిరుమల గిరి లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు కృష్ణవేణి ఫౌండేషన్ చైర్మన్,తెలంగాణ రక్షణ సేన నియోజక వర్గ ఇంచార్జి సూరారపు కృష్ణవేణి సోమవారం ఒక పట్టణంలో తెలిపారు.సింధు హాస్పిటల్ హైటెక్ సిటీ వారి ఆధ్వర్యం లో,కృష్ణవేణి ఫౌండేషన్,శంకరయ్య విజ్ఞాన కేంద్రం తో కలిసి చేస్తున్న హెల్త్ క్యాంప్ లో ప్రముఖ వైద్యుల బృందం క్యాన్సర్, కార్డియాక్, గైనిక్ తదితర సమస్యలతో పాటు వివిధ రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని అన్నారు. తిరుమల గిరి పట్టణం లోని ఫాతిమా స్కూల్ లో జరిగే హెల్త్ క్యాంప్ నియోజక వర్గం లో ప్రజలందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా బోనాల వేడుకలు

గరిడేపల్లి,ఆగస్టు 24(ప్రజా జ్యోతి): మండలంలోని కల్మలచెరువు గ్రామంలోని నాలెడ్జ్ స్కూల్లో సోమవారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే లా నిర్వహించిన ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో,ఆధ్యాత్మిక వాతావరణంలో



కొనసాగాయి.పాఠశాల కరెస్పాండెంట్ బొల్లగాని నారాయణమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు తెలంగాణ సంస్కృతి,సంప్రదా యాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో బోనాల వేడుకలు నిర్వహించి నట్లు తెలిపారు.విద్యార్థులు అమ్మవారి, పోతరాజుల వేషధారణలతో ఆకట్టుకు న్నారు.విద్యార్థినులు సంప్రదాయ దుస్తు లు ధరించి బోనాలను శిరస్సుపై ఎత్తుకు ని ఊరేగింపుగా పాల్గొన్నారు.డప్పు మేళాలు,కోలాటాలు,నృత్య ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వాతి,కళ్యాణి, సంధ్య,అలేఖ్య,బోధనేతర సిబ్బంది నాగయ్య,మట్టమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి వార్డులో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

### సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

### రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,పటేల్ రమేష్ రెడ్డి,మొరిశెట్టి నివేదిత లక్షాది

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాజ్యోతి): సూర్యాపేట పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.సూర్యాపేట పట్టణంలోని 29వ వార్డు కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్ గౌడ్ పరిధిలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు



పనులకు సోమవారం వారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రజలకు మెరుగైన రహదారులు,పారిశుధ్యం,డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మున్సిపాలిటీ పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.డి. షఫీ ఉల్లా,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్,మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,రాష్ట్ర,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి: ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్ పల్లి ఆగస్టు 24 ప్రజా జ్యోతి





నార్కట్‌పల్లి మండలం తొండ్లాయి, నెమ్మాని గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత పారదర్శకంగా, సులభంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు నిత్యావసర సరుకులతో పాటు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సులభంగా అందనున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది ఆర్థిక క్రమశిక్షణతో ఉండాలి

- బెట్టింగ్‌లు,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాజ్యోతి): పోలీసు సిబ్బంది స్వీయ నియంత్రణ, ఆర్థిక క్రమశిక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అధికారులు సమావేశానికి హాజరై క్రమశిక్షణతో కూడిన ఆర్థిక నిర్వహణపై సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు యూనిఫాంకు సమాజంలో ఎంతో గౌరవం ఉందని, కఠినమైన శిక్షణ పొందిన పోలీసులు తమ ప్రవర్తనతో ఇతరులకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. అధిక లాభాల ఆశతో భద్రత లేని పథకాలు, అనధికారిక సంస్థల్లో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని వహించాలని,ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించాలని ఎస్పీ సూచించారు.చట్టాన్ని పరిరక్షించే పోలీసు సిబ్బంది ఎలాంటి తప్పులు, నేరాలకు పాల్పడకుండా నిబద్ధతతో విధులు నిర్వహించాలని అన్నారు.వ్యక్తిగతంగా లేదా వృత్తిపరంగా ఏవైనా సమస్యలు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి నిర్భయంగా తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం శాఖ తరపున






సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ సూచించారు.సమాజ భద్రతతో పాటు పౌరుల రక్షణ కోసం నిరంతరం విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులు,సిబ్బందితో ఎస్పీ నరసింహ ప్రత్యేక సంక్షేమ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిబ్బందికి వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ, కుటుంబ ఆర్థిక భద్రత, ఆరోగ్యం,స్వీయ నియంత్రణ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచించారు.బెట్టింగ్‌లు, చెడు అలవాట్లు, సోషల్ మీడియా వ్యసనాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు.అనవసర విలాసాల కోసం అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దని, సిబ్బంది దీర్ఘకాలిక ప్రయోజనాలు, కుటుంబ ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆర్థిక ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. పిల్లలకు ఉన్నత విద్య అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.నిరంతరం ఒత్తిడితో కూడిన విధుల్లో ఉండే పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ నిరంతరం కృషి చేస్తామని ఎస్పీ నరసింహ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ రవి, అడ్మిన్ అధికారి మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నారాయణరాజు, ప్రవీణ్ కుమార్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూర్యాపేట రీజినల్ చీఫ్ మేనేజర్ అరుంధతి, ఫైనాన్షియల్ అసిస్టెంట్ మేనేజర్ రామిరెడ్డితో పాటు జిల్లాలోని పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ

మిర్యాలగూడ, ఆగస్టు 24,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణం లోని కోర్టు ప్రాంగణంలో సోమవారం బార్ అసోసియేషన్ఆధ్వర్యం లో న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు.బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు గౌరు వెంకటేశ్వర్లు న్యాయవాదులకు హెల్త్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి న్యాయవాది హెల్త్ కార్డును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పిస్తూ,వారి ఆరోగ్య భద్రతకు రక్షణగా నిలుస్తున్నారని తెలిపారు. అదే విధంగా 2026–27 సంవత్సరానికి కూడా హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కొనసాగిం చారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హెల్త్ కార్డులను న్యాయవాదులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. హెల్త్ కార్డుల ద్వారా అనారోగ్యం లేదా అత్యవసర వైద్య పరిస్థితులు ఎదురైన సమయంలో న్యాయవాదులు ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా, అర్హత మేరకు మెరుగైన వైద్య సదుపాయాలను పొందే అవకాశం ఉంటుందనివివరించారు.ఈ



కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ లింగంపల్లి అంజయ్య తొలి హెల్త్ కార్డును అందుకొని ఆనందం వ్యక్తం చేశారు. హెల్త్ కార్డుల ద్వారా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో కూడా వైద్య సేవలు పొందే అవకాశం ఉండటం న్యాయవా దులకు ఎంతో ఉపయోగకరమని పలువురు న్యాయ వాదులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఈసరం కరుణాకర్,ప్రధాన కార్యదర్శి జంగిలి ఎల్లయ్య,జాయింట్ సెక్రటరీ రాయారపు భాస్కర్,కోశాధికారి రెడ్డిపల్లి సైదులు, కేంద్ర ప్రభుత్వన్యాయవాదులుమట్టయ్యదు పాటి,గూడూరు శ్రీనివాస్, ధనావత్ రాజశేఖర్, డి. బాలునాయక్, మస్తాన్ అలీ,ఎం.డి.ఇక్బాల్, పేయ్యల ప్రసాద్, విగ్రహాల సుధాకర్, కొంక వెంకన్న తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీయం

### వార్డు ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాజ్యోతి): ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు అభినందనీ శిబిరంలో నిర్వహిస్తున్న నేత్ర పరీక్షలను పరిశీలించి,వైద్య సిబ్బందితో మాట్లాడారు.అనంతరం వారు మాట్లాడుతూ కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఉచిత తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకుని, సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సలహాలు తీసుకోవాలని తెలిపారు.ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావ





యమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.సూర్యాపేట పట్టణంలోని 29వ వార్డులో కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సమాజ సేవా దృక్పథంతో శిబిరాన్ని ఏర్పాటు చేసిన కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్‌ను, వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు.కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు నేత్ర పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ముఖ్యంగా 40 సంవత్సరాలు పైబడిన వారు క్రమం దంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.డి. షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి చికిత్స పొందిన వారికి ఉచిత కంటి అద్దాల పంపిణీ

నకిరేకల్, ఆగస్టు 24: ప్రజా జ్యోతి ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో చికిత్స పొందిన పలువురు లబ్దిదారులకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఉద్దీపన ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి పరీక్షల నుంచి ఆపరేషన్ల వరకు, అనంతరం అవసరమైన కంటి అద్దాలను సైతం ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సేవలను నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కంటి అద్దాలు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే వేముల వీరేశానికి, ఉద్దీపన ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది ప్రింట్ మీడియా కాలమ్‌కు సరిపోయేలా కుదించి



## ప్రతి వార్డు అభివృద్ధే మా లక్ష్యం

### 34వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన


సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాజ్యోతి): సూర్యాపేట పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్,మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.సూర్యాపేట పట్టణంలోని 34వ వార్డులో కౌన్సిలర్ తహెర్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు



సోమవారం వారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ,అవసరమైన అభివృద్ధి పనులను నిరంతరం చేపడుతున్నామని తెలిపారు.ప్రజలకు మెరుగైన రహదారులు,డ్రైనేజీ,తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.పట్టణ అభివృద్ధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని,రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.డి. షఫీ ఉల్లా,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిప్పలపల్లిలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్ పల్లి :ఆగస్టు 24(ప్రజా జ్యోతి) నకిరేకల్ నియోజవర్గం నార్కెట్‌పల్లి మండలం చిప్పలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, మహిళా సమాఖ్య సంఘం భవనం, ఓపెన్ జిమ్‌ను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు



మహిళా సాధికారతకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాజ్యోతి): సూర్యాపేట పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్,మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.సూర్యాపేట పట్టణంలోని 2వ



వార్డు కౌన్సిలర్ సయ్యద్ తన్వీర్ హుస్సేన్ పరిధిలోని కుడకుడ ఎస్సీ కాలనీలో నూతనంగా చేపట్టనున్న తాగునీటి పైప్‌లైన్ పనులకు సోమవారం వారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు తాగునీరు, రహదారులు,డ్రైనేజీ తదితర మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు.ప్రతి వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తామని అన్నారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్,మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,రాష్ట్ర,జిల్లా,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిట్టల సైదమ్మ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

నార్కట్ పల్లి, ఆగస్టు 24 ( ప్రజా జ్యోతి): ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలబడ్డారు పదవ తరగతి విద్యార్థులు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం లోని చెరువుగట్టు ఆవాస గ్రామం గుమ్మల్ల బావి గ్రామానికి చెందిన పిట్టల సైదమ్మ పరిస్థితిని గుర్తించి టెన్త్ క్లాస్ విద్యార్థులు మాజీ సర్పంచ్ మల్లా బాలకృష్ణ ఆధ్వర్యంలో వారి కుటుంబ




సభ్యులకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసోజు కోటి, కత్తుల దాసు, చెరుకు నాగరాజు, నల్ల సర్దార్, మందుల రాములు, ఉప్పల బాలకృష్ణారెడ్డి, కుంభ మధుసూదన్ రెడ్డి, పులి పెల్లి మధుసూదన్ రెడ్డి, పులి పెల్లి శంకర్ రెడ్డి, చీర లింగస్వామి, వారాల సతీష్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదిక

☆ ఏర్గట్లలో రెండు ఫిర్యాదుల స్వీకరణ

ప్రజాజ్యోతి, ఏర్గట్ల: మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి రెండు ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. ఫిర్యాదులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను



ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో, మండల వైద్యాధికారి డాక్టర్ రక్షిత తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రం ముప్కాల్‌లో రోడ్ల దుస్థితి

ముప్కాల్,(ప్రజాజోతి),ఆగస్టు 24 ముప్కాల్ మండల కేంద్రంలో రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. కురిసిన చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ బురదమయంగా మారి చెరువులను తలపిస్తున్నాయి. గుంతల నిండా







మురుగు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో భారీ గుంతలు ఏర్పడ్డాయి. వర్షపు నీరు ఆ గుంతల్లో నిలిచి రోడ్డు ఎక్కడో, గుంత ఎక్కడో తెలియని పరిస్థితి నెలకొంది. ద్విచక్ర వాహనదారులు జారిపడి గాయాలపాలవుతున్నారు. కార్లు, ఆటోలు సైతం వెళ్లలేని దుస్థితి ఉంది. పాఠశాలకు వెళ్లే చిన్నారులు, వృద్ధులు బురదలో నడవలేక నరకయాతన పడుతున్నారు. రోడ్లపై ఏర్పడిన బురద వల్ల దోమలు పెరిగి రోగాలు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సభలో ఇప్పటికే పనిమార్లు రోడ్లపై కంప్లీట్ ఇచ్చిన సమస్య అలాగే ఉందని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ముప్కాల్ మండల కేంద్రంలోని రోడ్లకు మరమ్మతులు చేపట్టి, సీసీ రోడ్లు వేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# దామరంచలో బీర్కూర్ మండల సర్పంచుల సమావేశం

బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 24: దామరంచ గ్రామంలో బీర్కూర్ మండల సర్పంచుల సమావేశం నిర్వహించారు. దామరంచ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఆదం పటేల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి బీర్కూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, బీర్కూర్ సర్పంచ్ అరిగే ధర్మతేజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో ఫోరం ఉపాధ్యక్షుడు రెంజర్ల అనిల్ కుమార్, కార్యదర్శి అన్నారం గైనీ కవిత, చించెల్లి సర్పంచ్ శ్రీనివాస్, మల్లాపూర్ సర్పంచ్ రమేష్, సాంబాపూర్ సర్పంచ్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు. భైరాపూర్ సర్పంచ్ సుధారాణి అందుబాటులో లేకపోవడంతో సమావేశానికి హాజరు కాలేకపోయారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరిగే ధర్మతేజ మాట్లాడుతూ.. బీర్కూర్ మండలంలో మొత్తం 13 మంది సర్పంచులు ఉండగా, ప్రస్తుతం తమ వెంట ఏడుగురు సర్పంచులు ఉన్నారని తెలిపారు. సర్పంచుల ఫోరం ఎన్నికలు అధికారికంగా జరిగాయని, ఎవరైనా సన్మానాలు చేసుకోవడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. గ్రామాల్లో



ప్రజా సమస్యల పరిష్కారానికి సర్పంచులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజల తరఫున ముందుండి సమస్యల పరిష్కారం కోసం పోరాడతామని తెలిపారు. మండలంలోని సర్పంచులంతా ఐక్యంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా సర్పంచులంతా సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించినట్లు ధర్మతేజ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాలుగోన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజా జ్యోతి) 65 ఫిర్యాదులు స్వీకరించిన అదనపు కలెక్టర్ విక్టర్ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 65 ఫిర్యాదులు అందాయి.ప్రజలు తమ సమస్యలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల



అధికారులకు వాటిని పంపించి నిబంధనల ప్రకారం పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, అర్హత ఉన్న సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, భూ సంబంధిత సమస్యలు తదితర అంశాలపై అవసరమైన సహకారం అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి, సీఈఓ చందర్, డిఆర్ఓ పాండు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీరు లీకేజీ చూసి చూడనట్లు ఎవరిస్తూన అధికారులు..?



డోంగ్లి ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని లింబూర్ గ్రామంలో పలు వార్డులో మిషన్ భగీరథ పైప్లాన్ నుంచి తాగునీరు లీకవుతూ వృథాగా పోతున్నాయి. ఇంత జరుగుతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 2 నెలల నుంచి ఈ పరిస్థితి ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. నీరు నిల్వ ఉండటంతో దోమలు పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మిషన్ భగీరథ అధికారులు వెంటనే స్పందించి లీకేజీని గుర్తించి మరమ్మతులు చేపట్టి తాగునీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మైనారిటీ సంక్షేమ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు



డోంగ్లి ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) జుక్కల్ శాసన సభ్యుడు తోట లక్ష్మి కాంతారావు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. సోమవారం రోజున తెలంగాణ శాసన సభ స్పీకర్, గడ్డం ప్రసాద్, శాసన సభమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. మైనారిటీ సంక్షేమ కమిటీ చైర్మన్ తోట లక్ష్మి కాంతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం, హక్కు, పరిరక్షణ తో పాటు వారి సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మైనారిటీ వర్గాలకు ప్రభుత్వం ద్వారా అందె సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందె విధంగా కృషి చేస్తానని తెలిపారు.



## విద్యార్థి మృతి ఘటనపై హాస్టల్ ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

☆ బీఎస్పీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారం

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 24: జూకల్ శివారులోని మహాత్మా జ్యోతిరావు పూలే హాస్టల్‌లో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థి మృతి చెందడం తీవ్ర విషాదకరమని బీఎస్పీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారం ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హాస్టల్ ముందు నిరసన తెలుపుతూ, విద్యార్థి మృతి ఘటనపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ చేపట్టి, బాధ్యులైన హాస్టల్ ప్రిన్సిపాల్‌తో పాటు సంబంధిత సిబ్బందిని వెంటనే





సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించి, న్యాయం చేయాలని కోరారు. అధికారులు ప్రభుత్వ హాస్టళ్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు. అన్ని ప్రభుత్వ హాస్టళ్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, విద్యార్థుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల నాయకులను హాస్టళ్లలోకి అనుమతించకపోవడం వల్ల అక్కడి పరిస్థితులపై పర్యవేక్షణ లోపించి నిర్లక్ష్యం పెరుగుతోందని ఆరోపించారు. విద్యార్థుల భద్రత, సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. తమ డిమాండ్లను ప్రభుత్వం, అధికారులు వెంటనే నెరవేర్చకపోతే బీఎస్పీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నారాయణఖేడ్ ఉపాధ్యక్షులు కాశయ్య, సెక్రటరీ సాయిలు, నిజాంపేట్ మండల అధ్యక్షులు యోహాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో విషాదం: కన్నవారిని పొట్టనబెట్టుకున్న కేసులో జైలుకు వెళ్లిన యువతి ఆత్మహత్య

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :సంగారెడ్డిలో సంచలన ఘటన చోటుచేసుకుంది. గత జనవరిలో తల్లిదండ్రులను హత్య చేసి జైలుకు వెళ్లిన యువతి.. తాజాగా ఆత్మహత్య చేసుకుంది. జైలు నుంచి బెయిల్ పై బయటకు వచ్చిన కొద్ది రోజులకే బలవన్మరణానికి పాల్పడటం కలకలం రేపుతోంది.సంగారెడ్డిలో నర్సుగా పని చేసిన సురేఖ (25) ప్రియుడితో పెళ్లికి తల్లిదండ్రులు నిరాకరించారనే కోపంతో... ఈ ఏడాది జనవరిలో తండ్రి దశరథ్, తల్లి లక్ష్మి లను మత్తు ఇంజక్షన్ ఇచ్చి దారుణంగా హత్య చేసింది. ఈ ఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. నిందితురాలు సురేఖను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. అయితే ఇటీవలే బెయిల్ పై బయటకు వచ్చిన సురేఖ.. సంగారెడ్డిలోని శాంతినగర్ లో ఓ ప్రైవేట్ ఉమెన్స్ హాస్టల్ లో ఉ





ంటోంది. ఈ క్రమంలో నిన్న రాత్రి తల్లిదండ్రులను చంపిన తరహాలోనే తాను కూడా ఇంజక్షన్ తీసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. గమనించిన హాస్టల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడాలి

☆ 2018 పీఆర్సీ తర్వాత నియామకమైన విద్యుత్ ఉద్యోగులపై 2022 పీఆర్సీలో జరిగిన అన్యాయంపై చర్చ

☆ మింట్ కాంపౌండ్ బీసీ భవన్‌లో తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ -82 సమావేశం

పటాన్ చెరు(ప్రజాజ్యోతి) ఆగస్టు 24: తెలంగాణ విద్యుత్ రంగంలో 2018 పీఆర్సీ అనంతరం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు 2022 పీఆర్సీలో జరిగిన అన్యాయంపై తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-82 ఆధ్వర్యంలో మింట్ కాంపౌండ్‌లోని బీసీ భవన్‌లో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. రానున్న 2026 పీఆర్సీలో ఉద్యోగులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ముందస్తుగా ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని సమావేశంలో తీర్మానించారు. తెలంగాణ వ్యాప్తంగా జూనియర్ లైన్‌మెన్, జూనియర్ అసిస్టెంట్, సబ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ తదితర పోస్టుల్లో 2018 పీఆర్సీ తర్వాత డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా నియమితులైన ఉద్యోగులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గత 2022 పీఆర్సీ సందర్భంగా ఎదురైన సమస్యలు, ఉద్యోగులకు జరిగిన నష్టాలు, వాటి పరిష్కార



మార్గాలపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రానున్న 2026 పీఆర్సీ ఉద్యోగుల హక్కులకు రక్షణ కల్పించే విధంగా ఉండాలని పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగులందరూ భేదాభిప్రాయాలను పక్కనపెట్టి ఒకే తాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమిష్టిగా పోరాడేందుకు ఉద్యోగులంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.



సమావేశంలో తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-82 రాష్ట్ర అధ్యక్షుడు శౌకత్ పాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జలీల్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ దప్పు వెంకటేశం, రాష్ట్ర నాయకుడు వెంకట్ రెడ్డి, కంపెనీ నాయకులు ప్రభాకర్ చారి, బాల్ రెడ్డి, కావలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# దైవ కార్యానికి ఎమ్మెల్యే భారీ విరాళం

☆ జిన్నారం పోచమ్మ దేవాలయ నిర్మాణానికి రూ.12 లక్షల అందజేత

☆ నియోజకవర్గంలో గుడులు, మసీదులు, చర్చిల నిర్మాణానికి సహకారం

జిన్నారం (ప్రజాజ్యోతి) ప్రజాసేవతో పాటు ఆధ్యాత్మిక సేవకు కూడా ప్రాధాన్యత ఇస్తున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి (జీఎంఆర్) జిన్నారం మున్సిపల్ కేంద్రంలో నిర్మిస్తున్న పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి రూ.12 లక్షల భారీ విరాళం అందించారు. మాల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ఆలయ నిర్మాణ పనులను సోమవారం ఆయన స్వయంగా పరిశీలించి, ఆలయ కమిటీ సభ్యులకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ దైవభక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజాసేవను తన బాధ్యతగా భావిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా ప్రజలను ఐక్యం చేసే సామాజిక వేదికలని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను గౌరవిస్తూ సొంత నిధులతో దేవాలయాలు, మసీదులు, ఆశూర్‌ఖానాలు, చర్చిల నిర్మాణానికి





సహకరిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 200కు పైగా దేవాలయాలు, మసీదులు, ఆశూర్‌ఖానాలు, చర్చిల నిర్మాణానికి సహకారం అందించినట్లు గుర్తు చేశారు. రాబోయే రోజుల్లోనూ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈనెల 30న నిర్వహించనున్న పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇస్తున్న ప్రాధాన్యత స్ఫూర్తిదాయకమని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, బాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా వైద్యశాలను సందర్శించిన ఆరోగ్య శాఖ మంత్రి



**మెదక్ (ప్రజా జ్యోతి)** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మెదక్ జిల్లా కేంద్రంలోని నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాకును స్థానికి శాసనసభ సభ్యుడు మైనంపల్లి రోహిత్ తో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు ఈ సందర్భంగా క్రిటికల్ కేర్ బ్లాకును త్వరలోనే ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లపై జి జి హెచ్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సునీత దేవి మెడికల్ కాలేజ్



ప్రిన్సిపల్ డాక్టర్ నితిన్ కాబ్రా డిఎంహెచ్వో డాక్టర్ జ్ఞానేశ్వర్ డిసిహెచ్ఎస్ శివ దయాల్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాజీ శాసనసభ సభ్యులు మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారు. క్రిటికల్ కేర్ బ్లాక్ ను త్వరలో ప్రారంభించేందుకు అవసరమైన హెచ్ఆర్ ఎక్విప్మెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్ సేవలను అందుబాటులోకి తేవడంపై హైదరాబాద్ సచివాలయం ఉన్నత స్థాయి సమావేశం కు రావాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు అలాగే జిజిహెచ్ ఆస్పత్రిలో వైద్యసేవలా బలోపేతంపై మంత్రి చర్చించారు జిజిహెచ్ నూతన భవన నిర్మాణం పై మెడికల్ కాలేజీ విద్యార్థుల హాస్టల్ నిర్మాణంపై చర్చించారు. తూప్రాన్ లో ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు జిల్లాల్లో నర్సాపూర్ రామయంపేట్ కౌడిపల్లి తూప్రాలలో



కిడ్నీ రోగులకు అందిస్తున్న డయాలసిస్ సేవలను గురించి మెదక్ జిల్లా వైద్య ఆరోగ్య సేవ బలోపేతం అవసరమైన ప్రతి పాదన రూపొందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.

## మెదక్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ సమావేశం



**మెదక్ (ప్రజాజ్యోతి)** మెదక్ లో జరిగిన ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. గ్రామాలలో కార్యకర్తలు బలంగా ఉ న్నప్పుడే పార్టీ బలపడుతుందని మరోసారి అధికారంలోకి వస్తామని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాలంటే కార్యకర్త



చొరవ ఉండాలని ప్రతి కార్యకర్త ఒక సైనికుని గా పని చేయాలని అప్పుడే పార్టీ బలపడి మరోసారి అధికారంలోకి వస్తుందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఇంకా మనకు రెండు సంవత్సరాల సమయం ఉంది ఈ రెండు సంవత్సరాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రతి కార్యకర్త ఈ పనిలో నిమగ్నం కావాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మెదక్ శాసనసభ సభ్యుడు మైనంపల్లి రోహిత్ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నిర్మల జగ్గారెడ్డి సంజీవరెడ్డి ఆకాంక్ష రెడ్డి పూజల హరికృష్ణ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆవుల రాజిరెడ్డి మెదక్ సిద్దిపేట్ సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వామ్మో.. చక్కెరతో పాటు ఉల్లి ధరలు!

- చక్కెర రూ.70.. ఉల్లి రూ.50 • బెంబేలెత్తుతున్న ప్రజానీకం
- వంటింటి బడ్జెట్‌పై పెనుభారం • తగ్గేదెప్పుడు అంటూ వినియోగదారుల ఆవేదన



**కొండపాక, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడిని బెంబేలెత్తిస్తున్నాయి. ఇప్పటికే పెరుగుతున్న కూరగాయల ధరలకు తోడు చక్కెర, ఉల్లి ధరలు పైపైకి ఎగబాకడంతో వంటింటి బడ్జెట్ తారుమారవుతోంది. ప్రస్తుతం చక్కెర ధర కిలో రూ.70కు చేరుకోగా, ఉల్లి ధర రూ.50 మార్కును దాటడంతో సామాన్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**వంటింటి ఖర్చులకు రెక్కలు**



చక్కెర, ఉల్లి నిత్యావసర వస్తువులు కావడంతో వీటి ధరల పెరుగుదల నేరుగా ప్రతి కుటుంబంపై ప్రభావం చూపుతోంది. గతంలో నెలకు సరిపడా సరుకులు ఒకేసారి కొనుగోలు చేసే కుటుంబాలు ప్రస్తుతం ధరలు చూసి ఆచితూచి కొనుగోలు చేస్తున్నాయి. ఉల్లి ధర పెరగడంతో కూరల్లో వినియోగాన్ని తగ్గించాల్సి వస్తోందని గృహిణులు చెబుతున్నారు.

**సామాన్యుడికి తప్పని తిప్పలు**

ఒకవైపు కూరగాయలు, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతుండటంతో కుటుంబ నిర్వహణ భారంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా తక్కువ, మధ్యతరగతి కుటుంబాలపై ధరల పెరుగుదల తీవ్ర ప్రభావం చూపుతోంది. చక్కెర ధర రూ.70, ఉల్లి ధర రూ.50 దాటడంతో నెలవారీ బడ్జెట్‌లో అదనపు ఖర్చు తప్పడం లేదని వినియోగదారులు అంటున్నారు.

**ధరలు తగ్గించాలని డిమాండ్**

నిత్యావసర వస్తువుల ధరలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ప్రజలు కోరుతున్నారు. మార్కెట్‌లో సరఫరా పరిస్థితులను పరిశీలించి ధరలు అదుపులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. చక్కెర, ఉల్లి ధరలు త్వరగా తగ్గి సామాన్యుడికి ఊరట కల్పించాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- రాంసాగర్‌లో లబ్ధిదారులకు కార్డులు అందజేసిన సర్పంచ్ రాజ్యలక్ష్మి



**కొమురవెల్లి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):-** మండలంలోని రాంసాగర్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ అక్కెనపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు రేషన్ సరుకుల పంపిణీ మరింత సులభతరంగా, పారదర్శకంగా జరిగే అవకాశం ఉ ంటుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్డులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్, ఉ ప సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీపీఓ రాధిక, పంచాయతీ సెక్రటరీ వీణ, కారోబారి తాడూరి రాజలింగం, వార్డు సభ్యుడు గంగుల ఐలయ్య, రేషన్ డీలర్ గుజ్జు ప్రేమలత, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

- మరో తిరుపతిల తలపించిన దుబ్బాక • స్వామివారి కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి
- స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సతీమణి మంజులాదేవి

**దుబ్బాక ప్రతినిధి , ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)** బాలాజీ స్వామి ఆశీస్సులతో దుబ్బాక నియోజకవర్గం సుఖ సంతోషాలతో తులతూగాలని దుబ్బాక ఎమ్మెల్యే సతీమణి మంజుల దేవి అన్నారు. సోమవారం రోజున దుబ్బాక కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పంచమ వార్షికోత్సవంలో సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... దుబ్బాకలో బాలాజీ ఆలయం నిర్మించినప్పుడు ఆనాడు ఆలయం అభివృద్ధి చెందుతుందో





లేదో అని ఆందోళన చెందిందని, కానీ నేడు దుబ్బాక బాలాజీ ఆలయం తిరుమల తిరుపతి ఆలయంలో ప్రసిద్ధిగాంచి భక్తులకు కోరిన కోర్కెలు ప్రసాదించడం సంతోషకరంగా ఉందన్నారు. అంతేకాకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పంచమ వార్షికోత్సవాలు బ్రహ్మాండంగా నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా





వారు చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. అనంతరం పంచమ వార్షికోత్సవ ప్రత్యేక అర్చకులు వంశీకృష్ణమాచార్యులు, బాలాజీ ఆలయ ప్రధానార్చకులు లక్ష్మీనరసింహాచార్యులు మంజుల దేవికి తీర్థప్రసాదాలు పట్టువస్త్రాలు అందించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు.

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన సిఐ రాజు**

దుబ్బాక బాలాజీ ఆలయంలో పంచగా వార్షికోత్సవంలో భాగంగా బేగంపేట సిఐ రాజు దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వల్లకొండ శ్రీధర్, సభ్యులు రొట్టె రాజమౌళి పంతులు, దుబాయ్ శ్రీనివాస్,కూర వేణు, నల్ల శ్రీనివాస్, కౌన్సిలర్ నందాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఒగ్గు కళకు అరుదైన గౌరవం

- కొమురవెల్లి ఒగ్గు కళాకారునికి రాష్ట్ర స్థాయి సన్మానం

**కొమురవెల్లి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** తెలంగాణ జానపద కళా వారసత్వంలో విశిష్ట స్థానాన్ని కలిగిన ఒగ్గు కథ కళారూపానికి రాష్ట్ర స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. ఒగ్గు కథ కళాకారుల సేవలను గుర్తించి సన్మానించే ఉద్దేశంతో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఒగ్గు కథ యూనివర్స్ 2025 ఆనర్స్' కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా ఎంపికైన 25 మంది ప్రముఖ ఒగ్గు కథ కళాకారులను వారి కళా సేవలు, అంకితభావం, సంప్రదాయ కళారూప పరిరక్షణకు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లికి చెందిన ఒగ్గు కళాకారుడు సైతం అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. జానపద కళకు జాతీయ స్థాయి గుర్తింపు అవసరం తెలంగాణ సంస్కృతి, చరిత్ర, ఆధ్యాత్మికత, ప్రజల జీవన విధానాన్ని తరతరాలకు చేరవేస్తున్న ఒగ్గు కథ కళాకారులను గుర్తించి గౌరవించడం ఎంతో అవసరమని కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు పేర్కొన్నారు. అంతరించిపోతున్న సంప్రదాయ జానపద కళారూపాలను కాపాడుతూ, వాటిని భవిష్యత్ తరాలకు అందించేందుకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

**'గాడ్స్ ఇన్ ది వాయిస్' ప్రత్యేక ఆకర్షణ**

కార్యక్రమంలో 'గాడ్స్ ఇన్ ది వాయిస్ (+శీఀం అఀ్ర్ణవ ఎశీఱఎవ)' పేరుతో ఒగ్గు కథపై రూపొందించిన తొలి డాక్యుమెంటరీ చిత్రాన్ని ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డాక్యుమెంటరీ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ కుమారస్వామి జి. మరియు వారి బృందాన్ని అతిథులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సింగారపు రాజ్ కుమార్, సెలెక్షన్ కమిటీ హెడ్ మాట్లాడుతూ.. ఒగ్గు కథ కళాకారులకు ఇలాంటి గుర్తింపు లభించడం వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు తెలంగాణ జానపద కళారూపానికి మరింత విస్తృత స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి దోహదపడుతుందని అన్నారు.కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు బలగం సుధాకర్ రెడ్డి, ప్రొఫెసర్ వెంకట రమణ, మెచినేని శ్రీనివాసరావు, డాక్టర్ కుమారస్వామి జి., సింగారపు రాజ్ కుమార్, డాక్టర్ జ్యోతి రెడ్డి దుడిపాల, డాక్టర్ రావుల కృష్ణ, ప్రొఫెసర్ జోలీ పుతుశ్శేరి, ప్రముఖ టీవీ నటుడు విజయ్



యాదవ్, శివ పాలేపు, తెలంగాణ రచయిత, కవి ప్రవీణ్ మాచవరం తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఒగ్గు కథ కళాకారుల సేవలను గుర్తించి గౌరవించడం ద్వారా తెలంగాణ సజీవ జానపద కళా వారసత్వాన్ని పరిరక్షించే దిశగా 'ఒగ్గు కథ యూనివర్స్ 2025 ఆనర్స్' కార్యక్రమం కీలక ముందడుగుగా నిలిచింది.

## ప్రతి గ్రామపంచాయతీలో వెయ్యి మొక్కలు నాటాలి

- 25న జిల్లా వ్యాప్తంగా మెగా ప్లాంటేషన్ కార్యక్రమం • అధికారులకు కలెక్టర్ హైమావతి ఆదేశాలు

**సిద్దిపేట,ఆగస్టు 24 ,(ప్రజాజ్యోతి):** ఈనెల 25వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీల పరిధిలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతి గ్రామపంచాయతీలో వెయ్యి మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తుండటంతో మొక్కలు నాటేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. మరో రెండు, మూడు రోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెద్దఎత్తున మొక్కలు నాటాలని సూచించారు.వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 17.68 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటికే మొక్కలు నాటేందుకు రెండు లక్షలకు పైగా గుంతలు తవ్వి సిద్ధంగా ఉంచామని, మిగిలిన గుంతలను కూడా త్వరగా సిద్ధం చేసి మొక్కలు నాటి జియోట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీలతో పాటు మున్సిపాలిటీలలోనూ నిర్దేశిత లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని సూచించారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు,



ఆస్పత్రులు, ఇరిగేషన్ శాఖకు చెందిన ఖాళీ స్థలాల్లోనూ విస్తృతంగా మొక్కలు నాటాలని అన్నారు. ప్లాంటేషన్ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, ప్రజలను భాగస్వాములను చేస్తూ శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని ఆదేశించారు.వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉన్నందున అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. టీబీ ముక్త్ భారత్



కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 780 మంది టీబీ రోగులు మందులు క్రమం తప్పకుండా వినియోగిస్తున్నారా లేదా అనే అంశంపై వైద్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించాలని సూచించారు. సెన్సెస్-2027కు సంబంధించి వివిధ శాఖలకు ప్రొఫార్మాలు అందజేశామని, వాటి ప్రకారం అవసరమైన వివరాలను ఆయా శాఖల అధికారులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, డీఆర్వో నాగరాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

- తొగుట ఎస్సై నవీన్ • తొగుట కేజీబీవీ పాఠశాలలో బాల్య వివాహలపై అవగాహన సదస్సు

**తొగుట, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):** పద్దెనిమిది సంవత్సరాలు పూర్తి కాకముందే బాలికలకు వివాహాలు చేయడం సరికాదని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాధ్యులపై కఠినంగా చర్యలు ఉంటాయని తొగుట ఎస్సై వి.నవీన్ హెచ్చరించారు. జిలా కలెక్టర్, జిల్లా బలాల సంరక్షణ శాఖ అధికారి ఆదేశాల మేరకు తొగుట మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో సోమవారం ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ఏర్పాట చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న తొగుట ఎస్సై నవీన్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలు చేసినా, సహకరించినా, వివాహాలు చేసుకున్న వారికి బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం శిక్షార్హులు అవుతారని హెచ్చరించారు. బాలల బంగారు భవిష్యత్తును చిదిమేసి చిన్న తనంలోనే పెళ్లి చేయడం వల్ల అనేక సమస్యలు వస్తాయని, బాల బాలికలు బాగా కష్టపడి చదువుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జీవితంలో స్థిరపడ్డాకే పెళ్లి చేసుకోవాలనే సంకల్పంతో చదువును సాగించాలని, అనవసరపు విషయాల పట్ల ఆకర్షితులు కాకుండా చదువు పైనే దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. నేటి పరిస్థితులలో బాల బాలికలు సోషల్ మీడియా,



ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, ట్విట్టర్ లాంటి మాధ్యమాల ద్వారా ఇబ్బందులు తెచ్చు కుంటున్నారని వీలైనంతవరకు వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని, చదువుకునే విద్యార్థులకు స్కూళ్లు, హాస్టళ్ళు, కాలేజీలలో మార్నింగ్ అల్పారం మధ్యాహ్న భోజనం లాంటి అనేక సదుపాయాలు కల్పిస్తున్న తరుణంలో విద్యార్థులు బాగా చదువుకుని ఎదగాలని, తల్లిదండ్రుల నమ్మకాలను వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉద్యోగం పొందాలని జీవితంలో చదువు అనే ఆయుధం ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు.



సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు రావాలంటే చదువు ప్రధానమైనదని పేర్కొన్నారు. ఆశ్రిత సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ గణేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చి దిద్దుకోవడం మనందరి బాధ్యత అని, బాలబాలికల భవిష్యత్తుకు మనందరం భరోసానివ్వాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుపబోతున్నారని తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, లేదా 112 , 100 కి కాల్ చేసి సమాచారం అందించాలని, వారికి కౌన్సిలింగ్ చేసి వాటి వల్ల నష్టాలు అర్థమయ్యేలా వివరిస్తారని తెలిపారు. అనంతరం ఎస్సై నవీన్ చే బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో తొగుట కేజీబీవీ ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ ఉమ, ఆశ్రిత కమ్యూనిటీ సోషల్ వర్కర్ మౌనిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉప్పల్ జిల్లా పరిషత్ ఫిజికల్ డైరెక్టర్ జి పద్మావతి పదవి విరమణ

## ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






ఉప్పల్, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) : ఉప్పల్ జడ్పీహెచ్ఎస్‌లో ఫిజికల్ డైరెక్టర్ గా సేవలందించిన జి.పద్మావతి పదవీ విరమణ సందర్భంగా సోమవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జి. పద్మావతి ని ఘనంగా సన్మానించి, ఆమె అందించిన సేవలను అభినందించారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో పాఠశాల అభివృద్ధిలో ఆమె చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. జెడ్పీహెచ్ఎస్ ఉప్పల్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా, ఉప్పల్ జోనల్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన పద్మావతి విద్యా రంగానికి విశేష సేవలందించారని తెలిపారు. అలాగే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం ఆమె సేవలకు గుర్తింపుగా నిలిచిందన్నారు. పదవీ విరమణ అనంతరం ఆమె ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యుల తో గడపాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. అశోక్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు హాజరై పద్మావతి కి పదవి విరమణ శు భాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమంలో సిఎంసి కమిషనర్ జి సృజన







శేరిలింగంపల్లి,ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) : సైబరాబాద్ సోమవారం నిర్వహించిన సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ ప్రజలతో నేరుగా సమావేశమై వారి వినతులను స్వీకరించి, ప్రజలు ప్రస్తావించిన సమస్యలను సమీక్షించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 47 వినతులు నమోదయ్యాయి.టౌన్ ప్లానింగ్ -- 38,ఇంజినీరింగ్ -- 6,ల్యాండ్ అక్విజిషన్ -- 1,శానిటేషన్ -- 1, అర్బన్ బయోడైవర్సిటీ -- 1,ప్రతి వినతికి ప్రత్యేక గ్రీవెన్స్ ఐడీ కేటాయించారు. ఆన్‌లైన్ ట్రాకింగ్ సదుపాయం ద్వారా ప్రజలు తమ వినతి స్థితి మరియు పురోగతిని తెలుసుకునే అవకాశం కల్పించారు.ప్రజలు సమర్పించిన వినతులను సంబంధిత శాఖలు పరిశీలించి, నిర్దేశిత గడువులోగా సకాలంలో పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

# విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడాలి

- విద్యార్థుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి
- ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రావుల కృష్ణ
- ఏబీవీపీ శంషాబాద్ శాఖ నూతన నగర కమిటీ ఎన్నిక
- శంషాబాద్ శాఖ నూతన నగర అధ్యక్షులుగా ఎర్ర విజయ్, నగర కార్యదర్శిగా బత్తుల భరత్ లు ఏకగ్రీవ ఎన్నిక






రాజేంద్రనగర్, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి) : విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడాలని ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రావుల కృష్ణ పిలుపునిచ్చారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శంషాబాద్ శాఖ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని ఆకాంక్షిత్ అకాడమీలో నగర మహాసభను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభ అనంతరం శంషాబాద్ శాఖ నూతన నగర కమిటీని ప్రకటించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రావుల కృష్ణ పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గత 77 సంవత్సరాలుగా దేశేవను తన ప్రధాన లక్ష్యంగా చేసుకుని, జాతీయ పునర్నిర్మాణం కోసం నిరంతరం పనిచేస్తున్న విద్యార్థి సంఘమని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంతో పాటు సమాజంలో జాతీయ భావాలను పెంపొందించడం, యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయడం కోసం ఏబీవీపీ కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

విద్యార్థులు విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ, విద్యార్థుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని, అదే సమయంలో సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ దేశ ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. జాతీయ భావాలతో కూడిన యువతే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొంటూ, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఏబీవీపీ మరింత విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

అనంతరం శంషాబాద్ శాఖ నూతన నగర కమిటీని ప్రకటించడం జరిగింది. ఇందులో భాగంగా నూతన నగర అధ్యక్షులుగా ఎర్ర విజయ్, నగర కార్యదర్శిగా బత్తుల భరత్,నగర ఉపాధ్యక్షులుగా క్రిష్,వేణు,మనీష్, సాయి నగర సంయుక్త కార్యదర్శులుగా తరుణ్, వెంకటేష్,రోహిత్,పవన్, జశ్వంత్ మహిళా కన్వీనర్ కో కన్వీనర్లు పూజ,నిర్మల్, భవ్యశ్రీ,ఎస్ఎఫ్డీ కరీంనగర్ గా రాష్ట్ర పాల్, కో కన్వీనర్ గా కృష్ణ,ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ గా శివ, కో కన్వీనర్లు గా విజయ్, బాలు,ప్రదీప్, కళామంచ్ కన్వీనర్ గా రాజకుమార్, కో కన్వీనర్ గా మణికంఠ,మిషన్ సాహసి కన్వీనర్ గా ప్రీతి,కో కన్వీనర్లు గా లక్ష్మీ,శైలి కన్వీనర్ గా చైతన్య, కృష్ణ,సోషల్ మీడియా రమ్య, విద్యార్థి శక్తి, సూశాంత్,నితిన్,కార్యవర్గ సభ్యులు అరుణ్,శశి,విశాల్,చరణ్,శ్రీకాంత్,మీన,వైశాలి,కౌశిక్,సింధు,సూర్య, అఖిల్, నంద, యశ్వంత్, వైష్ణవి,ప్రణవి,చరణ్,శ్రీనివాస్, స్పందన,మనీష్,కీర్తి లను ఎన్నుకున్నవడం జరిగిందన్నారు.

నూతనంగా ఎన్నికైన నాయకులు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, విద్యారంగ అభివృద్ధికి మరియు ఏబీవీపీ ఆశయాల సాధనకు అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, శంషాబాద్ ప్రాంతంలో విద్యార్థి సమస్యలపై మరింత బలంగా పోరాటాలు నిర్వహించి విద్యార్థులను అండగా నిలవాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో శంషాబాద్‌లో ఏబీవీపీని మరింత బలోపేతం చేస్తూ, పెద్ద సంఖ్యలో విద్యార్థులను సంఘంలో భాగస్వాములను చేసి జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ ప్రదీప్, జిల్లా కన్వీనర్ పవన్, నగర సంఘటన కార్యదర్శి పరశురాం, స్టేట్ గర్ల్స్ కో కన్వీనర్ మేఘన, తదితరులు విద్యార్థులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్రమత్తతతోనే నేరాల నివారణ సాధ్యం : షీ టీం ఇంచార్జ్ నర్సిములు

## - మహిళల భద్రత, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన







పరిగి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి): మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాల నివారణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు పరిగి షీ టీం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని బ్రిలియంట్ స్కూల్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వికారాబాద్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ స్నేహా మెహ్రా, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్‌డివిజన్ షీ టీం ఇన్‌చార్జి నర్సిములు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, అత్యవసర సహాయ నంబర్లు 112, షీ టీం హెల్ప్‌లైన్ 181, సీసీ కెమెరాల ప్రాధాన్యత, బాల్య వివాహాల నిరోధం కోసం 1098 సేవలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ అలాగే ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నివారణ, సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్ లైన్ తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. నేటి సమాజంలో యువత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించిన షీ టీం సిబ్బంది, అనుమానాస్పద సంఘటనలు గమనిం చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే మహిళలు, బాలికలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా భయపడకుండా షీ టీంను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, షీ టీం సభ్యులు సావిత్రి, శోభ తదితరులు పాల్గొన్నారు.

# జల సంరక్షణ పనులను పరిశీలించిన సీనియర్ శాస్త్రవేత్త

## - విబిజిరామ్ జి.సిబ్బంది సేవలు అభినందనీయం
## - డాక్టర్ ఎస్ ఎస్ విఠల



బషీరాబాద్, ఆగస్టు 24, ప్రజా జ్యోతి : వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలో సోమవారం జలసంచయ్--జన్ భాగీదారీ కార్యక్రమంలో భాగంగా జల సంరక్షణ కోసం వి.బి.జి. రాంజీ పథకం కింద చేపట్టిన వివిధ పనులను కేంద్ర భూగర్భ జల బోర్డు దక్షిణ ప్రాంతం హైదరాబాద్ సీనియర్ శాస్త్రవేత్త, జేఎస్‌బీ ముఖ్య నోడల్ అధికారి డాక్టర్ ఎస్.ఎస్.







విఠల పరిశీలించారు.వికారాబాద్ జిల్లా ఇన్‌చార్జి అధికారిగా నియమితులైన డాక్టర్ ఎస్.ఎస్. విఠల, జిల్లా అదనపు అధికారి, జిల్లా అడిషనల్ డి ఆర్డిఓ, ఎం.సత్తయ్య ఆధ్వర్యంలో బషీరాబాద్, అల్లాపూర్, మాసన్‌పల్లి, బాబునాయక్ తండా, పర్వతపల్లి,మంతటీ తదితర గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో జల సంరక్షణ కోసం చేపట్టిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వర్షపు నీటిని సంరక్షించేందుకు చేపట్టిన రూఫ్‌టాప్ హార్వెస్టింగ్, వివిధ నీటి సంరక్షణ నిర్మాణాలు, ఫీడర్ ఛానల్ డిసిల్టింగ్, ఊటకుంటలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణ పనులను అధికారులు పరిశీలించారు. జల సంరక్షణకు చేపడుతున్న పనుల పురోగతి, వాటి ఉపయోగం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో గ్రామాలలో హరితర కార్యక్రమాన్ని అద్భుతంగా చేపట్టి గ్రీన్ కవర్‌ని పెంచడం ద్వారా వాతావరణ కాలుష్యం తగ్గించేందుకు తోడ్పడరని సిబ్బందిని అభినందించడం జరిగింది.

వి బిజీరామ్ జి సిబ్బంది సేవలో అభినందనీయమని తెలిపారు. ప్రత్యేకంగా మండలంలో పనిచేస్తున్న ఎంపీడీవో సంపత్ కుమార్, విబిజిరామ్ జి.ఏపీవో శారద, టెక్నికల్ అసిస్టెంట్, జై నరసింహారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లను, సమన్వయంతో పనిచేస్తున్న వికారాబాద్ జిల్లా అడిషనల్ ఆర్డీవో ఎం సత్తయ్య, టెక్నికల్ కోఆర్డినేటర్ సైదులను అభినందించడం జరిగింది. ప్రతి గ్రామ పంచాయతీ భవనం పైన పడేటటువంటి వర్షపు నీటి బిందువులను రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ద్వారా భూమిలోకి ఇంకేటట్లు చేయాలని అన్నారు. ఈ సందర్భంలో డాక్టర్,ఎస్ఎస్ విఠల, జిల్లా అడిషనల్ ఆర్డీవో ఎం సత్తయ్య, టెక్నికల్ కోఆర్డినేటర్ సైదులను, ఘనంగా పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ సన్మానించి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, మంతటి సర్పంచ్, అల్లాపూర్ సర్పంచ్ వీరయ్య, మాసన్ పల్లి సర్పంచ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి జోన్‌లో 355 అక్రమ నిర్మాణాలు

## కొంతమంది బిల్డర్ల తప్పులు






శేరిలింగంపల్లి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) : హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూకట్‌పల్లి జోన్‌లో 355 అక్రమ నిర్మాణాలను అధికారులు గుర్తించినట్లు ఇటీవల వెలువడిన సమాచారం ఆందోళన కలిగిస్తోంది,బిల్డర్ల అత్యాశే నేడు కొనుగోలుదారులకు శాపంగా మారింది. బిల్డర్ చేసిన తప్పులకు,అక్రమ నిర్మాణాలకు, చట్టబద్ధంగా కొనుగోలు చేసిన ఫ్లాట్ యజమానులు బాధ్యత వహించాల్సిన పరిస్థితి.

గేటెడ్ కమ్యూనిటీలు సైతం అనధికారిక నిర్మాణాల జాబితాలోకి రావడం ఆందోళన కలిగించే విషయం.అనుమతులు, నిబంధనలను పక్కనపెట్టి కొంతమంది బిల్డర్లు ప్రభుత్వ వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తూ,అధికారులపై ఒత్తిళ్లు లేదా అక్రమ మార్గాలను ఆశ్రయించి అదనపు నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే ఇక్కడ ప్రధానంగా ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే--- బిల్డర్లు చేసిన తప్పులకు, నిబంధనలకు విరుద్ధంగా చేసిన నిర్మాణాలకు, డబ్బులు చెల్లించి ఫ్లాట్లు కొనుగోలు చేసిన సాధారణ ప్రజలకు ఇబ్బందులు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో కొంతమంది బిల్డర్లు జింటూ లేదా పరిమిత అంతస్తులకు అనుమతులు తీసుకుని, కంపెనీ సర్టిఫికెట్ పొందిన తర్వాత కూడా అదనపు అంతస్తులు లేదా ఇతర అనధికారిక నిర్మాణాలు చేపట్టిన సందర్భాలు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

అప్పట్లోనే సంబంధిత అధికారులు కఠినంగా చర్యలు తీసుకుని ఉంటే, ఈరోజు ఇలాంటి పరిస్థితి ఏర్పడేది కాదు.

అక్రమ నిర్మాణాలకు ప్రధాన కారణం...

భవన యజమానులు బిల్డింగ్ పర్మిషన్ నిబంధనలను తప్పించుకోవడం

అలాగే ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజులు, పన్నులను ఎగవేయడం కోసం అనధికార నిర్మాణాలకు పాల్పడుతున్నట్లు సీఎంసి వర్గాలు పేర్కొన్నాయి.బిల్డర్‌పై చర్యలు తీసుకోవాల్సిన చోట, బిల్డర్‌ను నమ్మి ఫ్లాట్ కొనుగోలు చేసిన అమాయక కొనుగోలుదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావడం బాధాకరం.తమ జీవితకాల సంపాదనను పెట్టుబడిగా పెట్టి ఇల్లు కొనుగోలు చేసిన వారికి ఇప్పుడు అనిశ్చితి ఏర్పడుతోంది.అధికారులు గుర్తించిన 355 అక్రమ నిర్మాణాల విషయంలో బిల్డర్ల బాధ్యత, అధికారుల పర్యవేక్షణ లోపం, కొనుగోలుదారుల హక్కులు అనే మూడు అంశాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పనిసరి.అయితే అదే సమయంలో కొనుగోలు చేసిన ఫ్లాట్ యజమానులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక రక్షణ కల్పించాలి.బిల్డర్ చేసిన తప్పుకు కొనుగోలుదారుడిని శిక్షించడం న్యాయసమ్మతం కాదు.అదేవిధంగా,భవిష్యత్తులో ఫ్లాట్ లేదా ఇల్లు కొనుగోలు చేసే ప్రతి ఒక్కరూ బిల్డింగ్ పర్మిషన్,అనుమతించిన అంతస్తులు, కంపెనీ సర్టిఫికెట్ నిర్మాణ అనుమతులు మరియు సంబంధిత ప్రభుత్వ రికార్డులను పూర్తిగా పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలి. బిల్డర్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి... కానీ వారి తప్పులకు అమాయక కొనుగోలుదారులు బలికాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

# నిర్మాణ సామగ్రి దొంగతనం కేసులో ఐదుగురు నిందితులు అరెస్టు

## నగదు, ట్రాలీ ఆటో స్వాధీనం చేసుకున్న చందానగర్ పోలీసులు



శేరిలింగంపల్లి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి): నల్లగండ్లలోని వెర్టెక్స్ వేగా డెవలపర్స్ ఎల్ ఎల్ పి ప్రాంగణం నుండి మివాన్ అల్యూమినియం నిర్మాణ బోర్డులు మరియు ఇతర నిర్మాణ సామగ్రి దొంగతనానికి సంబంధించి, సెక్షన్లు 305, 3(5), 112, 317(2) బిఎన్ఎస్ కింద నమోదు చేయబడిన క్రైమ్ నెం.908/2026 కేసులో చందానగర్ పోలీసులు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు.ఈ నేరం 19/20.08.2026 మధ్య రాత్రి, 00:00 గంటల నుండి 01:30 గంటల మధ్య జరిగింది. నిర్మాణ సామగ్రి నిల్వ ప్రాంతంలోని షీట్-మెటల్ కాంపౌండ్ గోడను గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టి, మివాన్ అల్యూమినియం నిర్మాణ బోర్డులు, షీటింగ్/బారికేడింగ్ షీట్లు,ఇతర నిర్మాణ సామగ్రిని దొంగిలించారని ఫిర్యాదుదారుడు నివేదించారు.విచారణ సందర్భంగా సాంకేతిక ఆధారాలు సేకరించి, 24.08.2026న కింది ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. 1)ఆనంద్, తండ్రి కృష్ణ, వయస్సు 21 సంవత్సరాలు, ట్రాక్టర్ డ్రైవర్, ఆర్/ఓ వడ్డెర బస్తీ, మసీదు బండ, కొండాపూర్. 2) అనిల్, తండ్రి నారాయణ, వయస్సు 26 సంవత్సరాలు, ఆటో డ్రైవర్, (గ్రామం, వడ్డెర బస్తీ, మసీదు బండ, కొండాపూర్. 3) బాలాజీ, తండ్రి తుకారాం, వయస్సు 19 సంవత్సరాలు, ఆటో డ్రైవర్, (గ్రామం, వడ్డెర బస్తీ, మసీదు బండ, కొండాపూర్. 4) సుభాష్, తండ్రి హల్లప్ప, వయస్సు 23 సంవత్సరాలు, డ్రైవర్, (గ్రామం రాఘవేంద్ర కాలనీ, కిమ్స్ హాస్పిటల్ సమీపంలో, కొండాపూర్. 5) యోగేష్ దండగులే, తండ్రి ఎల్లప్ప, వయస్సు 20 సంవత్సరాలు, కార్మికుడు, (గ్రామం, ప్రేమ్ నగర్, న్యూ హఫీజ్‌పేట్, మియాపూర్.విచారణ సమయంలో,అరెస్టు చేయబడిన నిందితులు ప్రస్తుత కేసులో తమ ప్రమేయాన్ని అంగీకరించారని మరియు ఈ క్రింది ఇతర కేసులలో కూడా తమ ప్రమేయాన్ని వెల్లడించారని ఆరోపించబడింది.క్రైమ్ నెం.910/2026, చందానగర్ పోలీస్ స్టేషన్, సైబరాబాద్.క్రైమ్ నెం.133/2026, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్, సైబరాబాద్.క్రైమ్ నెం.1473/2026, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్, సైబరాబాద్.నిందితుడు ఎ-1: ఆనంద్ గతంలో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్, సైబరాబాద్‌కు చెందిన క్రైమ్ నెం.73/2025, సెక్షన్ 303(2) బి.ఎన్.ఎస్. కేసులో ప్రమేయం కలిగి ఉన్నాడు.స్వాధీనం...విచారణ సమయంలో, నిందితుల నుండి దొంగిలించబడిన ఆస్తిని స్వీకరించినట్లు ఆరోపించబడిన ఎ-9: బదరాణి రత్నాకర్, తండ్రి రాములు, వయస్సు 34 సంవత్సరాలు, స్క్రాప్ డీలర్, నివాసం చందానగర్ రైల్వే స్టేషన్ రోడ్డు ఎదురుగా, పాపిరెడ్డి కాలనీ, సెరిలింగంపల్లిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కింది నగదు మొత్తాలు స్వాధీనం చేసుకోబడ్డాయి. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైమ్ నెం.908/2026కు సంబంధించిన రూ.50,000/-.చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైమ్ నెం.910/2026కు సంబంధించిన రూ.20,000/-.గాచీబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైమ్ నెం.1473/2026కు సంబంధించిన రూ.20,000/-.గాచీబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైమ్ నెం.133/2026కు సంబంధించిన రూ.10,000/-.స్వాధీనం చేసుకున్న మొత్తం నగదు రూ.1,00,000/-.ఇంకా, ప్రస్తుత నేరం చేయడంలో ఉపయోగించినట్లు ఆరోపించబడిన ౹+07ఎ6429 నంబరు గల ట్రాలీ ఆటోను ఎ-3: బాలాజీ నుండి స్వాధీనం చేసుకున్నారు.ఈ నేరంలో పాలుపంచుకుని, ఎ-9 బదరానీ రత్నాకర్‌కు చెందిన హెచ్ఎఫ్ డీలక్స్ బ్రాంచ్ నెం.టూ07జీ+5636ను కూడా స్వాధీనం చేసుకున్నారు.దర్యాప్తులో భాగంగా, ఏ-9 దొంగిలించిన సొమ్మును ప్రస్తుతం పరారీలో ఉన్న ఏ-10: రాజుకు అప్పగించినట్లు వెల్లడైంది.పరారీలో ఉన్న నిందితులు...ఏ-6: రాజు, నివాసం: ప్రేమ్ నగర్, హఫీజ్‌పేట్, మియాపూర్, స్వస్థలం: ముస్తాపూర్, హుమ్నాబాద్, బీదర్ జిల్లా, కర్ణాటక.ఏ-7: విజయ్, నివాసం: ప్రేమ్ నగర్, హఫీజ్‌పేట్, మియాపూర్, స్వస్థలం: దేవార్జన్,ఉద్గిర్,మహారాష్ట్ర.ఏ-8: చరణప్ప, నివాసం: ప్రేమ్ నగర్, హఫీజ్‌పేట్, మియాపూర్, స్వస్థలం: మహారాష్ట్ర.ఏ-10: రాజు, నివాసం: హఫీజ్‌పేట్, మియాపూర్.పరారీలో ఉన్న నిందితులను గుర్తించి, పట్టుకోవడానికి మరియు మిగిలిన దొంగిలించిన సొమ్మును స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.నిందితులు వరుస నిర్మాణ సామగ్రి దొంగతనాలలో పాల్గొన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.అరెస్టు చేయబడిన నిందితులను జ్యుడిషియల్ రిమాండ్ కోసం గౌరవనీయ న్యాయస్థానం ముందు హాజరుపరుస్తున్నారు. మిగిలిన దొంగిలించబడిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడానికి, పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడానికి మరియు మరిన్ని ఆధారాలు సేకరించడానికి తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.నిర్మాణ సామగ్రి నిల్వ చేసే ప్రాంగణాలలో సీసీటీవీ కెమెరాలను ఉపయోగించడం మరియు సరైన యాక్సెస్ కంట్రోల్ వంటి తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని నిర్మాణ సంస్థలు మరియు సైట్ యజమానులను చందానగర్ పోలీసులు కోరుతున్నారు.చందానగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. శ్రీధర్ కుమార్, చందానగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. ప్రదీప్ కుమార్ మరియు చందానగర్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ క్రైమ్ సిబ్బంది సి. వై. శ్రీనివాస్ పర్యవేక్షణలో చిత్తశుద్ధితో కృషి చేశారు.

# ఆరెకటిక రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలకు సన్నాహాలు




హైదరాబాద్, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ఆరెకటిక ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలకు సన్నాహాలు జరుగుతున్నట్లు ఎన్నికల కమిటీ సభ్యులు జమాల్పూర్ బాలరాజ్, డాక్టర్ నిజాంకార్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. అక్టోబర్ 2న రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 2న ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు కమిటీ తెలిపారు. ఓటర్ నమోదు ప్రక్రియను సెప్టెంబర్ 1లోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకోని వారికి ఓటు వేసే, అధ్యక్ష పదవికి పోటీ చేసే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. ఆరెకటిక సమాజ ఐక్యత, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఘనంగా బూమ్‌బాక్స్ సీజన్ 4 ఫినాలే



హైదరాబాద్, ఆగస్ట్ 24 (ప్రజా జ్యోతి) : సీగ్రామ్స్ రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ సీజన్ 4 ఫినాలే ఘనంగా జరిగిందని పెర్నోడ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ దేబశ్రీ దాస్‌గుప్తా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతర్జాతీయ హిప్‌హాప్ స్టార్ ఫ్రెంచ్ మొంటానా, గాయకులు ఎల్.వి.రేవంత్, నిఖితా గాంధీ, డీజే సాహిల్ గులాటి, గేమింగ్ కంటెంట్ క్రియేటర్ పాయల్ ధరే ప్రత్యేక ప్రదర్శనలతో అలరించారని తెలిపారు. పాయల్ ధరే లైవ్ గేమింగ్ ఫేస్‌ఆఫ్‌తో కార్యక్రమాన్ని ప్రారంభించగా, డీజే సాహిల్ గులాటి, నిఖితా గాంధీ, ఎల్.వి.రేవంత్ సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయని తెలిపారు. దేశంలో తొలిసారిగా ఫ్రెంచ్ మొంటానా ప్రదర్శన ఇచ్చారని తెలిపారు. సంగీతం, హిప్‌హాప్, గేమింగ్, కళ, సంస్కృతిని మేళవించిన నాలుగు నగరాల పర్యటనకు హైదరాబాద్ ఫినాలేతో ముగింపు పలికిందన్నారు. రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ 'జనరేషన్ లార్జ్' స్ఫూర్తిని ప్రతిబింబించే సాంస్కృతిక వేదికగా ఎదిగిందన్నారు.

# పిపిఎఫ్ఏఎస్ మ్యూచువల్ ఫండ్ మరింత బలోపేతం



హైదరాబాద్, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) : పిపిఎఫ్ఏఎస్ మ్యూచువల్ ఫండ్ తెలంగాణలో తన ఉనికిని మరింత బలోపేతం చేస్తూ హైదరాబాద్‌లో కొత్త కార్యాలయాన్ని ప్రారంభించింది. నగరంలోని పెట్టుబడిదారులు మరియు భాగస్వాములకు ఐదేళ్లకు పైగా సేవలందించిన ప్రస్తుత శాఖ స్థానంలో ఈ కొత్త కార్యాలయం సోమాజిగూడలో ఏర్పాటు చేయబడింది. ఈ కార్యాలయం ఇన్వెస్టర్ సర్వీస్ సెంటర్ గా, అలాగే పిపిఎఫ్ఏఎస్ మ్యూచువల్ ఫండ్ పథకాలకు సంబంధించిన లావాదేవీల కోసం అధికారిక పాయింట్ ఆఫ్ యాక్సెప్టెన్స్ గా శుక్రవారం, 21 ఆగస్టు 2026 నుంచి పనిచేస్తుంది. కొత్త కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా పెట్టుబడిదారులు మరియు పంపిణీ భాగస్వాములతో ఫండ్‌కు ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, ఈ ప్రాంతంలో మరింత సులభమైన సేవలు మరియు సహాయాన్ని అందించేందుకు ఫండ్ చేస్తున్న నిరంతర ప్రయత్నాల్లో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుంది. పిపిఎఫ్ఏఎస్ మ్యూచువల్ ఫండ్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ శ్రీ సంజయ్ ష్రాఫ్, ఇతర సహచరులతో కలిసి ఈ శాఖను ప్రారంభించారు.

# మాదాపూర్ అన్ అకాడమీ కాలేజీ ఫ్రెషర్స్ వేడుక

## - పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్






శేరిలింగంపల్లి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) : కేవలం మార్కులపైనే దృష్టి పెట్టకుండా, మంచి కమ్యూనికేషన్ నేర్చుకుంటూ,టెక్నాలజీని తెలివిగా ఉపయోగిస్తూ,ఎప్పుడూ కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తితో ఉండాలని విద్యార్థిని,విద్యార్థులకు సూచించిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. మాదాపూర్ అన్ అకాడమీ కాలేజీ ఆధ్వర్యంలో ఆశ్రయ్ కన్వెన్షన్‌లో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ముఖ్య అతిథులుగా మాజీ ఏపీ డీజీపీ నండూరి సాంబశివ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పిల్లలు ప్రస్తుత సమాజంలో జెన్ జీ యుగం నడుస్తుందని దాన్ని అనుసరిస్తూ ముందుకు సాగాలని అలాగే కఠినమైన సవాళ్లు ఎదురైనపుడు మన సామర్థ్యం ఏంటో బయట పడుతుందన్నారు,ఏఐ సోషల్ మీడియాను అవసరం ఉన్నంత మేరకే ఉపయోగించండి, ఫోన్ వాడండి కానీ అది మిమ్మల్ని బానిస చేసుకునేలా వాడొద్దు అని అన్నారు. మీరు భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారో ఇప్పుడే ఖచ్చితంగా తెలుసుకోవాల్సిన అవసరం లేదని, కొత్త విషయాలను అన్వేషిస్తు, నేర్చుకోవాలని, కేవలం మార్కుల పైనే దృష్టి పెట్టకుండా, మంచి కమ్యూనికేషన్ నేర్చుకోవాలని సూచించారు. మీ మొదటి అధ్యాయం ముగిసిందని, మీ అసలైన ప్రయాణం ఇప్పుడు ప్రారంభమవుతోందని అన్నారు. మీపై మీకు నమ్మకం కోల్పోకుండా, మీ కలలను నెరవేర్చుకోవడానికి ప్రయత్నిస్తూ, ఎప్పుడూ కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తితో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్-చైర్మన్ రమణ భూపతి, డైరెక్టర్ కృష్ణ, సీతా రామాంజనేయులు, ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి,సాహిల, శాంతి, జలదుర్గం, జనార్ధన్ రావు,లక్ష్మీ నారాయణ మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో మున్సిపల్ కార్మికులకు రక్షణగా రెయిన్‌కోట్లు

మెట్‌పల్లి, ఆగస్టు 24, ప్రజా జ్యోతి : వర్షాకాల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని విధి నిర్వహణలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెట్‌పల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రెయిన్‌కోట్లను పంపిణీ చేశారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ముఖ్య అతిథిగా పాల్గొని పారిశుద్ధ్య సిబ్బందికి రెయిన్‌కోట్లు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ.. వర్షాన్ని



సైతం లెక్కచేయకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్మికుల ఆరోగ్యం, భద్రతకు మున్సిపాలిటీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వర్షాకాలంలో విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన రక్షణ పరికరాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం, సురక్షితమైన పని వాతావరణం కల్పించడమే లక్ష్యంగా మున్సిపాలిటీ పనిచేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు బత్తుల నరేష్, గుడి కందుల అజయ్, ఖాజా అజీముద్దీన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్ నాయక్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్‌తో పాటు మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఓవర్‌లోడ్ రవాణాకు అడ్డుకట్ట వేయాలి



కొడిమ్యాల,ఆగస్ట్ 24,(ప్రజాజ్యోతి): మండలంలో ఓవర్‌లోడ్ గ్రానైట్ టిప్పర్ లారీల రాకపోకలపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు బండ నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీవో స్వరూపకు వినతిపత్రం అందజేశారు. అధిక లోడుతో గ్రానైట్ లారీలు గ్రామాల గుండా రాకపోకలు సాగించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వేములవాడ, కొండగట్టు మార్గాల్లో లారీల రాకపోకలు అధికంగా ఉండడంతో భక్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఓవర్‌లోడ్ లారీల కారణంగా పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, ప్రజల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## రైతుల ప్రయోజనాల కోసం ఎఫ్‌పీఓ ఏర్పాటు చేయాలి,

### కొత్తపేట సర్పంచ్ జి రెడ్డి మహేందర్ రెడ్డి,




ఎండపల్లి, ఆగస్ట్ 24 ప్రజా జ్యోతి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పీఓ) ఏర్పాటు చేయాలని కోరుతూ కొత్తపేట గ్రామ సర్పంచ్ జి. రెడ్డి మహేందర్ రెడ్డి సోమవారం ఎండపల్లి ఎంపీడీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేయడం వల్ల రైతులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. రైతులు వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పథకాలు, సాంకేతిక సహాయం, మార్కెట్ అవకాశాలను మరింత సులభంగా పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.రైతుల ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా ఎఫ్‌పీఓ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన

## ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ


చొప్పదండి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి): చొప్పదండి లోని శివకేశవ ఆలయానికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ వద్దూరి సరిత, వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస సోమవారం భూమి పూజ చేశారు. ఆలయ ఆవరణలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుండడంతో ప్రహరీ



నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ సరిత మాట్లాడుతూ ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మంత్రి పొన్నం ప్రభాకర్ లను కలిసి విజ్ఞప్తి చేస్తామని చెప్పారు.

## ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా దాసరి శివరాం

ఇల్లంతకుంట ఆగస్టు 24(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా దాసరి శివరాం ని సంగ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుణ్ణి సోమవారం రోజు ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్, ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మామిడి రాజు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ క్లబ్ మరింత చురుగ్గా పనిచేయాలని ఆకాంక్షించారు. దాసరి శివరాం నాయకత్వంలో ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ మరింత అభివృద్ధి సాధించి, క్రీడాకారులకు మంచి వేదికగా నిలవాలని



కోరారు.<ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజ్ శర్మ, యువజన సంఘాల అధ్యక్షులు రేగుల కార్తీక్, వార్డు సభ్యులు రాకం సుమన్, యువజన సంఘాల సభ్యులు చిట్టి ప్రదీప్ రెడ్డి, మామిడి రాజేల్లం, జక్కుల రాజు, బైరి శ్రీనివాస్, మామిడి మహేందర్, బాలు టైగర్, గంగం అనిల్, గడ్డం మహేందర్, ఎండ్ర నరేష్, నార్ల సాయిరాం, చింతకుంట శ్రీకాంత్, ఒల్లాల శ్రీనివాస్, కిసరి బాబు, అంతటి ప్రశాంత్, దాసరి రాజు, ఎర్రోజు సంతోష్ కుమార్, జేరిపోతుల దాసు, చేరాల రాహుల్, దాసరి జనార్దన్, యాస నిఖిల్, పెద్ది హరీష్, యాస సన్నీ, చెలిమెల ప్రశాంత్, తిప్పారపు ఆనంద్, రాగుల సిద్ధు, దుర్మట్ల ప్రశాంత్, కుంటాల సాయి, వెలిచాల నవీన్, వానరాసి అశ్విత్,తదితరులు పాల్గొన్నారు._


# పి ఏ సి ఎస్ చైర్మన్ పదవులపై ఉత్కంఠ

- హస్తంపై పాత సైకిల్ సవారీ నిజమేనా?
- సందిగ్ధంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

మల్యాల,ఆగస్టు 24, ప్రజా జ్యోతి : మల్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందనే విషయం రాజకీయ నాయకుల్లో ప్రజల్లో రోజు రోజుకి ఉత్కంఠ రేపుతుంది. నూక పెల్లి, పోతారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవులు ప్రకటించినప్పటికీ మల్యాల మండలంలోని తక్కళ్ళపల్లి,మల్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ పదవులను ఇప్పటికీ కేటాయించకపోవడంతో మండల కాంగ్రెస్ పార్టీలోని నాయకుల మధ్య వాడి వేడి చర్చలు నడుస్తున్నాయి. ఎవరికివారు తమ బల నిరూపణ కోసం స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వద్దకు క్యూ కడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక సీనియర్ నాయకుడు తన పరిస్థితి ఏమిటనేది తెలుసుకోవడానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర మంత్రుల టచ్ లోకి వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. తుది నిర్ణయం స్థానిక ఎమ్మెల్యే కావడంతో ఆ సీనియర్ నాయకుడికి వారు సర్ది చెప్పినట్లు తెలుస్తుంది.

### హస్తంపై పాత సైకిల్ సవారీ నిజమేనా?

కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన నుండి సీనియర్ నాయకులకు పెద్దపీట వేస్తూ అందరిని కలుపుకునే ప్రయత్నం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల్లో అసంతృప్తి ఉందని




వాదనలు వినిపిస్తున్నాయి. పార్టీ కష్టకాలంలో తమ ఉనికిని కాపాడుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ అధికారంలోకి రావడంతో తమకు పాలకవర్గాలలో అనువైన చోటు లభిస్తుందని ఆశతో ముందుకు సాగారు. కానీ మల్యాల మండలం దానికి విభిన్నంగా "హస్తంపై పాత సైకిల్ సవారి" అనే మాట కాంగ్రెస్ పార్టీ నాయకులకు నిద్ర లేకుండా చేస్తుంది. నూతన మల్యాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందరిని కలుపుకొని పార్టీ బలోపేతానికి ముందు సాగుతున్నామననే వాదన వినిపించిన వారిలో మాత్రం ఆ జంకు పోవడం లేదు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులే ఆ పార్టీలోని కార్యకర్తలను హస్తంపై పాత సైకిల్ సవారి నిజమేనా? అనే ప్రశ్నలు సంధిస్తూ వారి భవిష్యత్తుపై అంచనాలు వేసుకుంటున్నారు. దీనికి తగ్గట్టుగా తక్కళ్ళపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవికి గత టిడిపి వర్గానికి చెందిన నాయకుడు పేరు వినిపించడం, కొన్ని సమస్యల వల్ల తనను పక్కన పెట్టాల్సిన పరిస్థితి తలెత్తిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. తక్కళ్ళపల్లి,మల్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ పదవులు ప్రకటిస్తే కానీ ఈ వాదనకు పులిస్టాప్ పడే అవకాశం లేదు.

### సందిగ్ధంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే ఆలస్యం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఊహలకు రెక్కలు వచ్చినట్లు, వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ముందు సజావుగా ఉన్న రెండు సంవత్సరాల ప్రయాణం తర్వాత చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండల రాజకీయ సమీకరణలతో మేము వెనుకంజలో పడ్డామా? అన్న వాదనలు వ్యక్తం చేస్తున్నట్లు పార్టీ నాయకులలో గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనికి తోడుగా మాజీ ఎమ్మెల్సీ పార్టీని వీడి వేరో పార్టీలో చేరడం ఈ వాదనలకు బలం చేకూరుస్తుంది. సందిగ్ధంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఊహాగానాలకు చెక్ పడాలి అంటే? తక్కళ్ళపల్లి, మల్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ పదవుల కేటాయింపు తర్వాతనే సాధ్యం అవుతుంది. తాజా మాజీ చైర్మన్ కొనసాగిస్తారా? లేదా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు పట్టం కడతారా? ప్రజల నాడిని బట్టి పదవి కేటాయిస్తారా? అన్న సందిగ్ధంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ పదవుల ప్రకటన అనంతరం మండలంలోని రాజకీయాల్లో పెను మార్పు జరగనున్నట్లు ప్రజలు పెద్ద ఎత్తున చర్చిస్తున్నారు. దీనికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం,స్థానిక ఎమ్మెల్యే ఎలా? ఆచితూచి అడుగులు వేస్తారో వేచి చూడాల్సి ఉంది. పాలకవర్గాలకు సంబంధించిన కేసు హైకోర్టులో ఉండడం దీనికి కొసమెరుపు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మెట్‌పల్లి, ఆగస్టు 24,ప్రజా జ్యోతి: మున్సిపాలిటీలోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రిని మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు కోరారు. ఈ సందర్భంగా కార్మికుల పక్షాన పలు డిమాండ్లను చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్, సి డి ఎం ఏ అధికారిక సర్క్యులర్ నంబర్ 1036113/2026/జి 2 ప్రకారం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల వివరాలను ఈపీఎఫ్ , ఈ ఎస్ ఐ పోర్టల్‌లో అప్డేట్ చేసి, ప్రతి కార్మికుడికి పీఎఫ్ స్టేట్‌మెంట్లు (స్లిప్పులు) అందించాలని కోరారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులకు విధి నిర్వహణలో అవసరమైన మాస్కులు, గ్లౌజులు, నూనె, సబ్బులు, చెప్పులు క్రమం తప్పకుండా అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు జీతం కోత లేకుండా ఏడాదికి 15 రోజుల సాధారణ సెలవులు మంజూరు చేయాలని, వారానికి ఒక రోజు వీక్లీ ఆఫ్, ఏడాదికి 8 జాతీయ పండుగ సెలవులు



కల్పించాలని కోరారు. కార్మికుల హక్కులు, సంక్షేమం విషయంలో మున్సిపల్ అధికారులు సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ నిబంధనల మేరకు సమస్యలను పరిష్కరించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక జిల్లా అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్, మెట్‌పల్లి కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్, మధురమ్మ, నరసయ్య, పోస లక్ష్మి తో పాటు కౌన్సిలర్లు అజీమ్, అజయ్, శానిటరీ ఇనస్ప◌ెక్టర్ సురేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికులకు ఐడి కార్డులు పంపిణీ చేసిన ఎక్సైజ్ సిఐ

ఇల్లంతకుంట ఆగస్టు 24(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని 11 మంది గీతా కార్మికులకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎక్సైజ్ సీఐ ఎం శ్రీనివాస్ సోమవారం రోజు పెన్షన్ దరఖాస్తుల కోసం గీత కార్మికులకు ఐడి కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ



అర్హులైన గీతా కార్మికులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవలని గీత కార్మిక సంఘ సభ్యులను కోరారు. 50 సంవత్సరములు నిండిన గీతా కార్మికులు ఐడి కార్డు కలిగి ఉన్నటువంటి వారు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవలనీ గీతా కార్మిక సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై బత్తిని ప్రణీత్ గౌడ్, ఇల్లంతకుంట గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు అంతటి రమేష్ గౌడ్, కోశాధికారి ముంజ భాస్కర్, సారా రమేష్, కొయ్యడ రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రతే లక్ష్యం... డ్రైవర్లకు యూనిఫామ్‌లు అందజేత

### రహదారి భద్రతపై డ్రైవర్లకు అవగాహన

సుల్తానాబాద్, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి): విద్యార్థుల సురక్షిత ప్రయాణానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ఇండియన్ పబ్లిక్ పాఠశాల యాజమాన్యం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పాఠశాలలో పనిచేస్తున్న డ్రైవర్లకు యూనిఫామ్‌లను అందజేయడంతో పాటు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పాటించాలని, ముఖ్యంగా పాఠశాల వాహనాలను నడిపే డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిర్ణీత వేగ పరిమితిని మించకుండా వాహనాలను నడపాలని, విద్యార్థులు ఎక్కే సమయంలో, దిగే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.వాహనాల్లో విద్యార్థుల భద్రతకు సంబంధించిన అన్ని అంశాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని, వాహనాల పరిస్థితిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని తెలిపారు. రహదారిపై ఇతర వాహనదారులు, పాదచారులు, విద్యార్థుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించేలా డ్రైవర్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాల విద్యార్థుల విద్యతో పాటు వారి భద్రతకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పాఠశాల బస్సుల్లో విద్యార్థుల ప్రయాణం సురక్షితంగా ఉండేలా డ్రైవర్లకు ఎప్పటికప్పుడు సూచనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్లు యూనిఫామ్ ధరించడం వల్ల పాఠశాల వాహన సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన సేవా భావం






కల్పించారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ కార్యక్రమంలో పాల్గొని డ్రైవర్లకు యూనిఫామ్‌లు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ.. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని అన్నారు. పాఠశాల బస్సుల్లో ప్రయాణించే విద్యార్థులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరేలా డ్రైవర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో రహదారి పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్తగా వాహనాలను నడపాలని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో మర్యాదగా వ్యవహరిస్తూ పాఠశాల ప్రతిష్ఠకు అనుగుణంగా విధులు నిర్వహించాలని సూచించారు.అలాగే వర్షాలు, రద్దీ ప్రాంతాలు, పాఠశాల సమయాల్లో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వాహనాలను మరింత జాగ్రత్తగా నడపాలని సూచించారు. విద్యార్థుల సురక్షిత ప్రయాణం కోసం పాఠశాల యాజమాన్యం, డ్రైవర్లు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని చైర్మన్, ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత మేనేజర్ శివ,పాఠశాల సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ: క్షేత్రస్థాయిలో ఈవో, డీఈవోల తనిఖీలు

### భీమేశ్వర స్వామి భక్తులకు అసౌకర్యం కలగొద్దు: అధికారుల కఠిన ఆదేశాలు

వేములవాడ,ఆగస్ట్,24:ప్రజాజ్యోతి. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి సన్నిధికి సోమవారం భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. స్వామివారి దర్శనార్థం తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి, డీఈవో నవీన్ కుమార్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యవేక్షించి ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ ప్రాంగణమంతా కలియదిరిగిన అధికారులు ప్రధానంగా క్యూలైన్లు, డొనేషన్ కౌంటర్లను తనిఖీ చేశారు. క్యూలలో వేచి ఉన్న భక్తులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, ఎదురవుతున్న సమస్యలను



అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ.. కోడె మొక్కుల ప్రాంగణంలో రద్దీని క్రమబద్ధీకరించేందుకు వెంటనే బారికేడ్లు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కోడె కట్టే భక్తులు వెళ్లే ఎగ్జిట్ గేటు గుండా ఇతరులను ఎవరినీ లోపలికి అనుమతించవద్దని విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డులు, ఎస్పీఎఫ్ సిబ్బందికి స్పష్టం చేశారు. ఆలయ ప్రాంగణంలో లేదా కొబ్బరికాయలు కొట్టే ప్రదేశంలో భక్తుల వద్ద డబ్బులు డిమాండ్ చేసినా, అక్రమ వసూళ్లకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఆలయ ఏఈవో జయకుమారి, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఎస్పీఎఫ్ భద్రతా సిబ్బంది మరియు ఇతర ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ వివరాలను ఆలయ పీఆర్ఓ పెరిక శ్రీనివాస్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- మృతులకు నివాళు అర్పించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

వేములవాడ,ఆగస్ట్,24:ప్రజాజ్యోతి. చందుర్తి మండలం లింగంపేట గ్రామ పరిధిలో శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం మృతి చెందిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన షాదుల్లా కుటుంబం వివాహ వేడుకకు హాజరయ్యేందుకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన రక్తసంబంధీకులు నలుగురు మృతి చెందారు. ప్రమాదంలో షాదుల్లాతో పాటు ఆయన భార్య హసీనా, మరో హసీనా, పదో తరగతి చదువుతున్న చిన్నారి మృతి చెందడం బాధాకరమని విప్ పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించినప్పటికీ, పరిస్థితి విషమించడంతో ఒక్కొక్కరుగా మృతి చెందారని తెలిపారు.
వేములవాడ పట్టణంలోనీ ఏరియా ఆసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బిగితే పరామర్శించి, ఓదార్చారు. మృతదేహాలకు నివాళి అర్పించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందజేస్తామని తెలిపారు..
ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు ముందు, వెనుక సీట్లలో ఉన్నప్పటికీ సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు.
రాష్ట్ర పోలీసు శాఖ ప్రయాణికుల భద్రత పై అవగాహన కల్పించడానికి అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించిందని తెలిపారు...ఇంటి నుంచి బయలు దేరిన ప్రతి ఒక్కరూ తమ కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారనే విషయాన్ని గుర్తుంచుకుని సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఒకే ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు రక్తసంబంధీకులు మృతి చెందడం అత్యంత బాధాకరమైనందన్నారు., మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవండుతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు... ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించి, వేగ నియంత్రణ పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలి అని విప్ విజ్ఞప్తి చేశారు..
ఎస్పీమాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు.చందుర్తి మండలం లింగంపేట గ్రామ పరిధిలో శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదానికి గల సంబంధిత అధికారులతో సమీక్షించి, ప్రమాదం జరిగిన తీరు, రహదారి పరిస్థితులు, ఇతర సాంకేతిక అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపడతామన్నారు.అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, వాహనదారులను అప్రమత్తం చేసేందుకు అక్కడ సైన్ బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అతివేగం కారణంగా వాహనం అదుపుతప్పి ప్రమాదం జరిగినట్లు తెలిపారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం జిల్లాలో రోడ్డు




ప్రమాదాలు 12 శాతం తగ్గాయని, ప్రమాదాలు తగ్గాయని, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు మద్యం సేవించి వాహనాలు నడపడం,ఓవర్ స్పీడ్స్,హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం,రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, మైనర్ డ్రైవింగ్ అని అన్నారు.ఈ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ - ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. వేంసూరు మండలం లింగపాలెం ఎస్సి కాలనీ వాసులు గ్రామపంచాయతీలో నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది కొత్త ఇల్లు నిర్మాణం చేపట్టుట కొరకు గ్రామ పంచాయతీ రోడ్డు ఇరువైపుల డ్రైనేజీ లను పూడ్చివేశారని, డ్రైన్ లో అక్రమంగా బోరు వేసారని, ఈ పరిస్థితులకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం వైఎస్సార్ నగర్ కాలనీ కు చెందిన కాలనీ వాసులు అంబేద్కర్ విగ్రహం ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమించేందుకు ఆగస్టు 23న అర్ధరాత్రి సేవా లాల్ విగ్రహం పెట్టడం జరిగిందని, గొడవలు అయ్యే అవకాశం ఉన్నదని, ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు .వైరా మండలం గన్నవరం గ్రామానికి చెందిన అశోక్ తాను ఆధార్ ఆపరేటర్ సూపర్వైజర్ పరీక్షలో ఉత్తీర్ణుడై ఉన్నానని, తనకు ఆధార్ సేవలు అందించేందుకు వీలుగా అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈడీఎం కు రాస్తూ పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి షాదిఖాన కమిటీ చైర్మన్గా ఎండి యాకూబ్





కారేపల్లి, ఆగస్టు 24, ప్రజా జ్యోతి: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల షాదిఖాన కమిటీసభ్యులను నియమించారు. ఈ కమిటీకి సంబంధించిన ధృవీకరణ పత్రాలను సోమవారం సింగరేణి మండల మెజిస్ట్రేట్ రెవెన్యూ అధికారి కి అందజేయడం జరిగింది. నియమించిన నూతన కమిటీ చైర్మన్, ఎండీ యాకుబ్ అలీ. వైస్ చైర్మన్, షేక్ మజీద్ పాషా (షేరు), కార్యదర్శి, ఎండీ సల్మా, సభ్యులు, షేక్ యాకుబ్ పాషా, షేక్ ఖదీర్ లు నియమించబడ్డారు. నియామక పత్రాలను స్థానిక ఎమ్మార్వో ఓరిగంటి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కమిటీ చైర్మన్ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడ్డ చైర్మన్ ఎం డి యాకూబ్ అని మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ షాదీ ఖానాకు చైర్మన్గా నన్ను నియమించినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు. నా శక్తి వంచన లేకుండా షాదీ ఖానా అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ), మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ ఎండీ హనీఫ్, నాయకులు బద్దులాల్, షేక్ షఫీ, షేక్ సద్దాం హుస్సేన్, షేక్ ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంజేపీ బీసీ గురుకుల విద్యార్థులు

# బాల్ బ్యాడ్మింటన్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపిక

☆ ఉమ్మడి జిల్లా పోటీల్లో సత్తా చాటిన చరణ్ దీప్, ఉదయ్ కిరణ్



అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి): అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకుల కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వరరావు తెలిపారు. కల్లూరులోని పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ బాల, బాలికల ఎంపిక పోటీల్లో కళాశాలకు చెందిన ఎం. చరణ్ దీప్, ఉదయ్ కిరణ్‌లు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి సీహెచ్. రాంబాబు అభినందించారు. రాష్ట్ర స్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ జట్టుకు ఎంపికై కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులను జిల్లా సమన్వయ అధికారిణి బ్యాలా రాణి, కళాశాల ఏటీపీ శివరామకృష్ణ, డిప్యూటీ వార్డెన్ శ్రీనివాసరావు, పీడీ డాక్టర్ రఘువరన్, అధ్యాపక బృందం అభినందించారు.

# అక్రమ పశువుల తరలింపుపై పోలీసుల కొరడా

☆ మినీ వ్యాన్ సీజ్.. ఐదు పశువులు స్వాధీనం





అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి): అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని అన్నపురెడ్డిపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల్లో పశువులను కొనుగోలు చేసి సూర్యాపేటలోని పశువుల సంతకు తరలించి, అక్కడి నుంచి హైదరాబాద్‌లోని కబేళాల నిర్వాహకులకు విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు పోలీసులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో అబ్బుగూడెం గ్రామంలో అనుమతులు లేకుండా మినీ వ్యాన్‌లో ఐదు పశువులను తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. మినీ వ్యాన్‌ను సీజ్ చేసి, పశువులను తరలిస్తున్న బానోత్ నరసింహారావు, మాలోతు బిలియాలను అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న ఐదు పశువులను పాల్వంచలోని గోశాలకు తరలించారు. పశువులను అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయసింహారెడ్డి తెలిపారు. అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# నేడు జిల్లాల్లో ప్రత్యేక వనమహోత్సవ కార్యక్రమం

☆ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

☆ వన మహోత్సవంలో నిర్దేశించిన లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలి

☆ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి

☆ ఖమ్మం జిల్లాలో 31.30 లక్షల లక్ష్యానికి గాను 20.90 లక్షల మొక్కలు నాటి 67 శాతం లక్ష్యం పూర్తి

☆ ఆగస్టు 25న మంగళవారం ఖమ్మం జిల్లాలో ఒకే రోజు లక్ష మొక్కలు నాటేలా కార్యాచరణ





ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 25న మంగళవారం భారీ స్థాయిలో మొక్కలు నాటే ప్రత్యేక వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల్లో పచ్చదనం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లను, డిఎఫ్ఓ లను ఆదేశించారు. వన మహోత్సవ కార్యక్రమంపై సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఎఫ్ఓలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరంలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించగా, ఇప్పటి వరకు 9.06 కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు. తక్కువ ప్రగతి సాధించిన జిల్లాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. మేడ్చల్ జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 9 శాతం లక్ష్యం మాత్రమే పూర్తయిందని, హెచ్ఎండీఏ, సూర్యాపేట, 3 గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్లు, సంగారెడ్డి ప్రాంతాల్లో 50 శాతం కంటే తక్కువ లక్ష్యం పూర్తయిందని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో లక్ష్య సాధనకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వేగంగా మొక్కలు నాటాలని ఆదేశించారు. వన మహోత్సవంలో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మంత్రి సూచించారు. మొక్కల మనుగడ శాతం అధికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా మొక్కలు చనిపోతే వెంటనే వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటాలని అన్నారు. ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని, మొక్కల పరిస్థితిపై ప్రతిరోజూ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు, రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ అనుకూల వాతావరణాన్ని పూర్తిగా వినియోగించుకొని పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని మంత్రి సూచించారు. సెప్టెంబర్ చివరి నాటికి అన్ని లక్ష్యాలను పూర్తి చేసేలా కలెక్టర్లు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా ఆగస్టు 25న మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో భారీ స్థాయిలో సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి ప్రాంతానికి స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి, ప్రజా ప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, యువత, ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. మంగళవారం నిర్వహించే సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం ద్వారా జిల్లాలో చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమాలపై ప్రజలకు మంచి సందేశం వెళ్లేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను వ్యక్తిగతంగా ఆహ్వానించి కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న భూములను గుర్తించి మొక్కలు నాటాలని, పట్టణ ప్రాంతాల్లో సాధ్యమైన చోట అర్బన్ ఫారెస్ట్రీని ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. దేవాలయ పరిసర ప్రాంతంలో, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో కూడా ప్రణాళికా బద్ధంగా మొక్కలు నాటాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ ప్రాంతాల్లో నీటి సౌకర్యం కల్పించాలని, అవసరమైన మొక్కలను సకాలంలో తరలించాలని, నాణ్యమైన మొక్కలను మాత్రమే నాటాలని మంత్రి ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించి, మీడియాను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో 67 శాతం లక్ష్యం పూర్తి జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో వన మహోత్సవం క్రింద 31.30 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు సుమారు 20.90 లక్షల మొక్కలు నాటి 67 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. మంత్రి సూచనల మేరకు మంగళవారం జిల్లాలో భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇప్పటికే 2 లక్షలకు పైగా గుంతలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మంగళవారం ఒకే రోజు 1 లక్ష మొక్కలు నాటేలా లక్ష్యంగా పెట్టుకున్నామని, ఖమ్మం నుంచి వ్యవసాయ శాఖ మంత్రి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మండల, గ్రామ స్థాయిల్లో కూడా ప్రత్యేకంగా మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, పాఠశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ మంగళవారం 1 లక్ష మొక్కలు నాటే లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని ఆదేశించారు. మండలాల వారీగా స్పష్టమైన లక్ష్యాలు కేటాయించి, ముందస్తు ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించాలని డిఎఫ్ఓకు సూచించారు. కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, అన్ని వర్గాల ప్రజలను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ డీఆర్‌డీఓ బి. శిరీష, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగులు సాలరీ బ్యాంక్ అకౌంట్ ద్వారా

# లభించే ప్రయోజనాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

☆ అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

☆ సాలరీ అకౌంట్ ద్వారా లభించే భీమా, బ్యాంకింగ్ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలి

☆ సహజ మరణానికి రూ.10 లక్షలు, ప్రమాదవశాత్తు మరణానికి రూ.1 కోటి, విమాన ప్రమాదానికి రూ.1.60 కోట్ల వరకు భీమా రక్షణ

☆ శాశ్వత పూర్తి వైకల్యానికి రూ.1 కోటి, పాక్షిక వైకల్యానికి రూ.80 లక్షల వరకు భీమా కవరేజ్

☆ ప్రతి ఉద్యోగి తన ఎస్‌బీఐ ఖాతాను ఎస్జీఎస్పి ఖాతాగా కొనసాగుతోందో లేదో పరిశీలించుకోవాలి


☆ శాలరీ అకౌంట్ లాభాలపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ప్రభుత్వ ఉద్యోగులకు సాలరీ బ్యాంక్ అకౌంట్ ద్వారా అందుతున్న భీమా, బ్యాంకింగ్ తదితర ప్రయోజనాలపై ప్రతి ఉద్యోగి పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సూచించారు. సోమవారం ప్రజావాణి అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యోగులకు సాలరీ అకౌంట్ ప్రయోజనాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బ్యాంకులతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ద్వారా ఉద్యోగుల సాలరీ అకౌంట్ లకు భీమా ప్రయోజనాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఉద్యోగి విధి నిర్వహణలో ఉండగా సహజ మరణం సంభవిస్తే రూ.10 లక్షల వరకు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.1 కోటి వరకు, విమాన ప్రమాదంలో మరణిస్తే రూ.1.60 కోట్ల వరకు భీమా రక్షణ లభిస్తుందని తెలిపారు. శాశ్వత పూర్తి వైకల్యానికి రూ.1 కోటి వరకు, శాశ్వత పాక్షిక వైకల్యానికి రూ.80 లక్షల వరకు భీమా కవరేజ్ అందుబాటులో ఉందని వివరించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న స్టేట్ గవర్నమెంట్ శాలరీ ప్యాకేజీ (ఎస్జీఎస్పీ)లో ఉద్యోగుల నికర నెలవారీ వేతనం ఆధారంగా రోడియం, ప్లాటినం, డైమండ్, గోల్డ్, సిల్వర్ అనే ఐదు కేటగిరీలు ఉన్నాయని తెలిపారు. రూ.2 లక్షలకు పైగా వేతనం పొందే వారికి రోడియం, రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు ప్లాటినం, రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు డైమండ్, రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు గోల్డ్, రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు వేతనం పొందే వారికి సిల్వర్ కేటగిరీలు వర్తిస్తాయని వివరించారు. ఉన్నత విద్య, బాలిక వివాహ ప్రయోజనాలు సాలరీ అకౌంట్ ద్వారా ఉన్నత విద్యకు రూ.10 లక్షల వరకు, బాలిక వివాహానికి రూ.10 లక్షల వరకు ప్రయోజనం అందుబాటులో ఉందని తెలిపారు. బాలిక వివాహ ప్రయోజనం 18 నుంచి 25 సంవత్సరాల వయస్సు గల గరిష్టంగా ఇద్దరు బాలికలకు వర్తిస్తుందని వివరించారు. బ్యాంకింగ్ సౌకర్యాల్లో భాగంగా లాకర్ ఛార్జీలపై 50 శాతం రాయితీ, ఎస్‌బీఐ ఏటీఎంలలో అపరిమిత ఉచిత లావాదేవీలు, నెలకు 25 లీవుల మల్టీ-సిటీ చెక్‌బుక్, రూ.50 వేల థ్రెషోల్డ్‌తో ఆటో స్వీప్ సదుపాయం, నిర్దిష్ట సేవలపై ఉచిత ఛార్జీలు, డీడీ/ఆర్‌టీజీఎస్/నెఫ్ట్ ద్వారా నాలుగు రెమిటెన్స్‌ల వంటి ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. రూపే డెబిట్ కార్డు ద్వారా అర్హత కలిగిన ఉద్యోగులకు దేశీయ విమానాశ్రయ లాంజ్ సదుపాయం, అంతర్జాతీయ లాంజ్ సదుపాయం, మేక్‌మై ట్రిప్‌పై 10 శాతం రాయితీ, వార్షిక ఆరోగ్య పరీక్ష, అర్హత కలిగిన ఉన్నత కేటగిరీ కార్డులకు ఒక సంవత్సరం అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ వంటి అదనపు ప్రయోజనాలు అందుబాటు లో ఉన్నాయని తెలిపారు. కార్డు ద్వారా రూ.10 లక్షల వరకు వ్యక్తిగత ప్రమాద, వైకల్య బీమా, రూ.1 కోటి వరకు విమాన ప్రమాద బీమా కూడా లభిస్తుందని వివరించారు. ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కూడా ప్రయోజనాలు కల్పించే రిష్తే అకౌంట్ సూట్ క్రింద గరిష్టంగా నాలుగు ప్రత్యేక కుటుంబ ఖాతాలు తెరవవచ్చని తెలిపారు. ప్రతి ఖాతాకు ఉచిత డెబిట్ కార్డు, లాకర్ అద్దెలో 10 శాతం రాయితీ, ప్రతి వయోజన కుటుంబ సభ్యునికి రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా వంటి ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. ప్రతి ఉద్యోగి తన సాలరీ అకౌంట్ ను పరిశీలించుకోవాలి. ప్రతి ఉద్యోగి తన ఎస్‌బీఐ ఖాతా సాలరీ అకౌంట్ గా కొనసాగుతోందో లేదో తప్పని సరిగా పరిశీలించుకోవాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సూచించారు. శాలరీ అకౌంట్ ద్వారా లభించే అన్ని ప్రయోజనాలను ఉద్యోగులు పూర్తిగా తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని, ఖాతా విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత బ్యాంకు మేనేజర్లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. అందరు ఉద్యోగులకు సాలరీ అకౌంట్ ప్రయోజనాలపై అవగాహన కల్పించాలి. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన శాలరీ అకౌంట్ ద్వారా పొందుతున్న ప్రయోజనాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సాలరీ అకౌంట్ ప్రయోజనాలపై సందేహాలు ఉన్న ఉద్యోగులు బ్యాంకు మేనేజర్లను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని తెలిపారు. అన్ని కార్యాలయాల్లోని సిబ్బందికి ఈ శాలరీ ప్యాకేజీకి సంబంధించిన సమాచారాన్ని అందించాలని సూచించారు. సాలరీ అకౌంట్ సంబంధిత వివరాలు, సందేహాల నివృత్తి కోసం ఐడీఓసీ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ సునీతను 9573350305 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌బీఐ ఆర్‌బీఓ చీఫ్ మేనేజర్ రామ్ బరణ్, ఎల్డిఎం రవి ప్రసాద్, ఎస్‌బీఐ జెడ్పీ బ్రాంచ్ మేనేజర్ ఇబ్రహీం, రోటరీ నగర్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ గౌతమి, ట్రెజరీ బ్రాంచ్ మేనేజర్ సునీత, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టుక, మరణ, పెండ్లి ఏదైనా వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోండి: ఎమ్మార్వో వెంకటేశ్వర్లు



కారేపల్లి, ఆగస్టు 24, ప్రజా జ్యోతి: పుట్టుక, మరణము, వివాహము ఏదైనా వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సింగరేణి మండల రెవెన్యూ అధికారి ఓరుగంటి వెంకటేశ్వర్లు అన్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. 6.8.2026 నుండి ఎవరైనా పుట్టినచో, ఎవరైనా చనిపోయిన, ఎవరైనా పెళ్లి చేసున్న వెంటనే పంచాయతీ కార్యదర్శి వద్ద నమోదు చేయించుకుని సర్టిఫికేట్ పొందండి, ఆలస్యం చేసినచో అట్టి పుట్టిన, మరణించిన, పెళ్లయిన తేదీ నుండి రెండు సంవత్సరాల లోపు ఆర్డీవో అనుమతితో, రెండు సంవత్సరాలు దాటితే ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ అనుమతితో సర్టిఫికెట్ పొందవలసి ఉంటుంది. కాబట్టి మండల పరిధిలోని ప్రజలు ఎవరు కూడా ఆలస్యం చేయకుండా వెంటనే నమోదు చేయించుకోండి. 2025 లో పుట్టిన/చనిపోయిన/వివాహం అయిన వారికి అవకాశం కలదు. 2025 కంటే ముందు వారు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వారి అనుమతి తో సర్టిఫికెటు పొందవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ అధిష్టానం పరిశీలనలో
## కొండా సుష్మిత వ్యవహారం

మొదటిపేజీ తరువాయి..

ప్రిలిమినరీ రిపోర్ట్‌ను ఎఐసిసికి అందజేశామని.. డిటైల్డ్ రిపోర్ట్ వచ్చాక పెద్దలు ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. కాంగ్రెస్ పెద్ద పార్టీ కాబట్టి చెప్పుకునే స్వేచ్ఛ ఎక్కువ ఉంటుందని మహేశ్ తెలిపారు. స్వేచ్ఛ హద్దులు దాటితే క్రమశిక్షణ చర్యలు తప్పవని.. తనతో సహ అందరూ హద్దుల్లో ఉంటే మంచిదన్నారు. ప్రతి కుటుంబంలో సమస్యలు ఉన్నట్టుగానే కాంగ్రెస్ కుటుంబంలో కూడా ఉంటాయన్నారు. 'కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తకు న్యాయం జరుగుతుంది.. ఇది సీఎం మాట, నా మాట, మీనాక్షి నటరాజన్ మాట. ఎవ్వరికీ కూడా 100 శాతం న్యాయం చేయలేం.. నేను వాస్తవాలు మాట్లాడతా. 70 శాతం పదవులు పాత కాంగ్రెస్ నాయకులకే దక్కేలా అధిష్టానం హామీ ఇచ్చింది. ములుగులో మంత్రి సీతక్క పాత నాయకులకే పదవులు ఇచ్చారని తెలిపారు. సోషల్ మీడియాలో బిఆర్ఎస్, బిజెపిలు కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నాయని మహేశ్ మండిపడ్డారు. సోషల్ మీడియాపై కేటీఆర్ ఆశలు పెట్టుకున్నారని.. కత్తి దూసినోడు కత్తికే చనిపోతాడు అన్నట్టు కేటీఆర్‌ను సోషల్ మీడియానే ఖతం చేస్తుందని వ్యాఖ్యానించారు. పదేళ్లు బిఆర్ఎస్ చేసిన దోపిడీ, భూ దందా, అరాచక పాలనను ప్రజలు మర్చిపోలేదన్నారు. మల్లన్నసాగర్ కట్టేటప్పుడు ఎంతమందిపై కేసులు పెట్టి జైలుకి పంపారో జనాలు మర్చిపోలేదని తెలిపారు. ప్రధాని మోదీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో మెదక్ ఎంపీ రఘునందన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉన్న ఉద్యోగాలు తీసేసిన ఘనత ప్రధాని మోదీది అంటూ విరుచుకుపడ్డారు. మోదీ హవా తగ్గిందని.. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఆయన ఇంటికి పోక తప్పదన్నారు. ప్రజలు 39 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హోదా ఇస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలలో ప్రజాస్వామ్య తక్కువన్నారు. దళితుడు రాజయ్య డిప్యూటీ సీఎంగా ఉంటే రాత్రికి రాత్రే పదవి నుంచి తొలగించారని, ఈటల రాజేందర్‌ను మెడ పట్టి గెంటేశారని మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

## దివ్యాంగులకు కొనసాగించొచ్చు

మొదటిపేజీ తరువాయి..

షాదీ ముబారక్ పథకాల కింద దివ్యాంగ వధువులకు అందిస్తున్న అదనపు సాయాన్ని కొనసాగించేందుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో వీరికి ఈ పథకాల వర్తింపుపై విధించిన స్టేను హైకోర్టు సోమవారం ఎత్తివేసింది. దివ్యాంగులకు మినహా మిగిలిన వారికి ఈ రెండు పథకాలపై విధించిన స్టే కొనసాగుతోందని స్పష్టం చేసింది. అయితే దీనిపై వాదనలు వినిపించడానికి రాష్ట్ర ప్రభుత్వం రెండు వారాల గడువు కోరింది. ఈ




పథకాల కింద సాధారణ లబ్దిదారులతో పోలిస్తే దివ్యాంగ వధువులకు 25 శాతం అదనంగా ఆర్థిక సాయం అందించేలా గతంలో ప్రభుత్వం జీవో జారీ చేసింది. సోమవారం ఈ పథకాల అమలుపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. దివ్యాంగుల హక్కుల చట్టం నిబంధనలకు అనుగుణంగానే ఈ ప్రత్యేక ఆర్థిక సాయాన్ని అందిస్తున్నట్లు హైకోర్టు ధర్మాసనానికి స్పష్టం చేశారు. ప్రభుత్వ వాదనలతో ధర్మాసనం ఏకీభవించింది. దీంతో దివ్యాంగ వధువులకు ఈ పథకాల కొనసాగింపునకు ఆదేశించింది.

## శ్రీశైలం నీళ్లు ఎత్తిపోస్తుంటే ఏం చేస్తున్నారు?

**నీటిని ఎత్తిపోస్తుంటే చోద్యం చూస్తున్న ప్రభుత్వం**
**మండిపడ్డ మాజీమంత్రి నిరంజన్ రెడ్డి**

హైదరాబాద్,ఆగస్ట్24(ప్రజాజ్యోతి): కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిలువునా దోచుకుంటోందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. నీటిమట్టాలు తక్కువగా ఉన్నా వివిధ ఛానళ్ల ద్వారా నీళ్లను ఎపి తరలిస్తున్నా తెలంగాణ చోద్యం చూస్తోందని అన్నారు. తెలంగాన భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జలయజ్ఞంలో భాగంగా ప్రారంభించిన వెలిగొండ ప్రాజెక్టు. ఒకవైపు శ్రీశైలం ప్రాజెక్టులో నీటిమట్టం 854 లెవల్‌లో గేట్లు తెరిస్తే పోతిరెడ్డి పాడు, పక్కన మల్యాల, హంద్రినీవా ఇది ఒక సిస్టమ్.. మరోవైపు అదే శ్రీశైలం ప్రాజెక్టులో 840 అడుగుల వద్దే ఒక టన్నెల్ 19.2 కిలోమీటర్ల టన్నెల్‌ను తవ్వి ముందుకు తీసుకొని పోయి రిజర్వాయర్‌ను కట్టారు. దాని పేరు నల్లమల సాగర్ అని అన్నారు. 43 టీఎంసీల యూజబుల్ వాటర్




అని వాళ్లు లెక్క చెబుతున్నరు. కానీ అది 53 టీఎంసీల రిజర్వాయర్. కట్టేశారు.. టన్నెల్స్ అయిపోయాయి. ఇప్పుడు వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి టన్నెల్ దగ్గర ఉండేట్వంటి అప్రోచ్ కెనాల్ అక్కడుండే గేట్లు తెరిస్తే చాలు.. శ్రీశైలం నీళ్లు 854 లెవల్ పోతిరెడ్డిపాడు అయిపోగానే.. శ్రీశైలం 854 లెవల్‌కు డౌన్ అయింది అంటే 840 లెవల్‌లో ఉండే వెలిగొండ రిజర్వాయర్ ద్వారా నీళ్లు తీసేస్తరు. నాలుగున్నర లక్షల ఎకరాల కోసం ప్రకాశం జిల్లా మార్కాపురం ఏరియా, నెల్లూరు, కడప జిల్లా కలిపి 33 మండలాల్లో నాలుగున్నర లక్షల ఎకరాలకు ఉద్దేశించినట్వంటి ఈ వెలిగొండ ప్రాజెక్టును ఆగస్టు 31న వాళ్లు ప్రారంభోత్సం చేసుకోవడానికి ఏర్పాటు చేసుకుంటున్నరు. ఎక్కడ పడుకుంటున్నవ్ రేవంత్ రెడ్డి.. ఎక్కడున్నవ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఏం చేస్తున్నరు మీరు.. ? అని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. ఉన్న నీళ్లు నల్లగొండకు, పాలమూరుకు ఇయ్యనీకే చేతనైతలేదు. పాలమూరు-రంగారెడ్డి తయారై ఉన్న సిస్టమ్‌ను ఆపరేట్ చేయడానికి చేతనైతలేదు మీకు.. మిగిలిన పనులు పూర్తి చేయనీకి చేతనైత లేదు. అది కూడా మనం దిగువన పెట్టిన వనరు. వాళ్లకు 854 లెవల్, 840 లెవల్ వచ్చే కంటే ముందే 802లో ఉండే సిస్టమ్‌ను వాడుకునేట్వంటి తెలివిలేని, చేతగాని అసమర్థ ప్రభుత్వం ఇదన్నారు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. అసమర్థత ముఖ్యమంత్రి, అసమర్థ సాగునీటి మంత్రి, జిల్లా మంత్రులకు సోయే లేదు.. ఈ విషయాల మీద అవగాహనే లేదు. వీళు శ్రీశైలం దగ్గరకు పోయి ధర్నా చేస్తరట. మీళ్లు ఒక ప్రభుత్వంగా చేయాల్సింది ఏది.. ఏపీ ప్రభుత్వం ఆగడాల మీద కేంద్ర జలశక్తి దగ్గరనో, కృష్ణా వాటర్ బోర్డు మేనేజ్‌మెంట్ దగ్గరనో చట్టపరంగా అవసరమైతేనో మీరు ఆందోళన చేయాలి కదా.. మీ ఆందోళ రికార్డు చేయాలి కదా అన్నారు. ఇది కాకుండా ప్రభుత్వంలో ఉండే మంత్రి అక్కడికి పోయి ధర్నా చేస్తడట. పిల్లను సంకలో పెట్టుకుని ఊరంతా దేవులాడిండట వెనకటికి ఎవడో.. శ్రీశైలం నీళ్లు నీ దగ్గర ఉన్నయి వాడమంటే వాడటం చేతనైత లేదు కానీ.. వాళ్లు కట్టిన ప్రాజెక్టులు, కట్టదానికి పూనుకున్న ప్రాజెక్టులు ఎలాంటి అనుమతులు లేనివి. నీటి కేటాయింపులు లేనివి. రేపు బ్రిజేశ్‌కుమార్ ÷నైల్ అవార్డులో వాళ్లకు కేటాయింపులు ఏ మేరకు జరుగుతాయో ఆ మేరకు వాళ్ల వాళ్ల సిస్టమ్స్‌ను వాడుకుంటరు. ఆ సిస్టమ్‌ను మనం పోయి చేయగలిగేదం లేదు. కానీ మనకు కేటాయించిన మందమైనా వాడుకునేందుకు సిస్టమ్‌ను మీరెందుకు పెండింగ్‌లో పెట్టినట్టు అని ప్రశ్నించారు.

# ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పౌష్టికాహారం

### సంప్రలైజ్డ్కమ్యూ నిటీ కిచెన్ ప్రారంభించిన మంత్రి దుద్దిరాల శ్రీధర్ బాబు







శేరిలింగంపల్లి, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి): ఈ అత్యా ధునిక సంప్రలైజ్డ్ కమ్యూ నిటీ కిచెన్ ద్వవ రా పెద్దరల్లల జిల్లలలోని 14 మండల్లలు భూపాలర ల్లలజిల్లలలోని 5 మండల్లలోలని 694 పాఠశాలలు, 17 జూనియర్ కళాశాలలోల చదువుతున్న 40,052 మంద ప్రభుత్వ పాఠశాల విద్యూర్థులకు పౌష్టికాహార ప్◌క్ఫ్సాస్టిఅందుతుంద. మంథని, ఆగస్టి24, సోమవారం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహార ప్◌క్ఫ్సాస్టి అందంచందుకు పెద్దరల్లి జిల్లి మంథనిలో హరే కృష్ణమ్యమ్మంట్ ఛారిరబుల్ ఫండేష్న ఇండియా, ఆధ్వర్యంలో నిర్మించిన అత్యా ధునిక సంప్రలైజ్డ్ కమ్యూ నిటీ కిచెన్ను సమాచార సంకేతిక, ఎలక్ట్రానిక్ & కమ్యూ కేషన్, పరిశ్రమల & వాణిజ్య, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిరల్ల శ్రీధర్ బాబు గార్ధ నేడు ప్రారంభంచార్ధ. పిలిల పోషకాహారం, అభ◌ా సన ఫల్లతాలను మెర్ధగురరచడానికి తెలంగాణ ప్రభుత్వం చరట్టిన ప్రతిష్టిత్మక 'తెలంగాణ స్కూ ల్ ప్◌క్ఫ్సాస్టి ప్◌ోగ్రామ్' అమలులో హ్కమ్ఫ ఇండియా కీలక భాగస్వవ మిగా ఉంద.ఈ కారూ ప్కమం ద్వవ రా పెద్దరల్లలజిల్లలలోని మంథని, పెద్దరల్లల, స్టల్లానాబాద్, ఓదెల,జూలరల్లల, ఎల్లగేడు, ధరా రం, రామగండం, అంత్రాగం, పాలకురా, కాలవ ప్రాంపూర్, కమాన్పూర్, రామగిరి, ముత్యారం మరియు భూపాలరల్లల జిల్లలలోని కాటారం, మహాదేవ్పూర్, మలహర్ రావు, ముత్యారం (మహాముత్యారం), పాల్లమల మండల్లలోలని 694,ప్రభుత్వ పాఠశాలలకు చెందన్ స్టమార్ధ 40,052 మంద విద్యూర్థులకు లబ్ధి చకూర్ధతుంద. ఈ కొత్తకిచెన్ నుండి రర్శుప్ఫ్మన, పోషకాలతో కూడిన ప్◌క్ఫ్సాస్టిను త్యార్ధ చసి సెమయానికి రంపిణీ చస్వతర్ధ ఈ ప్రారంభోత్స వ వేడుకకు మంత్రి దుద్దిరాల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హరే కృష్ణమ్యమ్మంట్ ఛారిరబుల్ ఫండేష్న ఇండియా ప్రెసిడంట్, అక్షయ పాప్త ఫండేష్న (తెలంగాణ & ఆంప్రప్రదేశ్) రీజిన్ల ప్రెసిడంట్ హిస్ట ప్గేష్ట ప్◌ీసత్◌ా గౌర చంప్ద్ ద్వస సవ మీజీ సమక్షంలో ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ప్రభుత్వ అకికార్థలు మ◌ు హరే కృష్ణ మూవ్ మెంట్ చారిటబుల్ ఇండియాప్రతినిధులు పాల్గొన్నార్ధ. ఆధునిక స్వంకేతిక రర్జానంతో నిర్మంచిన ఈ కిచెన్ ప్రతి పాఠశాల రనిదన్నన వేడివేడి, తాజా ప్◌క్ ఫాస్టిను అందస్తంద. తెలంగాణ ప్రభుత్వ, హరే కృష్ణ మూవ్ మెంట్ చారిటబుల్ ఇండియా సింగరేణి కాలరీస్ట కంపెనీ



ల్లమిటెడ్ సిఎస్ఆర్ భాగస్వామ్యముతో ఈ ప్రాజెక◌ి రూపుదదుదకుంద. తెలంగాణ ప్రభుత్వ మంథని,అప్గికలచ రల్ మార్కూ ట్ యా◌్లో 8,000 చద్రపు అడుగల షెడ్డు కేటాయంచగా, ఎస్ సిసిఎల్కిచెన్ నిరా ణానికి నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తన సొంత నియోజకవర్గంలోని పిల్లలకు ఈ సెంట్రలైజ్డ్ కిచెన్ అంకితం చేయడం వల్ల అపారమైన సంతోషాన్ని ఎంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. సత్య గౌర చంద్రదాస్ స్వామీజీతో తనకు ఉన్న 14 సంవత్సరాలకు పైగా ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అప్పటి పౌర సరఫరాల శాఖ మంత్రి తాను ప్రభుత్వ ఆసుపత్రుల లోని రోగుల సహాయకులకు ఉచిత భోజనము అందజేయాలని వినయ పూర్వకంగా అభ్యర్థనతో హరే కృష్ణ మూవ్ మెంట్ చారిటబుల్ సంప్రదించిన 2012 నాటి రోజులు అపాయంగా స్మరించుకున్నారు. అదేవిధంగా పోషణను అందించే కేంద్రమని మంత్రి స్పష్టం చేశారు. అలాగే పోషక ఆహారాలతో రోజులు ప్రారంభించే విద్యార్థి సాధకారితతో రోజులు ప్రారంభిస్తాడని నేడు బాగా పోషణ పొందిన తరమే రేపటి బలం గర్వంగా తెలంగాణ ను నడిపిస్తుందని తీవ్రంగా విశ్వసిస్తూ భాగస్వామ్యాన్ని పెద్దపల్లి భూపాల్ పల్లి అంతకుమించి విస్తరించాలని ఆయన హరే కృష్ణ మూవ్ మెంట్ చారిటబుల్ ట్రస్ట్ వారికి పిలుపునిచ్చారు.

## మాయమవుతున్న పురాతన రహదారులు

### వ్యవసాయ పొలానికి వెల్ల డానికి దారులు లేక రైతుల ఇబ్బందులు

### కంచెలు వేసి కబ్జా చేసుకు న్నా పట్టించుకోని అధికారు లు

ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 24, (ప్రజా జ్యోతి ): గ్రామీణ ప్రాంతాలలో పురా తన వ్యవసాయ పొలాలకు వెల్లే రహదారులు కనిపించ డం లేదు. పానాధీ ( రహ దారి) లు అక్రమార్కుల క బ్జాలోకి వెళ్లిపోయాయి. అ ధికారుల నిర్లక్ష్యం,



అసమ ర్థతల వల్ల కబ్జాకోరులు హ ద్దులు దాటుతున్నారు. పు రాతన రహదారిని కబ్జా చే సుకున్నారని పిర్యాదులు చే స్తున్నా అధికారులు పట్టిం చు కోవడం లేదనే ఆరో ప నలు ఎదుర్కొంటున్నారు. తన రహదారులను బయట తీయడానికి అధికారులు కూడా నా నా తంటాలు ప డుతున్నారు. మండలానికి కొత్తగా వచ్చే అధికారులు వారికి పురాతన రహదారు లపై అంతగా అవగాహన లే కపోవడం వల్ల వాటిని నిర్ధా రించడంలో ఇష్టారీతిన వ్య వహరిస్తున్నట్టు తెలుస్తోంది. పిర్యాదులు, ఒత్తిళ్లు వచ్చిన వెంటనే అధికారులు పక్క వారిని ఏ మాత్రం విచారించ కుండా కొత్త రహదారులను నిర్ధా రించడం వల్ల అవి వి వాద స్పదంగా మారుతు న్నాయి. ఏజెన్సీ మండల కేంద్రాలలో ఈ రహదారుల వివాదం మరింత ముదురు తోంది. ఆదిలాబాదు జిల్లా ఏజెన్సీ ఇచ్చోడ మండల కేంద్రంలో అధికంగా ఈ పు రాతన రహదారులు మా యం అవుతున్నాయి. ఏజె న్సీ మండల కేంద్రమైన ఇ చ్చోడ లో వందలాది ఎక రాల వ్యవసాయ భూమి 37 సర్వే నంబర్ యజమా ని నిజామొద్దీన్ తండ్రి ధస్త గిరి లేకపోవడం వల్ల ఈ భూమి ని అనేకమంది కబ్జా చేసుకుని పట్టాలు చేసుకు న్నారు. ఇందులో కొంత భూ మి ప్రభుత్వం ఆధీనంలో కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అనేకమంది భూములను కబ్జాలు చేసుకొని పట్టాలు చేసుకున్నారని ఆ భూమి ని తమకు అప్పగించాలని ని



జాముద్దీన్ వారసులుగా చె ప్పుకుని ఓ రైతు కోర్టుకెక్కి అనుమతి కూడా తెచ్చు కు న్నారు. నిజాముద్దీన్ కు సం బంధించిన భూములను వా రసులకు అప్పగించాలని ఓ రైతు కోర్టు ఆదేశాలను తె చ్చుకొని అధికారులకు ఇ చ్చినప్పటికీ ఆ భూములు అన్ని ఆక్రమణదారుల ఆధీ నంలో ఉండడం అందులో ఆక్రమణ దారులందరికి ప ట్టాలు జారి కావడంతో అధి కారులు ఆ భూములను అ ప్పగించడానికి వెనుకంజ వే స్తున్నారు. కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఆ భూములను అప్పగించ డంలో అధికారు లు వెనుకంజ వేయడం ప లు అనుమా నాలకు ధారి తీ స్తుంది. ఇదిలా ఉండగా పొ లాలకు వెళ్లే దారులన్నీ మూసుకుపోయాయి. జా తీయ రహదారి 44 కు ఆ నుకొని ఉన్న 37 /9 సర్వే నంబర్ భూమి లో నుండి 37 సర్వే నంబర్ లోని మరి కొన్ని విభాగాలకు వెల్లడా నికి రహదారి ఉండగా ఆ రహదారి పూర్తిగా కబ్జాకు గురైంది. పురాతన రహదారి నుంచి మండలంలోని దు బార్ పేట్ గ్రామానికి కూడా ప్రజలు రైతులు వెళ్లేవారు. 37/9 సర్వే నంబర్ నుంచి ఇతర వ్యవసాయ భూము లకు 37 సర్వే నంబర్ లోని ఇతర విబాగాల వ్యవసా య భూములకు వెళ్లే రహ దారిని ఆదిలోనే జాతీయ రహధారి వద్దనే బచ్చువార్ లక్ష్మణ్ అని రైతు తన వ్య వసాయ భూమికి ఆనుకొని ఉన్న పురాతన రహదారిని కబ్జా చేసుకొని కంచె వేశార ని, దీనిని తొలగించి ఆ ర హదారిని పునరు ద్ధరించా లని, ఆ చుట్టూ పక్కన గల కొందరు రైతులు అధికారు లకు ఫిర్యాదు చేసినా పట్టిం చుకోవ డంలేదని, ఆ రైతు పక్షాననే మాట్లాడు తున్నార ని పలువురు రైతులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. త మ పొలాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టు న్నామని, తక్షణమే జా తీయ రహదారి నుంచి 37/9 సర్వేనెంబర్ గల భూ మికి ఆ నుకొని ఉన్న పురా తన రహ దారిని పునరు ద్ధరించాలని జిల్లా అధికారు లను చుట్టూ ఉన్న రైతులు కోరారు.

వాయిదా పడ్డ కేఆర్ఎంబీ
## సమావేశం

మొదటిపేజీ తరువాయి..

చర్చించనున్నారు. వాటాలు, నీటి వినియోగం, విద్యుత్ ఉత్పత్తిపై రెండు రాష్ట్రాలు సమావేశంలో భిన్న వాదనలు వినిపించాయి. సమగ్ర ప్రతిపాదనలతో రావాలని రెండు రాష్ట్రాలకు బోర్డు సభ్య కార్యదర్శి సూచించారు. హైదరాబాద్ జలసౌధ వేదికగా జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం సుధీర్ఘంగా వాడివేడిగా సాగింది. కేఆర్ఎంబీ సభ్యకార్యదర్శి సతీష్ కాంబోజు నేతృత్వంలో జరిగిన సమావేశంలో తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ రమేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి పాల్గొన్నారు. ఉమ్మడి జలాశయాలైన శ్రీశైలం, నాగార్జున్ సాగర్‌లో అందుబాటులో ఉన్న నీరు రెండు రాష్ట్రాల అవసరాలపై భేటీలో చర్చించారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నందున సాగుకు నీరిచ్చే పరిస్థితి లేదని, తాగునీటి అవసరాల కోసం ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని నిర్ణయించారు.గతంలో కొనసాగిన ఒప్పందం ప్రకారం 66, 34 నిష్పత్తిలో నీరివ్వాలని ఏపీ కోరింది. తాగునీటి అవసరాలు అయినందున వాటాలతో సంబంధం లేకుండా చెరిసగం నీరివ్వాలని తెలంగాణ ప్రతిపాదించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బోర్డుకు సమర్పించిన నీటి అవసరాల ప్రతిపాదనలపై సమావేశంలో చర్చించారు. తాగునీటి కోసం అక్టోబర్ నెలాఖరు వరకు తమకు 47 టీఎంసీల నీరు ఇవ్వాలని ఏపీ కోరింది. 2027 ఆగస్టు వరకు తమకు తాగునీటి అవసరాల కోసం 50 టీఎంసీలు ఇవ్వాలని తెలంగాణ కోరింది.తెలంగాణలోని కృష్ణా బేసిన్ ఉన్న హైదరాబాద్ సహా జిల్లాల్లోని రెండు కోట్ల మంది తాగునీటి కోసం వచ్చే ఆగస్టు వరకు 50 టీఎంసీలు అడిగితే అంతకంటె చాలా తక్కువ మంది ఉన్న ప్రాంతానికి అక్టోబర్ వరకే 47 టీఎంసీలు ఎలా అడుగుతారని తెలంగాణ ఈఎన్సీ అభ్యంతరం వ్యకం చేశారు. ఆ నీరంతా ఎక్కడికి పోతోందని ప్రశ్నించారు. మార్గమధ్యలో తమకు చాలా జలశయాలు, చెరువులు ఉన్నాయని, వాటిని నింపుకోవాల్సిన అవసరం ఉందని ఏపీ ఈఎన్సీ తెలిపారు. అటు తెలంగాణ శ్రీశైలం విద్యుత్ ఉత్పత్తి చేస్తూ దిగువకు నీరు వదులుతోందని ఏపీ అభ్యంతరం తెలిపింది.నాగార్జున్ సాగర్‌పై ఆధారపడి తాగునీటి అవసరాలు ఉన్నాయని శ్రీశైలం వద్ద విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా సాగర్ లోకి నీరు వెళ్తోందని తెలంగాణ ఈఎన్సీ తెలిపారు. అయనా ఏపీ కూడా విద్యుత్ ఉత్పత్తి చేసి మరో బేసిన్ కు తరలిస్తోందని అన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి ఇప్పటికే ఎక్కువ నీటిని తీసుకెళ్తున్నారని, 19 టీఎంసీలకు మించి తీసుకెళ్లడానికి వీల్లేదని తెలంగాణ ఈఎన్సీ పేర్కొన్నారు. పోతిరెడ్డిపాడు నుంచి తాము ప్రతిపాదించిన 22 టీఎంసీలు ఇస్తే సరిపోతుందని ఏపీ ఈఎన్సీ అన్నారు. బోర్డు సమావేశం ఏర్పాటు చేసి అందులో ఓ దశలో ఏపీ ప్రతిపాదించింది. రెండు రాష్ట్రాలు భిన్నమైన వాదనలు వినిపించిన నేపథ్యంలో వచ్చే నెల నాలుగో తేదీన మరోమారు త్రిసభ్య కమిటీ సమావేశమై తాగునీటి అవసరాలపై చర్చించాలని నిర్ణయించారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నందున ఏడాదికి సరిపడా తాగునీటి అవసరాల సమగ్ర వివరాలతో తదుపరి సమావేశానికి రావాలని రెండు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సూచించారు.

## శాసనసభ కమిటీలకు ఎంతో ప్రాధాన్యం



మొదటిపేజీ తరువాయి..

అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కమిటీలు నిత్యం మానీటరింగ్ చేస్తూ, ప్రభుత్వానికి సలహాలు సూచనలు అందించాలన్నారు. మైనారిటీల విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలు, నిజమైన ప్రయోజనాలను అందించేలా చూడాల్సిన బాధ్యత ఈ కమిటీపై ఉన్నదన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటనలతో పాటుగా, అధికారుల ద్వారా తగు సమాచారాన్ని తెప్పించుకుని షెడ్యూల్ కులాలకు సంబంధించిన పథకాల అమలులో లోటుపాట్లను సమీక్షించి ప్రభుత్వానికి తగు సూచనలు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు అనుగుణంగా ఖర్చుపై సమగ్రంగా వివరణలను తీసుకోవాలన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తాను కూడా 2008 లో షెడ్యూల్ కులాల కమిటీ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించానన్నారు. తెలంగాణ ఎప్పటినుంచో 'గంగా- జమున



తెహజీబ్'కు ఒక గొప్ప ప్రతీకగా నిలుస్తోంది. హిందువులు, ముస్లిములు, క్రిష్టియన్లు మరియు ఇతర మైనారిటీ సోదరులు తరతరాలుగా ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి జీవిస్తూ, పండుగలు, భాషలు, ఆహారం, సంస్కృతులను పంచుకుంటూ, అన్నింటికంటే ముఖ్యంగా ప్రేమ, విశ్వాసాలతో ముందుకు సాగుతున్నారన్నారు. రాష్ట్ర జనాభాలో 18 శాతం ఉన్న షెడ్యూల్ కులాల జనాభా ఉన్నారు. ఈ కమిటీ షెడ్యూల్ కులాల అభ్యున్నతి, సంక్షేమం కొరకు పనిచేస్తూ వారి ప్రాథమిక అవసరాలను గుర్తించి, అందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. కమిటీ సభ్యులు తమ అనుభవం, అవగాహనతో అధికారులతో కలిసికట్టుగా పనిచేసి ప్రజాప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను సాధించడానికి, మైనారిటీలు, వెనుకబడిన తరగతుల అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో శాసనమండలి మైనారిటీల సంక్షేమ కమిటీ,షెడ్యూల్ కులాల సంక్షేమ కమిటీ సమావేశమయ్యింది. శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ లు హాజరయ్యారు. మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ తోట లక్ష్మీకాంతా రావు, సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్, పాయల్ శంకర్ కూడా హాజరయ్యారు. శాసనమండలి ÷ూఅ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం , సభ్యులు వెడ్మ బొజ్జు, కేఆర్ నాగరాజు, కవ్వంపల్లి సత్యనారాయణ, విజయుడు, శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్యలు, శాసన పరిషత్ కార్యదర్శి డా. వి నరసింహా చార్యులు, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతిలు కూడా హాజరయ్యారు. ముందుగా నూతన కమిటీ చైర్మన్లకు, సభ్యులకు పుష్ప గుచ్ఛాలతో చైర్మన్, స్పీకర్, మరియు సెక్రటరీలు అభినందనలు తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967